


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 126 బుధవారం 24 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## యువతలో నైపుణ్యం పెంచేలా

# క్వాంటమ్ కోర్సులు

### పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆదేశం

- ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 50 వేల మంది టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణకు లక్ష్యం
- 2026 జనవరిలో స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహణకు నిర్ణయం
- ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ
- టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు

**అమరావతి :** ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో

మిగతా 2 లో



### గ్రామాలకు ఇక పల్లెవెలుగు
## ఎలక్ట్రిక్ బస్సులు

ఆర్టీసి అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

2

### నిర్దేశిత గడువులోగా
## ధాన్యం కొనుగోళ్లు

ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు

అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

### శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్
## కౌంట్‌డౌన్ ప్రారంభం



- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

2

### కూటమి చెప్పేవన్నీ
# అబద్ధాలే

### ఆర్బీఐ డేటానే చెబుతోంది: జగన్

ఆర్బీఐ లెక్కల ప్రకారం పారిశ్రామిక వృద్ధిలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడి



**అమరావతి :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (2019-24) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని

మిగతా 2 లో

### పవన్ ఎవరిని బెదిరించాలనుకుంటున్నారు?

మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

2

### రాష్ట్ర ప్రభుత్వం
# కీలక నిర్ణయం

### ఈ నెలాఖరు నుంచే కుటుంబ సర్వే

- ప్రజల సమగ్ర వివరాలు సేకరణ
- ప్రభుత్వ పథకాల పారదర్శక అమలుకు నిర్ణయం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వ్యాప్తంగా ఈనెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు సేకరించనుంది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సమగ్ర సర్వే నిర్వహణ చేయనుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అమలు కోసం ఈ సర్వే చేయనుంది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలు

మిగతా 3 లో



### ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

- పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ
- సిద్దార్థలో వసతి గృహం ప్రారంభించిన సత్యకుమార్ యాదవ్

3

### అక్రమవసలదారులకు
## ట్రంప్ గాలం

స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా

విమాన ప్రయాణం కూడా ఉచితమే



.. వివరాలు 3లో

### బంగ్లాదేశ్‌లో అల్లర్లు..
## హిందువుల ఊచకోత

బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పీ ఆందోళన



.. వివరాలు 3లో



### శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్
# తిరుమంజనం

- వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు
- దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట
- టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం
- చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో

మిగతా 2 లో

### అనుబంధ ఆలయాల్లోనూ వైకుంఠ ఏకాదశి

### భారీగా ఏర్పాట్లు చేసిన టీటీడీ బోర్డు

2

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# యువతలో నైపుణ్యం పెంచేలా
# క్వాంటమ్ కోర్సులు

మొదటి పేజీ తరువాయి

కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు. సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎడెనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.



## నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు

### ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. ధాన్యం కొనుగోళ్లతో సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం చంద్రబాబు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని నిర్దేశిరచారు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోళ్లు చేసే మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు.. ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు ఉండాలని దిశానిర్దేశర చేశారు. పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. 7,8,9 తరగతులు చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 జనవరి చివరిలో స్టూడెంట్స్ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆ సమ్మిట్‌లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దామని సీఎం చంద్రబాబు సూచించారు.


క్వాంటం, ఏఐ రంగాలను ఏపీలో ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై విద్యార్థులకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.

## గ్రామాలకు ఇక పల్లెవెలుగు ఎలక్ట్రిక్ బస్సులు

### ఆర్టీసి అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి :** గ్రామాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సులు కూడా ఎసితో కూడా ఇవి బస్సులను సిద్దం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'ప్లలెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## 2026 సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి :** ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో 2026 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను సీఎం ఆవిష్కరించారు. జీవ వైవిద్యం – ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో క్యాలెండర్‌ను అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించింది. ఏపీలోని ప్రకృతి సంపద, కళలు, సంప్రదాయాలు, ఆధునిక సాంకేతికతలకు అద్దం పట్టేలా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించారు. ఏపీలో ఉన్న వివిధ వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించేలా నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన జరిగింది. సాంప్రదాయ కలంకారీ కళాశైలిలో క్యాలెండర్లోని చిత్రాలు వచ్చేలా శాసన సచివాలయం డిజైన్ చేయించింది. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య వారసత్వాన్ని, సీఎం ఆలోచనలను చాటిచెప్పేలా 2026 క్యాలెండర్ ఆవిష్కృతమైంది. 2026 సంవత్సరానికి చెందిన క్యాలెండర్‌ను చక్కగా డిజైన్ చేశారని సీఎం చంద్రబాబు మెచ్చుకున్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు చేసేలా చూడటం ఈ సర్వే లక్ష్యం. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను సకాలంలో అందించడానికి ఈ సర్వే చేస్తోంది. అలాగే ఈ సర్వే ద్వారా ప్రజాసేవల పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరచనుంది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాలు, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ ప్రస్తుత పరిస్థితిని ధ్రువీకరించడానికి, నవీకరించడానికి ప్రభుత్వ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి అర్హత కలిగిన ఏ కుటుంబం లేదా వ్యక్తి తప్పించుకోకుండా చూడటమే ఈ సర్వే ముఖ్య లక్ష్యం. ఖచ్చితమైన నూతనంగా తీసుకున్న కుటుంబ రికార్డులు ప్రభుత్వ ధ్రువపత్రాలు, ఆమోదాలను జారీ చేయడానికి సమయం ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా అన్ని విభాగాల్లో అనవసరంగా ఉన్న వాటిని ధ్రువీకరించాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ సమాచా రం ఖచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపరచడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి దగ్గర నవీకరించడం ద్వారా ప్రభుత్వ విధానాలను, పథకాలను మరింత సమర్థవంతంగా ప్లాన్ చేసి అమలు చేసే అవకాశం ఉందని అనుకుంటుంది. సర్వే నిర్వహించడం ద్వారా భవిష్యత్తు సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనను మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని భావిస్తోంది. ప్రభుత్వ సిబ్బంది ఈ సర్వేను ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నిర్వహించనున్నారు. తద్వారా సమాచారం త్వరగా, ఖచ్చితంగా నమోదు చేయనున్నారు. సాధ్యమైన ప్రాంతాల్లో ఇప్పటికే నమోదైన రికార్డులను, సమాధానాలను ముందస్తుగా పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. తద్వారా ప్రతి కుటుంబానికి పట్టే సమయం తగ్గనుంది. ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించి గుర్తింపు ధ్రువీకరణను సురక్షితంగా నిర్వహిస్తారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుతూ రికార్డులు సరైనవని నిర్ధారించనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా పని చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది. పౌర కేంద్రీకృత పాలన దిశగా ఏకీకృత కుటుంబ సర్వే ఒక ముఖ్యమైన అడుగుగా ప్రభుత్వం అనుకుంటుంది. సర్వేయ ర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, పౌరులు తమ కుటుంబ వివరాలు అలాగే ఉన్నాయని, వారు ప్రభుత్వ సేవలను సజావుగా పొందుతు న్నారని నిర్ధారించుకోవడంలో సహాయపడుతుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సేవల పంపిణీని మెరుగుపరచడానికి, జీవన నాణ్యతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీ, ప్రజా – స్నేహపూర్వక విధానాలను ఉపయోగించేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది.

# కూటమి చెప్పేవన్నీ అబద్ధాలే

మొదటి పేజీ తరువాయి



తెలిపారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన జగన్, వైసీపీ ప్రభుత్వం 'బ్రాండ్ ఏపీ'ని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ–జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 2019–24 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

# పవన్ ఎవరిని బెదిరించలనుకుంటున్నారు?

### మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా

### మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కల్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కల్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కల్యాణ్ ప్రాణత్యాగానికి సిద్ధమని చెప్పడాన్ని ఎద్దేవా చేస్తూ, ఆయన్ను అల్లూరి సీతారామ రాజుతో లేదా నక్సలైట్‌తో పోల్చడం సరైంది కాదన్నారు. చంద్రబాబు, లోకేష్ అవినీతిలో భాగస్వాములు కాదని పవన్ స్పష్టం చేయగలరా? అని ప్రశ్నించారు. అమరావతి భూముల స్కాం సహా పలు స్కాంలపై వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని అంబటి హెచ్చరించారు. లోకేష్ తీసుకొచ్చిన రెడ్ బుక్‌కు పవన్ మద్దతు ఇస్తున్నారని, ఆ రెడ్ బుక్‌కు చివరికి వాళ్లే బలయ్యే ప్రమాదం ఉందని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట :** కొత్త తరం అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్–6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3–ఎం6 రాకెట్ ప్రయోగానికి 24 గంటల కౌంట్‌డౌన్ మంగళవారం శ్రీహరికోటలో ప్రారంభమైనట్లు ఇస్రో ప్రకటించింది. బ్లూబర్డ్ బ్లాక్–2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఉదయం 8.54 గంటలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నట్లు వెల్లడించింది. ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు ఉంటుంది. స్పేస్‌పోర్ట్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3–ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు ఈ బ్లూబర్డ్ బ్లాక్–2 మిషన్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా నేరుగా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీనిని రూపొందించారు.

## మరో పదవిని సాధించుకున్న తెలుగుదేశం

### అదనపు సోలిసిటర్ జనరల్‌గా మాజీ ఎంపీ కనకమేడల

**న్యూఢిల్లీ :** తెలుగుదేశం పార్టీ కేంద్రంలో మరో పోస్ట్ కొట్టేసింది. ఎన్‌డిఏ భాగస్వామిగా ఉన్న టిడిపి కేంద్రంపై పట్టు బిగిస్తోంది. ఇప్పటికే అశోకగజపతిని గోవా గవర్నర్‌గా నియమించగా తాజాగా మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. సుప్రీంకోర్టు లో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది. కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది. కనకమేడల రవీంద్ర కుమార్‌కు ఈ పదవి వరించడంతో తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనుభవజ్ఞుడైన న్యాయవాదికి ఈ పదవి రావడం సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ వాదనకు బలం చేకూరుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనకమేడల రవీంద్ర కుమార్‌ను అదనపు సొలిసిటర్ జనరల్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలుస్తోందని టీడీపీ నేతలు ప్రశంసిస్తున్నారు. మూడేళ్ల పాటు సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ తరఫున సేవలందించనున్న ఆయనకు ఈ పదవి న్యాయరంగంలో ఉన్న ప్రతిభకు లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నారు.

# ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

## పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ

## సిద్ధార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్



**విజయవాడ :** విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూ-ర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మి శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# కర్నాటకలో పరువు హత్య

## కూతరును చంపిన తండ్రి

**బెంగళూరు :** కర్ణాటక హుబ్బళ్లిలో విషాద సంఘటన చోటు చేసుకుంది. తమ పరువు తీసిందన్న కోపంతో కూతురు గర్భవతి అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఈ దారుణ ఘటన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తోంది. వీరాపుర గ్రామానికి చెందిన మాన్య పాటిల్ (19), వివేకానంద ఇద్దరూ డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రేమించుకున్నారు. వివేకానంద అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు. దాంతో తండ్రి గౌడ పాటిల్ వారి పెళ్లికి నిరాకరించాడు. అంతేకాదు ఆ సామాజిక వర్గానికి చెందిన య-ువకుడిని ప్రేమిస్తే మన పరువు పోతుందని.. అందరూ చావాల్సిందే అని బెదిరించాడు. కానీ, మాన్య మాత్రం తన ప్రియుడిని జూన్ 19న ఒక ఆలయంలో పెళ్లి చేసుకుంది. అనంతరం ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే మాన్య తల్లిదండ్రులను స్టేషన్ కి పిలిచి రాజీ కుదిర్చారు పోలీసులు. కొత్త జంట హావేరీ జిల్లాలో కాపురం పెట్టారు. ఏడు నెలల నుంచి ఎలాంటి గొడవలు లేకపోవడంతో తన తల్లిదండ్రులు అంతా మర్చిపోయారని భావించింది మాన్య. ప్రస్తుతం మాన్య ఆరు నెలల గర్భవతి. హాస్పిటల్‌లో చూపించుకునేందుకు దంపతులు తిరిగి గ్రామానికి వచ్చారు. తన పరువు తీసి అత్తామామ వద్ద ఉన్న విషయం తెలుసుకున్న మాన్య తండ్రి కోపంతో రగిలిపోయాడు. తన బంధువులు వీరన గౌడ మహదేవ గౌడ పాటిల్, అరుణ్ గౌడ పాటిల్‌తో వెళ్లి మాన్య అత్తమామ, భర్తపై పైపులు, రాడ్లతో దాడి చేశారు. వాళ్లను కొట్టవొద్దని అడ్డువచ్చిన మాన్యపై కూడా దారుణంగా దాడి చేయడంతో తీవ్ర గాయపడింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా.. చికిత్సపొందుతూ కన్నుమూసింది. భర్త, అత్తమామలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం నిందితులు అరెస్ట్ చేశారు.

# హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులు

## ఉద్యోగుల జీతాల ఆధారంగా ప్రాధాన్యం

## ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్

**వాషింగ్టన్ :** విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే.. ఇకపై అధిక వేతనం కలిగిన ఉద్యోగులకు హెచ్-1బీ వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటిని ప్రకటిస్తారు. వీలైనంత త్వరగా ఈ రివ్యూను పూర్తి చేసి తుది నిబంధనలకు సంబంధించిన అడ్వాన్స్ కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్-1బీ వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలుచేయాలని అమెరికా సర్కారు భావిస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు.

# గుర్తు తెలియని వాహన ఢీకొని పులి మృతి

**గుంటూరు :** గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపులి మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. 565 జాతీయ రహదారిపై నిన్న అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో పెద్ద పులి మరణించడంతో విషయం తెలుసుకున్న అటవీ శాఖ పోలీస్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పులి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న సిరిగిరిపాడు గ్రామస్తులు పెద్దపులిని చూసేందుకు వందలాదిమందిగా వచ్చారు. దీంతో ఫారెస్ట్ అటవీ పోలీస్ అధికారులు పులి దగ్గరికి ఎవరినీ వెళ్లనీయకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు.. హిందువుల ఊచకోత

## బంగ్లా హైకమిషన్ ముందు వీహెచ్‌పీ ఆందోళన

**న్యూఢిల్లీ :** బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా వీహెచ్‌పీ ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి.



దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మొదటి పేజీ తరువాయి



శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు. ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు

అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతకు సంబంధించి 3500 మంది పోలీసులు, 1150 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులవ్వాలని ఈవో తెలియజేశారు.


# అనుబంధ ఆలయాల్లోనూ వైకుంఠ ఏకాదశి

**తిరుపతి :** డిసెంబరు 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి అనుబంధ ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. ఉదయం 8.30 గంటలకు స్వామివారు గరుడవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం, ఉదయం 8.30 గంటలకు లక్ష తులసీ అర్చన నిర్వహించనున్నారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 9 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.30 నుండి 11.30 గంటల వరకు చక్రస్నాం నిర్వహించనున్నారు. జమ్మలమడుగు శ్రీ నారాపుర వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయం, రాజంపేటలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# అక్రమవసలదారులకు ట్రంప్ గాలం

## స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా

## విమాన ప్రయాణం కూడా ఉచితమే



**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది. డీహెచ్‌ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే, ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించాల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారులకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్‌ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు!

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచు కోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృథా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అవసరం లేదు. ఓ వైపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే.. మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేట ప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలు గుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారి కీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి. ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకు న్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఎయిర్‌పోర్టులపై అదానీ గ్రూప్.. గుత్తాధిపత్యం!





ఇటీవల ఎయిర్ ఇండిగో సంక్షోభం కారణంగా దేశంలోని లక్షలాది మంది విమాన ప్రయాణికులు ఎదుర్కొన్న ప్రయాణ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. దీనంతటికీ దేశీయ విమానయాన రంగంలో ఇండిగో సంస్థకు ఉన్న గుత్తాధిపత్యమే కారణమని, ఆ సంస్థ తప్పు చేసిందని తెలిసినా ప్రభుత్వం తక్షణం ఏ చర్యలూ తీసుకోలేని నిస్సహాయ స్థితిలో పడిందని అటు ప్రభుత్వ పెద్దలు, ఇటు మేధావులు, నిపుణులు కూడా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్వహణలో గుత్తాధిపత్యం సాధించి అతిపెద్ద ఎయిర్‌పోర్టు ఆపరేటర్‌గా అవతరించిన అదానీ గ్రూప్‌పై ఇప్పుడు అందరూ దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలు విమానాశ్రయాలను చేజిక్కించుకున్న అదానీ గ్రూప్ గుత్తాధిపత్యాన్ని పలువురు వేలెత్తి చూపుతున్నారు.

వైమానిక రంగంలో మరో పెను సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. విమానాశ్రయాల నిర్వహణలో ఎలాంటి అనుభవం లేని అదానీ గ్రూప్.. మోదీ పాలనలో దేశంలోనే రెండో అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా అవతరించింది. రెండేండ్ల స్వల్ప వ్యవధిలోనే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 ఎయిర్‌పోర్టులను చేజిక్కించుకొంది. అంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 12 విమానాశ్రయాలను కూడా తమ ఖాతాలో వేసుకొని, దేశంలోనే నంబర్ వన్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా మారేందుకు అడుగులు వేస్తున్నది. అదానీ గ్రూప్ కోసం ఇప్పటికే వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను కారుచౌకగా కట్టబెట్టిన కేంద్రంలోని బీజేపీ సర్కారు.. మరో డజను ఎయిర్‌పోర్టులను కూడా కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామంపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వచ్చే ఐదేండ్లలో 12 ఎయిర్‌పోర్టులు లీజుకు**

రానున్న ఐదేండ్లలో దేశంలోని 12 ఎయిర్‌పోర్టులను లీజుకు తీసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు అదానీ గ్రూప్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు. ఈ మేరకు రూ. లక్ష కోట్లను కేటాయించబోతున్నట్టు పేర్కొన్నారు. కాగా, దేశంలో రద్దీగా ఉండే ఎనిమిది ఎయిర్‌పోర్టులను కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇదివరకే అదానీ గ్రూప్‌నకు కట్టబెట్టింది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణలో ఎలాంటి అనుభవంలేని కంపెనీలకు డీల్ అప్పగించవద్దంటూ ఆర్థిక వ్యవహారాల శాఖ (డీఈఏ), నీతి ఆయోగ్ చేసిన సూచనలను కూడా పక్కనబెట్టిమరీ ఈ ప్రక్రియకు ఆమోదముద్ర వేసింది. దీనికోసం నిబంధనలు కూడా మార్చేసింది.

ఈ డీల్‌లో అవకతవకలు జరిగాయంటూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఏఈయూ), ఆయా విమానాశ్రయాల్లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులు నిరసనోద్యమాలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదు. వెరసి గత 8 ఎయిర్‌పోర్టులకు అదనంగా ఇప్పుడు ఇంకో 12 ఎయిర్‌పోర్టులు కూడా అదానీ కంపెనీపరమైతే గుత్తాధిపత్యం తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విమానాశ్రయాల్లో చార్జీల మోత మోగవచ్చని చెప్తున్నారు. ఇండిగో తరహా సంక్షోభాలు నిత్యకృత్యంగా మారే ప్రమాదం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.

**'జీవీకే'ను దక్కించుకునేందుకు అడ్డదారులు**

ఎయిర్‌పోర్టులను చేజిక్కించుకొనేందుకు ఇతర సంస్థలపై అదానీ గ్రూప్ ఒత్తిళ్లకు కూడా పాల్పడుతుందని విమర్శలు ఉన్నాయి. జీవీకే గ్రూప్ నిర్వహణలో ఉన్న ముంబై ఎయిర్‌పోర్ట్‌ను కైవసం చేసుకోవడంలో అదానీ కంపెనీ అడ్డదారులు తొక్కినట్టు ఆరోపణలున్నాయి. ఈ విషయంలో అదానీ కంపెనీకి కేంద్రం కూడా వంత పాడినట్టు విమర్శలు ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ముంబై ఎయిర్‌పోర్టులో జీవీకేకు 50.5 శాతం, దక్షిణాఫ్రికాకు చెందిన బిడ్‌వెస్ట్‌హడ్ కంపెనీకి 13.5 శాతం వాటా ఉండేది. ఒకవేళ బిడ్‌వెస్ట్‌హడ్ తన వాటాలను విక్రయించాలనుకొంటే తొలుత జీవీకేకు ఆ ఆఫర్‌ను ఇవ్వాలి. ఈ మేరకు ఆర్‌వోఎఫ్ఆర్ (రైట్ ఆఫ్ ఫస్ట్ రిఫ్యూజల్) క్లాజ్‌ను నిబంధనల్లో చేర్చారు. అయితే, అదానీ గ్రూప్ ఈ నిబంధనను తుంగలో తొక్కి, 2019లో బిడ్‌వెస్ట్‌హడ్ వాటాను చేజిక్కించుకొన్నది. దీంతో జీవీకే గ్రూప్ కోర్టులో కేసు వేసింది. ఈ క్రమంలోనే అనూహ్య పరిణామం చోటుచేసుకొన్నది.

ముంబై ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిలో రూ.705 కోట్ల అవకతవకలకు పాల్పడినట్టు 2020 జూన్‌లో సీబీఐ.. జీవీకే గ్రూప్‌పై కేసు నమోదు చేసింది. అయితే, ఎప్పుడైతే ఈ ఎయిర్‌పోర్ట్ నిర్వహణలో ఉన్న తన 50.5 శాతం వాటాను అదానీ గ్రూప్‌నకు జీవీకే గ్రూప్ అప్పగించిందో.. సీబీఐ యూ-టర్న్ తీసుకొన్నది. ఈ కేసులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదంటూ కోర్టుకు తెలిపింది. జీవీకే గ్రూప్‌నకు ఒకవిధంగా క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ ఉదంతం వెనుక కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఉన్నదని, అదానీ గ్రూప్‌నకు ముంబై ఎయిర్‌పోర్టును అప్పగించడానికే జీవీకే గ్రూప్‌పై వేధింపుల పర్వం కొనసాగించిందంటూ విపక్షాలు ధ్వజమెత్తాయి. ఇప్పుడు ఈ 12 ఎయిర్‌పోర్టుల విషయం లోనూ ఇదే తరహా ఒత్తిళ్లు, వేధింపులు కొనసాగుతాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆదాయపు పన్ను శాఖ మీ సోషల్ మీడియా, ఈమెయిల్స్ చెక్ చేస్తుందా?




ఆదాయపు పన్ను శాఖ మన సోషల్ మీడియా, ఈమెయిల్స్‌ను చెక్ చేస్తుందా?.. ఏప్రిల్ 1, 2026 నుంచి మన సోషల్ మీడియా హ్యాండిల్స్, ఈమెయిల్స్‌ను యాక్సెస్ చేయగలదా? అనే అనుమానాలు ఇప్పుడు చాలా మందికి కలుగుతున్నాయి. దీనికి కారణం ఇలాంటి ప్రకటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటమే.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సదరు పోస్ట్ ప్రకారం, ఏప్రిల్ 1, 2026 నుంచి పన్ను ఎగవేతను అరికట్టడానికి ప్రజల ఈమెయిల్స్, సోషల్ మీడియా ఖాతాలు, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే అధికారం ఆదాయపు పన్ను (ఐటీ) శాఖకు లభిస్తుందని పేర్కొంది.

ఈ వార్త చాలా మంది పన్ను చెల్లింపుదారుల్లో ఆందోళన కలిగించింది. అయితే, ఈ క్లెయిమ్ తప్పుడు, మిస్‌లీడింగ్ అని ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో (%ూ×దీ%) ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247 ప్రకారం, ఐటీ శాఖకు డిజిటల్ స్పేస్‌లను యాక్సెస్ చేసే అధికారం కేవలం సెర్చ్ ఇంకా సర్వే ఆపరేషన్స్ సమయంలో మాత్రమే ఉంటుంది.

అంటే, పెద్దఎత్తున పన్ను ఎగవేత ఆధారాలు ఉన్న సీరియస్ కేసుల్లో మాత్రమే ఇది వర్తిస్తుంది. సాధారణ పన్ను చెల్లింపుదారుల రోజువారీ డేటాను లేదా ప్రైవసీని దీని ద్వారా ఉల్లంఘించరు. ఈ అధికారాలు 1961 చట్టం నుంచే ఉన్నవి, కొత్తగా ఏమీ జోడించలేదు. మాస్ సర్వైలెన్స్ లేదా అందరి ఖాతాలను చెక్ చేయడం జరగదు.

# జనవరి 1 నుంచే ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు పెంపు.. !



వచ్చే ఏడాది నుంచి వివిధ కార్ల ధరలు పెంచుతున్నట్లు ఆయా కంపెనీలు ప్రకటనలు చేస్తున్నాయి. ఇతర టూ-వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, వాహనాల తయారీ కంపెనీలు ధరల పెంపును ప్రకటించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రిక్ టూ-వీలర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ తమ కస్టమర్లకు షాకిచ్చింది. తమ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు పెంచుతన్నట్లు ప్రకటన చేసింది.

కొత్త ఏడాది అంటే జనవరి 1, 2026 నుంచే పెంచిన ధరలు అమలులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. అన్ని మోడళ్లపై గరిష‘ంగా రూ.3 వేల వరకు పెంపు ఉంటుందని వెల్లడించింది. ముడి సరకు ధరలు పెరగడం, అంతర్జాతీయంగా కీలక ఎలక్ట్రానిక్ ఉపకరణాల ధరలు పెరగడం, ఫారెక్స్ ప్రభావం కారణంగా ధరల పెంపు నిరయం తీసుకోవాల్సి వచ్చినట్లు ఏథర్ ఎనర్జీ కంపెనీ వెల్లడించింది. ధరల పెంపు ఒక్కో మోడల్ పై ఒక్కోలా ఉంటుందని కంపెనీ తెలిపింది.

అదే సమయంలో డిసెంబర్ స్కీమ్ ద్వారా ఎంపిక చేసిన పట్టణాలు, నగరాల్లో ఏథర్ స్కూటర్ కొనుగోళ్లపై రూ.20 వేల వరకు ప్రయోజనాలను అందిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఏథర్ కంపెనీ 450 సిరీస్‌లో పెరార్మేన్స్ స్కూటర్లు, రిజ్తా పేరిట్ ఫ్యామిలీ స్కూటర్లు మార్కెట్లో ఉన్నాయి. ఆయా స్కూటర్ల ధరలు రూ. 1,14,546 నుంచి ప్రారంభమవుతున్నాయి. గరిష‘ంగా ఈ స్కూటర్ల ధరలు రూ. 1,82,946 వరకు ఉన్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీ : 5

# క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక

## - జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట) :** జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . మంగళవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికం గా నిర్వహిస్తోందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని కలెక్టర్ విజయ కృష్ణన్ ఆకాంక్షించారు. క్రైస్తవ సోదరులు, అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి, క్రిస్మస్ సందేశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి సత్య పద్మ,ఎ.ఓ రాధాకృష్ణా, మేనేజర్ బాస్కర్, రాష్ట్ర ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డిఎస్పి ఎం. శ్రావణి, జిల్లా స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఫాస్టర్లు జాన్ పాల్, జపనీస్ శాస్త్రి , క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గొలుగొండ గ్రామంలో

# ఫ్లెక్సీ రగడ

**గొలుగొండ, డిసెంబర్ 23,(మనసులో మాట):** గొలుగొండ మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి చింపివేయడం కలకలం రేపింది... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపీపీ కుంత్సమ్ లక్ష్మీనారాయణ గ్రామ సర్పంచ్ కసిపల్లి బుజ్జి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు కలిసి ఈ ఫ్లెక్సీ బోర్డును గ్రామంలో ఏర్పాటు చేశారు... అయితే అదివారం ఉదయం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డు రెండు రోజులు గడవకముందే ధ్వంసం కావడం గమనార్హం. ఈ ఘటనపై గ్రామంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పార్టీపై అభిమానాన్ని వ్యక్తపరచుకునే హక్కు ఉందని, ఈ విధంగా ఫ్లెక్సీలను చింపివేయడం సరైంది కాదని వారు వ్యాఖ్యానించారు. గుర్తు తెలియని వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ప్రవర్తనా నియమావళిపై

# పరిపాలనా వర్క్‌షాప్



విజయనగరం, (మనసులో మాట):డిసెంబర్ 23: కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లో బోధనా మరియు బోధనేతర సిబ్బందికి సంబంధించి కార్యాలయ విధానాలు మరియు ప్రవర్తనా నియమావళిపై ఈరోజు పరిపాలనా వర్క్‌షాప్ నిర్వహించబడిరది. ఈ కార్యక్రమానికి ప్రారంభ వ్యాఖ్యలు చేసిన ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ విశ్వవిద్యాలయ పరిపాలనలో నియమ, నిబంధనలు, పారదర్శకత మరియు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇవి సంస్థాగత సమర్థతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్‌కు కీ–నోట్ స్పీకర్‌గా ఐఐఎస్ఈఆర్ బెర్హాంపూర్ రిజిస్ట్రార్ ప్రదీప్ కుమార్ రే పాల్గొని, కార్యాలయ పరిపాలనా విధానాలు మరియు ఉద్యోగుల బాధ్యతలపై విస్తృతంగా వివరించారు. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులు నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం, బాధ్యతాయుతమైన సేవలు అందించడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా సీటీయూఏపీ లో నిబంధనలు, నియమావళి అమలు, కార్యాలయ విధానాల పద్ధతీకరణ మరియు పరిపాలనా పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో విశ్వవిద్యాలయానికి చెందిన ఫైనాన్స్ ఆఫీసర్ ప్రతాప్ కేసరి దాస్, డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు, సుప్రియ దాస్, వివిధ విభాగాధిపతులు, పరిపాలనా సిబ్బంది వెంకటసతీష్, వెంకటేష్, మురళి కృష్ణ, వెంకటేశ్వర రావు, సుమలత తదితర బోధనా మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పరిపాలనా అవగాహనను పెంపొందించి, ఉత్తమ పాలన పట్ల విశ్వవిద్యాలయ నిబద్ధతను మరింత బలపరిచింది.

## ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి జరిగిన ప్రాంతానికి

# ఆర్‌డిఓ, డిఎస్‌పి లు హాజరు కావాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (మనసులో మాట) డిసెంబర్ 23:** ప్రతి నెల 30 వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినం కు డివిఎంసి సభ్యులందరినీ ఆహ్వానించాలని, నెల రోజుల ముందే సివిల్ రైట్స్ డే నిర్వహించే గ్రామం, సమయం వివరాలను షెడ్యూల్ చేయాలనీ జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. సమావేశం నిర్వహించిన అనంతరం సమేవేశపు మినిట్స్ ను జిల్లా కలెక్టర్ కు పంపాలని, అక్కడి సమావేశం లోని అంశాల పై జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి విజిలేన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ , మాన్యువల్ స్కావెంజర్ నిరోధక మరియు పునరావాస చట్టం పై సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 30 న అన్ని మండలాల్లో ఎస్.హెచ్.ఓ., తహసిల్దార్ ఆధ్వర్యం లో సివిల్ రైట్స్ డే జరపాలని, ఆ మీటింగ్ మినిట్స్ ను పంపాలని సూచించారు. డి.వి.ఎం.సి సభ్యులు బసవ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్.సి. కాలనీలలో కొన్ని చోట్ల స్మశానాలు లేవని, మరి కొన్ని చోట్ల ఆక్రమించ బడ్డాయని కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ గ్రామ జనాభాను బట్టి స్మశానం విస్తీర?ం ఉండాలని, అలా ఉందా లేదా, ముగ్గురు ఆర్.డి.ఓ లు తనిఖీ చేయాలనీ అన్నారు. అన్ని ఎస్.సి కాలనీలలో తనిఖీ చేసి స్మశానాలు ఎక్కడెక్కడ లేవో , ఎక్కడెక్కడ అవసరం ఉన్నాయో, ఎక్కడ ఆక్రమించ బడ్డాయో పరిశీలించి నివేదిక పంపాలన్నారు. ఉపాధి హామీ నిధులతో స్మశానాలు, వాటికీ రోడ్లు నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మరో సభ్యులు చిట్టి బాబు మాట్లాడుతూ బాధితులకు పరిహారం చెల్లింపు ఆలస్యం అవుతోందని తెలుపగా నిధుల కోసం డి.ఓ లేఖ రాయడం జరిగిందని, తానే స్వయంగా మాట్లాడడం జరిగిందని, నిధులు రాగానే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొన్ని చోట్ల 2 గ్లాస్ ల విధానం ఇంకనూ అమలవుతోందని తెలుపగా చట్టం పై, చట్టం లో నున్న శిక్షల పై సభ్యులు, పోలీస్ శాఖ వారు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. సభ్యులు చిట్టిబాబు, మజ్జి గణపతి, ఎం. రాము గ్రామాల్లో ఎస్.సి, ఎస్.టి కులాల వారి పై దాడులు జరుగుతున్నపుడు ఆర్.డి.ఓ, డి.ఎస్.పి తప్పనిసరిగా హాజరై విచారణ జరపాలని, హత్య కేసు లు నమోద్కైతే కలెక్టర్ , ఎస్.పి లు హాజరు కావలసి ఉంటుందని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఆర్.డి.ఓ లు, డి.ఎస్.పి లు స్వయంగా హాజరు కావాలని సూచించారు. సమావేశం లో సభ్యులు లేవనెత్తిన అంశాలన్నిటికీ వచ్చే సమావేశం నాటికి పరిష్కారం లభించాలని, ఏక్షన్ టేకెన్ పై సభ్యులంతా సంత ృప్తి చెందేలా చూడాలని సంబంధిత అధికారులు చర్యల పై ద ృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది 4 త్రైమాసికం లో ఎస్.సి., ఎస్.టి దాడుల పై 17 కేసు లు నమోదయ్యాయని, అందులో 14 కేసులు ఇన్వెస్టిగేషన్ లో ఉన్నాయని తెలిపారు. ట్రయల్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని తెలిపారు. పరిహారం చెల్లింపులో 21.10. 25 నుండి 15.12.2025 వరకు 49 కేసులలో 68 మంది కి గానూ 8 లక్షల 54 వేల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్.పి దామోదర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి ల పై దాడుల కేసులలో పోలిసు యంత్రాంగం ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటుందని, రెవిన్యూ వారి తో సహకరించడం జరుగుతోందని, అన్నారు. మరో సభ్యురాలు శ్రీ దేవి మాట్లాడుతూ గ్రామాల్లో పోక్సో చట్టం పై అవగాహన కలిగించాలని కోరగా ఎస్.పి స్పందిస్తూ ప్రతి వారం లో కనీసం రెండు కార్యక్రమాలు పోక్సో, గంజా , మత్తు పదార్ధాల పై కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని, ఇక పై గ్రామాల్లో కూడా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లో మాన్యువల్ స్కావెంజర్లు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. సభ్యులు చిట్టిబాబు మాట్లాడుతూ విజయనగరం పురపాలక సంస్థ లో రెండు చోట్ల మాన్యువల్ స్కావెంజర్లు ఉన్నారని తెలుపగా మున్సిపల్ కమీషనర్ వెరిఫై చేసి నివేదిక నివ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో జే.సి సేదు మాధవన్, అదనపు ఎస్.పి సౌమ్య లత, డి.ఆర్.ఓ మురళి , డి.ఎస్.పి లు, ఆర్.డి.ఓ లు, సోషల్ వెల్ఫేర్ డి.డి. అన్నపూర?మ్మ, జిల్లా అధికారులు, సభ్యులు సున్నపు రామస్వామి, ఎం.రాము, తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి లో రైతు బజారు

# ఏర్పాటు చేయాలి

**- 25 వ రోజు కు చేరుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ నిరహార దీక్షలు**

**- స్పందన లేని ఆదికార యంత్రాంగం తీరు పై పలువురి విమర్శ**

**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):** అనకాపల్లి లో రైతు బజారు ఏర్పాటు చేయాలని నెహ్రూ చౌక్ జంక్షన్ కు సమీపంలో ఆమ్ ఆద్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన నిరహార దీక్ష ఇరవై అయిదో రోజు కు చేరుకుంది. ఈ సందర్బంగా ఆమ్ ఆద్ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ మాట్లాడుతూ అనకాపల్లి లో రైతు బజారు కోసం నిరహార దీక్ష చేపట్టి ఇరవై అయిదో రోజు కు చేరుకున్న అటు ఆదికార్లు ఇటు ప్రజాప్రతినిధులకు ఏమి పట్టనట్టు ఉందన్నారు. రైతు బజారు వల్ల ప్రజలు, రైతులకు ప్రయోజనం చేకురుతుందన్నారు. రైతు బజార్ ఉంటే రైతు పండించిన కూరగాయలను నేరుగా విక్రయించుకునే అవకాశం రైతులకు కలుగుతుందన్నారు. అంతేకాదు దళారీ వ్యవస్థ లేకుండా రైతుకు న్యాయమైన మద్దతు ధర లభించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పొట్ట చిన్ని యాదవ్, అబ్దుల్ కలాం సేవా సంఘ వ్యవస్థాపకులు, అబ్దుల్ కలాం సేవా సంఘ వ్యవస్థాపక చైర్మెన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్, నటభూషణ్ శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు, అనకాపల్లి జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు, గొర్లి వెంకటేశ్వరరావు, ఎల్లపు రామశేషు, ఎస్ ప్రకాష్, అట్ల పోయిన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రెచర్లు, చక్రాల కుర్చీలు కోసం

# రోగులు పరుగులు

**- స్ట్రెచర్లు, వీల్ చైర్ కొరతతో రోగులకు ఇక్కట్లు**

**- చిన్న పాటి మరమ్మతులకు గురైన స్టోర్ కి తోసేయడమే**

**- మెయింటెనెన్స్ చేయు సిబ్బంది కరువాయే**



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 23 (మనసులో మాట): ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి లో క్షతగాత్రులను సురక్షితంగా తరలించే స్ట్రెచర్లు, వీల్ చైర్, రోగుల మంచాలు కొరత వేధిస్తోంది. తక్కువగా ఉండడంతో రోగులు వాటిని వెతుక్కుంటూ అన్ని విభాగాలు తిరుగుతూ వెతికి తెచ్చుకోవడం రోగుల పాలిట శాపంగా మారింది. వాటిని తెచ్చుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను చికిత్స అందించే వార్డులకు తరలించు దుస్థితి నెలకొంది. స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో స్ట్రెచర్లు, వీల్ చైర్, పేషంట్ మంచాలు, అటెండర్ వెయిటింగ్ కుర్చీలు, సెలైన్లు మందులు పెట్టుకొని డబ్బాలు, ఆపరేషన్ థియేటర్ టేబుల్స్, ఇతర సామాగ్రిని వినియోగించే క్రమంలో చిన్న పార్టీ మరమ్మతులకు గురైన స్టోర్ రూమ్ లో వేసేయడం పరిపాటిగా మారింది. దీంతో వీటి కొరత ఆసుపత్రి సిబ్బంది, రోగులను వేధిస్తోంది. వీటి నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బంది లేకపోవడంతో అవి ఎంతటి అధునాతనమైనవి అయినప్పటికీ నిరుపయోగమవుతున్నాయి. వైద్య, ఆరోగ్య సేవలు కోసం జిల్లా నలుమూలలు, సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది రోగులు నిత్యం వస్తుంటారు. రోగులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దాతలు అధునాతన సామాగ్రిని అందించడం, చిన్నపాటి మరమ్మత్తులు గురైతే వాటిని సరిచేయకుండా వెంటనే స్టోర్ లో వేసేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. వీటి నిర్వహణ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రోగులు, బంధువులు కోరుతున్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి



పాడేరు డిసెంబర్ 23, (మనసులో మాట )జిల్లాలో విద్య, ఆరోగ్యము, పౌష్టికాహారము, వాటర్, పారిశుధ్య మరియు పరిశుభ్రత వంటి అంశాలపై ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అధ్యక్షతన యూనిసెఫ్ టీమ్ డా. జీతలేం, డా. ఖ్యతి తివారి, డా. మురళి కృష్ణ బృందం, మరియు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా యూనిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి లైన్ డిపార్ట్మెంట్‌లు సమన్వయంతో పనిచేయడం వల్ల గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిసాధ్య మవుతుందని అన్నారు. ఆరోగ్యం మరియు పోషకాహారం న్యూట్రిషన్ ఆఫ్ ఫుడ్ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులలో రక్తహీనత తగ్గించేందుకు బలవర్ధకమైన ఆహారం అందించడం, అంగన్‌వాడీల ద్వారా బలోపేతం చేస్తుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహార పంపిణీ మరియు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ,వ్యాధి నిరోధకత, మారుమూల గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయి టీకాలు అందించడంపై యూనిసెఫ్ సహకారం చేస్తుందని అన్నారు. విద్య స్కూల్ డ్రాపౌట్స్ నివారణ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా పిల్లలు బడి మానేయకుండా చూడటం,నాణ్యమైన విద్య గిరిజన విద్యార్థులకు ఆధునిక విద్యా విధానాలను అందించడం మరియు డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మల్టీసెక్టార్స మన్వయం కేవలం ఒక్క శాఖ ద్వారానే కాకుండా ఆరోగ్యం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, మరియు ఐటిడిఏ విభాగాలు కలిసి పని చేయడమే ఈమల్టీసెక్టర్ఇంటర్వెన్షన్ ప్రధాన ఉద్దేశ్యం అని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని యూనిసెఫ్ టీం పాత్ర క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై యూనిసెఫ్ టీం ఇచ్చే సలహాలు, సూచనలను అమలు చేయాలని సూచించారు. పరిశుభ్రత, త్రాగునీరు మరియు పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి యూనిసెఫ్ సహకారంతో బహుళ రంగాల సమన్వయంతోనే గిరిజన అభ్యున్నతికి ఆయ శాఖలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశాం లో యూనిసెఫ్ బృందం స్టేట్ టీం చీఫ్ ఆఫీసర్ డాక్టర్ జీలాలేం తాఫస్సే, న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఖ్యతి తివారి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డాక్టర్ మురళీకృష్ణ పాల్గొని పైన తెలిపిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత దేవి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి ప్రతాప్, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, విద్యాశాఖ అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబీకే పరిమిల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, పి డి ఆర్ డి ఏ, ఆర్డబ్ల్యూఎస్, ఎస్సీ ట్రైబల్ వెల్ఫేర్, సిపిఓ, జిల్లా పంచాయతీ అధికారి, డి ఎల్ డి ఓ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డురోడ్డు ఎస్‌విఎస్ డిగ్రీ కాలేజీ లో ఈ నెల 27 న మెగా జాబ్ మేళా



**ఎస్. రాయవరం, డిశంబర్ 23 (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డులోని ఎస్ వి ఎస్ డిగ్రీకళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27 వతేదీ శనివారం మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను స్థానిక కళాశాల యాజమాన్యం తోకలిసి వెంకటేష్ అవిష్కరించారు. ఈ మెగా జాబ్ మేళా కు 15 బహుళజాతీయ కంపెనీలు ఉద్యోగ కల్పనలో భాగంగా హాజరుఅవుతున్నట్లు వెంకటేష్ తెలిపారు. ఈ కంపెనీలు సుమారు 800 ఖాళీలను భర్తీ చేసేందుకు 27 వతేదీ ఉదయం 9 గంటలనుండి ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ, పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను naipun-yam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ బయోడాటాలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో జాబు మేళా జరుగు ప్రదేశానికి హాజరు కావలన్నారు. మరిన్ని వివరములకు 8247505171 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ రాపర్తి రాము, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేసెమెంట్ అధికారి శ్రీనివాస్, అమలకంటి అబద్దం, గుర్రం రామ కృష్ణ, వైబోయినా రమణ, వెలగా శ్రీనివాస్,కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలుకు ముస్తాబువుతున్న చర్చిలు

**చీడికాడ డిసెంబర్ 23, (మనసులో మాట)..** మండలంలో పలు గ్రామాల్లో చర్చిలు క్రిస్మస్ వేడుకలుకు మస్తాబవుతున్నాయి మండలంలో అప్పలరాజు పురం ఎల్బీ పట్నం కండవరం చీడికాడ పలు గ్రామాల్లో క్రిస్మస్ కు చర్చలు ముస్తా బు అయ్యాయి గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు అప్పలరాజు పురం చర్చి పాస్టర్ శామ్యూల్ తెలిపారు.






# జాతీయ స్థాయి సీనియర్ పూమ్సే తైక్వాండో ఛాంపియన్ పోటీల్లో బ్రాంజు పతకం

**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 23:** విజయనగరం జిల్లా పోలీసుశాఖలోని ట్రాఫిక్ కానిస్టేబులుగా పని చేస్తూ, ఇటీవల తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ లో జరిగిన 14వ జాతీయ స్థాయి సీనియర్ పూమ్సే తైక్వాండో ఛాంపియన్షిప్-2025 పోటీల్లో బ్రాంజు పతకం సాధించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - జిల్లా పోలీసుశాఖ ట్రాఫిక్ పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పనిచేస్తున్న బి.ఎస్.ఎన్.మూర్తి ఇటీవల తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ లో జరిగిన 14వ జాతీయ స్థాయి సీనియర్ పూమ్సే తైక్వాండో ఛాంపియన్షిప్-2025 పోటీల్లో విజయనగరం జిల్లా పోలీసు విభాగం తరుపున పాల్గొన్నారన్నారు. ఈ పోటీలు డిసెంబర్ 12 నుండి 14 వరకు హైదరాబాద్ లో జరిగాయన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన కానిస్టేబుల్ .ఎస్.ఎన్.మూర్తి పాల్గొని బ్రాంజు పతకం సాధించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. స్పోర్ట్స్లో ఎక్కువ కాలం రాణించాలంటే శారీరిక ద ృఢత్వం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యం కాపాడుకుంటూ రానున్న రోజులలో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించి, అందరికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. జాతీయ స్థాయి తైక్వాండో పూమ్సే ఛాంపియన్షిప్లో బ్రాంజు పతకం సాధించిన బి.ఎన్.ఎన్. మూర్తి జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, కానిస్టేబులు మూర్తిని జిల్లా ఎస్పీ అభినందించి, ఆయన క్రీడా ప్రతిభను ప్రశంసించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్బీ సిఐ ఎవి లీలారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 26న అవగాహన కోసం గ్రామసభలు



**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్23:** ఉపాధి హామీ పథకంలో మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో అవగాహన కోసం ఈ నెల 26వ తేదీన కోటవురట్ల మండలంలో అన్ని గ్రామాల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఏపీఓ నాగరాజు మంగళవారం తెలిపారు. ఉపాధి హామీ పథకం పేరును 'వీబీ జీ రామ్ జీ' పథకంగా కేంద్ర ప్రభుత్వం మార్చినట్లు తెలిపారు. అలాగే ఉపాధి కూలీలకు ఏడాదికి 125 రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు కూలీల కొరత రాకుండా ఉండేందుకు 60 రోజులు ఉపాధి పనులను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద కేంద్రం 60 శాతం నిధులను మాత్రమే భరిస్తుంది అన్నారు. 40% నిధులు రాష్ట్రాలు సమకూర్చుకోవలసి ఉంటుందన్నారు. ఉపాధి హామీ పనులను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు పేర్కొన్నారు. జల సంరక్షణ పనులు, గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి కల్పించే వసతులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

## నేడు అనకాపల్లి లో సామూహిక పారాయణ కార్యక్రమం ను జయప్రదం చేయండి

### - కడిమిశెట్టి నాగమాధురి పిలుపు



**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి సత్యా గ్రాండ్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఈనెల 24 న సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కడిమిశెట్టి నాగమాధురి ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాసోత్స వాలలో భాగంగా సుమారు 1500 మంది తో జరిగే సామూహిక పారాయణాన్ని జయప్రదం చేయాలని కడిమిశెట్టి నాగ మాధురి పిలుపు నిచ్చారు. ఆరోజు ఉదయం నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మనశ్శాంతి, భక్తి కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తిలకించి జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## అనకాపల్లి లో వినియోగదారుల

# హక్కులు, భాధ్యత ల అవగాహన

### - ముఖ్యఅతిథి సిఆర్ సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే



**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి ప్రశాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వినియోదారుల హక్కులు, బాధ్యత లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిలు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ (సిఆర్ సి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే,జిల్లా పౌరసరఫరాల అధికారికె.ఎస్.ఎల్. మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల అవగాహన, రక్షణ చట్టం తదితర ముఖ్యాంశాలు విద్యార్థులకు వివరించారు. బాధ్యతాయుతమైన వినియోగదారులు గా ఎదగాల్సిన పాత్ర పై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి జాతీయ కార్యదర్శి డి. చంద్రశేఖర్,సిఆర్ సి జాతీయ స్పోక్స్పర్సన్స్ కె. అవినాష్, శరత్ చంద్ర, ప్రశాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ దొడ్డి వరహ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి బాధ్యత గల వినియోగదారుడు కావాలి - భీశెట్టి బాబ్జి

### జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో వినియోగదారుల చ్కైతన్య సదస్సు!!



సమాజంలో నిత్యం మార్కెట్ లో జరుగుతున్న మోసాలకు గురవుతున్నప్పుడు బాధ్యత గల వినియోగదారుడిగా విద్యార్థులు వ్యవహరించి తాను మోసపోకుండా వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా రక్షణ పొందవచ్చని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా మంగళవారం పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల చ్కైతన్య సదస్సు నిర్వహించారు ముందుగా మాజీ ప్రధాన మంత్రి భారత రత్న స్వర్గీయ పీవీ నరసింహారావు 21 వర్ధంతి సందరరేగా నివాళులు అర్పించారు అనంతరం భీశెట్టి మాట్లాడుతూ 1986 లో భారత దేశంలో వినియోగదారుల చట్టం వచ్చిందని,2019 లో చట్టంలో అనేక సవరణలు చేసారని,సవరించిన చట్టంలో ప్రతి వినియోగదారుని రక్షణ కోసం అదుతేమైన ఏర్పాట్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని భీశెట్టి అన్నారు,ముఖ్యంగా డిజిటల్ మోసాలకు వ్యతిరేకంగా యువత సిద్ధం కావాలని, ఆన్లైన్ లో జరుగుతున్న మోసాలను వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలో ఎదుర్కోవచ్చునని ప్రతి విద్యార్థి బాధ్యత కలిగిన వినియోగదారుడు కావాలని,వినియోగదారులకు హక్కుల తో పాటు బాధ్యతలు ముఖ్యమని వంద రూపాయలు దాటి కొనుగోలు చేసిన ప్రతి కొనుగోలు కి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు, ఈ సమావేశంలో వినియోగదారుల చట్టంపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులు బి.నిర్మలా, టి.మీనాక్షి, ఆర్.సుగుణ లకు వేదిక ప్రతినిధులు బహుమతులు అందజేశారు, సమావేశంలో పౌర వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్రాంత చీఫ్ బ్యాంకింగ్ అధికారి పిడకల ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,ఉపాధ్యాయులు ఎమ్.క ృష?,హరిబాబు,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

# జనసైనికులు అంకితభావంతో పనిచేయాలి

### - జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం, డిసెంబర్ 23,(మనసులో మాట)..** ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి జనసైనికుడు అంకితభావంతో పనిచేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండడమే పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని, ఆ పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ ప్రకటించే అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, ప్రగడ కృష్ణ అరవ లక్ష్మణరావు నాయకులు గుడివాడ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ, బొడ్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీసుల డ్రోన్ కెమెరా నిఘానేత్రం

### - బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఆరుగురు పట్టివేత



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 23 , ( మనసులో మాట) :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు తమ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో జల్లెడ పడుతూ అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తున్నారు. మంగళవారం నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు ఆదేశాలతో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి రూరల్ సర్కిల్ పరిధిలోని గబ్బాడ, రావణాపల్లి , ఏటి గైరంపేట, సాధుపాకలు గ్రామాల పరిధిలో డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. ఈ సమయంలో సాధుపాకలు శివారు ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆరుగురిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి, వారిపై పోలీసులు సంబంధిత కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, డ్రోన్ కెమెరా ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం గంజాయి తరలింపుకు ఉపయోగించే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడం, అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలను వెలికి తీయడమేనన్నారు. అటువంటి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ పర్యవేక్షణ కార్యక్రమ%శీ% నిరంతరం కొనసాగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని రూరల్ సీఐ కోరారు.

# నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రార్ధనలు

### ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



**హుకుంపేట డిసెంబర్ 23 (మనసులో మాట)..** మండల కేంద్రంలో క్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముందుగానే ఐక్య క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బేతెస్థ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన వ్యాపారులు, వర్తకులు, యువకులు, చిన్నారులు కలిపి 200 మందికి పైగా పాల్గొన్నారు. మండల కేంద్రం బస్షెల్టర్ వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు జన్మదిన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. ప్రార్థనలకు హాజరైన ప్రతి ఒక్కరికి స్థానికులు భోజన వసతి ఏర్పాటు చేసి క్రీస్తు ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా బేతెస్థ చర్చి పాస్టర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ, యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా సన్మార్గంలో నడవాలని, పరస్పర ప్రేమతో జీవిస్తూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. క్రీస్తు జన్మదిన ప్రాధాన్యత, యువతపై యేసుక్రీస్తు చూపిన అపారమైన ప్రేమ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బేతెస్థ చర్చి సంఘస్తులు ఎస్తేరురాణి, ఇస్సాకు, రాజారావు, తబీతా, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తున్న

# ఇద్దరు వ్యక్తులను అరెస్ట్

### 6.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పట్టణ పోలీసులు

**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 23 ( మనసులో మాట) :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు గడచిన కొన్ని నెలలుగా గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతూ, గంజాయి రవాణా నిరోధానికి అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల గంజాయి రవాణా చేస్తున్న పలువురిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. తాజాగా మంగళవారం గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి 6.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ షేక్ గఫూర్ అందించిన వివరాల ప్రకారం మంగళవారం స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వద్ద గంజాయి రవాణా జరుగుతుందని ముందస్తు సమాచారంతో పట్టణ సీఐ సూచనల మేరకు పట్టణ ఎస్ ఐ జే రమేష్, సిబ్బంది దాడి చేసి అల్లూరి జిల్లా సీలేరు నుండి చిత్తూరుకు గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6.4 కిలోల గంజాయిని, రెండు స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో చిత్తూరు జిల్లాకు చెందిన షేక్ ఆబిద్, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పట్టణ సీఐ గఫూర్ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ ను కలిసిన బత్తుల, లాలం



**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బత్తుల తాతయ్యబాబు, లాలం కాశీనాయుడు మర్యదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు కలుసుకున్నారు. స్థానిక గవరపాలెం లో మంగళవారం మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వగృహంలో కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి నిబద్ధతతో పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీ లో ప్రత్యేక గుర్తింపు ఉంటుదన్నారు. ఐక్యమత్యంతో అందరినీ సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాచాటుదామని ఉద్ఘాటించారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైనఅరకులోయ మండల పెసా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ ఆనందరావు కె జగన్నాథం



**అరకులోయ, డిసెంబర్ 23 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పెసా కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో మండలానికి చెందిన 14 పంచాయతీల పరిధిలోగల పెసా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు సభ్యులు పాల్గొని మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అరకులోయ మండల పెసా కమిటీ అధ్యక్షుడిగా బొండం పెసా కమిటీ అధ్యక్షుడుగాసుంకరి.ఆనందరా వు, ప్రధాన కార్యదర్శిగా కిల్లో జగన్నాథం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవఅధ్యక్షులుగా పొద్దు బాలదేవ్ ను ఎన్నుకున్నారు. అరకులోయ మండలపెసాకమిటీఉపాధ్యక్షులుగా మోస్య రంజిత్ కుమార్ కోశాధికారిగా కిల్లో మహేష్ ఎన్నికయ్యారు.అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా పాంగి రవికుమార్ ఎన్నికవ్వగా కార్యవర్గ సభ్యులుగా కొర్రాజగబంధు,పాంగి నాగేశ్వరరావు, తామల అప్పారావు, కొర్రబోడన్న,జె వినయ్,పి మిన్ను, ఎస్ సంతోషం, కె దేవదాస్,మల్లన్న,నర్సింగరావు, కె కామేష్,కెఅర్జున్,ఎన్నికయ్యారు ఈ కమిటీ ఎన్నికలలో అరకులోయ మండలం 14 పంచాయతీలకుచెందిన112మందిపెసాకమిటిసభ్యులుపాల్గొన్నారు.

# రెల్లి కార్పొరేషన్ ప్రకటించమని ఆదేశించడంపై హర్షం




**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 23, (మనసులో మాట) :** రెల్లి కార్పొరేషన్ ప్రకటనపై రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు ఎర్రంశెట్టి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రూరల్ మండలంలోని చెట్టు పల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని కులాలతో పాటు "రెల్లి" కులానికి కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమై చర్చించారు. ఆయా శాఖల మంత్రులను రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా నిరాశకు గురైన రెల్లిలకు ఈ నిర్ణయం ఎంతో అవసరమన్నారు. రెల్లిలకు సమాజంలో సామాజిక సమన్యాయం జరిగేలా చూడడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి అప్పన్న బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు సూరిబాబు, కోశాధికారి ఇల్లపు లోవరాజు, మున్సిపాలిటీ కార్యదర్శి బెన్నేసులు, రాజు, రిషి కుమార్ పాల్గొన్నారు



అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది లకు ప్రతిష్టాత్మక "డీజీపీ కమెండేషన్ డిస్క్-2025" అవార్డులు ప్రకటన

-జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందన

**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు మరియు సిబ్బంది కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) వారి "కమెండేషన్ డిస్క్-2025" అవార్డులు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సమర్థతకు గుర్తింపు గా జిల్లాకు మొత్తం 14 అవార్డులు దక్కాయి. ఇందులో 3 సిల్వర్ డిస్క్ మరియు 11 బ్రాంజ్ డిస్క్ అవార్డులు ఉన్నాయి.

**అవార్డు గ్రహీతల వివరాలు**

డిజిపి సిల్వర్ డిస్క్ గ్రహీతలు

ఎల్.అప్పారావు, పిసి -2340 (సబ్బవరం పిఎస్), వై.నరసింహ మూర్తి, పిసి-255 (కెడిపేట పిఎస్), కె.రమణ, పిసి-418 (మునగపాక పిఎస్),

**డిజిపి బ్రాంజ్ డిస్క్ గ్రహీతలు**

వై.తారకేశ్వరరావు, ఎస్.ఐ (కెడిపేట పిఎస్), ?బి.సురేష్ బాబు, ఎస్.ఐ (ఐటి కోర్, డిపిఓ), ?బి.అప్పారావు, ఏ.ఎస్.ఐ-886 (కొత్తకోట పిఎస్),

బి.శ్రీనివాసరావు హెచ్.సి-1528 (సబ్బవరం పిఎస్), ఎం.హేమంత కుమార్ హెచ్.సి-1544 (డిసి ఆర్ బి), ఎస్.వరాహ బాబు హెచ్.సి-1486 (డిఎస్ బి), కె.చిరంజీవి, హెచ్.సి-2003 (కెడిపేట పిఎస్), బి.సత్యనారాయణ, పి.సి-2331 (పరవాడ పిఎస్), బి.గోవిందరావు, పి.సి-462 (ఐటి కోర్),

పి.ఎస్.జి.పవన్ కుమార్, పి.సి-409 (పి ఆర్ పేట పిఎస్), ఏ.ఎస్.కృష్ణ మూర్తి, ఏ.ఆర్.పి.సి-2573 ( డిఎఆర్). ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మన సిబ్బందికి ఈ గౌరవం దక్కడం గర్వకారణమన్నారు. ఇదే ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు మరింత పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ గౌరవం పొందిన అధికారులను ఇతర ఉన్నత అధికారులు తోటి సిబ్బంది అభినందనలు వ్యక్తం చేశారు.

### పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్స్

# సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ



పాడేరు డిసెంబర్ 23 , ( మనసులో మాట): మండల రెవెన్యూ అధికారి, ఆర్డీవో లాగిన్ లో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. మంగళవారం ఐటిడిఏ పీవో ఛాంబర్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము లో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, సర్వే సంబంధిత సమస్యలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలనీ, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాల సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పీ ఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు

# బకాయిలు వెంటనే చెల్లించాలి

### - సిఐటియు, రైతు సంఘం డిమాండ్




**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** జిల్లా లో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి చెరుకు సరఫరా చేసిన రైతులకు, కష్టపడి పనిచేసిన కార్మికులకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని సిఐటియు,రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా షుగర్ కేన్ అసిస్టెంట్ కమిషనర్ కె.లోకేశ్వర్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ 2024-25 సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు, కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతు న్నారన్నారు. సెప్టెంబర్ ఆఖరుకు నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం నిర్వహించకపోవడం, ఈ ప్రాంతంలో పండిన చెరుకును వేరే ప్రాంతంలోని షుగర్ ఫ్యాక్టరీలకు తరలించడం వంటి నిర్ణయాలతో ఈ ప్రాంత రైతాంగం అంతా అధోగతి పాలయ్యారన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధినిస్తున్న ఫ్యాక్టరీని ఈ ఏడాది నడిపించే పరిస్థితి కనపడకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునీకరణ కై గ్రాంట్ రూపంలో నిధులు విడుదల చేసి ఫ్యాక్టరీని ఆధునికరిస్తే ఈ ప్రాంతంలో 11 మండలాల చెరుకు రైతులు, కార్మికులు రోడ్డున పడకుండా కాపాడవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కానీ ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కానీ చొరవ తీసుకోకపోవడంతో రాష్ట్రంలోనే సహకారంగలో నడుస్తున్న ఏకైక గోవాడ సుగర్ ఫ్యాక్టరీని మూసివేత దిశగా తీసుకెళు న్నారన్నారు. ఇప్పటికే గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించి అనేక పోరాటాలను నిర్వహించినా ప్రభుత్వ%శీ%లో చలనం లేకపోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గోవాడ ఫ్యాక్టరీ రైతులకు, కార్మికులకు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఫ్యాక్టరీ ఆధునికరణకై నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతాంగని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, రైతు సంఘం జిల్లా కోశాధికారి, గండి నాయనబాబు, గూనూరు వరలక్ష్మి, నాగిరెడ్డి సత్యనారాయణ, ఎస్వీ నాయుడు, కాళ్ల తాలయ్యబాబు, పి మాణిక్యం, వెంకటలక్ష్మి, డి. శ్రీనివాసరావు, డి.డి వరలక్ష్మి, ఈ నరసింహమూర్తి భవాని తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం



**అరకులోయ, డిసెంబర్ 23 (మనసులో మాట):** అరకులోయ కంఠ బౌన్సు గుడ బాలికల ఉన్నత పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం మంగళవారం సందర్శించారు. ఎస్టి కమిషన్ సభ్యులు సాయిరాం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు విద్య పై ఆరా తీశారు. పాఠశాలలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి కమీషన్ సభ్యులు సాయిరాం తెలుసుకున్నారు. పాఠశాలలో వాచ్ మెన్, ఏఎన్ ఏం, కమాటి పోస్టులను నియమించాలని కోరారు. మరుగుదొడ్లు అరకోరగా ఉందని రన్నింగ్ వాటర్ సమస్యలను తరగతి గదులు పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు హాస్టల్ వార్డెన్ మరియు పాఠశాల సిబ్బంది తెలిపారు. పాఠశాలలో ఉన్నపలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యేలా చొరచూపుతానన్నారు. విశిష్టమైన స్థానం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేలా నాణ్యమైనవిద్యఅందించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ సమాజం పై అవగాహన ఇతరులతో మాట్లాడే తీరు పెద్దలను గౌరవించడం వ్యక్తిగత పరిశుభ్రత చేతిరాత తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. అరుకులోయ మండల సర్పంచ్ పోరాం మాజీ అధ్యక్షులువంతాల పూర్ణ,టిడిపి నేత మాజీ ఎంపీటీసీ సభ్యులు కిల్లో కుమార్,మాడగడ పంచాయతీ వార్డు మెంబర్,వంతాల డేవిడ్, పెదలబుడు పంచాయతీ వార్డు సభ్యులు లబుడు బారికి లక్ష్మణ్, గొల్లోరి స్వామి,మాడగడ పంచాయతీ పీసా కమిటీ సభ్యుడు కిరణ్,టిడిపి పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ

# అధ్యక్షులు గా టి. నర్సింగరావు ఏకగ్రీవ ఎన్నిక

### ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొణతాల జగన్



**అనకాపల్లి, డిసెంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు గా తగరంపూడి నరసింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయం సమీపం లోని శ్రీ కొణతాల జగ్గారావు మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపం, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయ భవన ప్రాంగణంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొణతాల జగన్నాథంనాయుడు (జగన్ ) అధ్యక్షతన అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘ అధ్యక్షులు గా తగరంపూడి నరసింగరావు, ప్రధాన కార్యదర్శి గా తాతపూడి గోవింద్, ఉపాధ్యక్షులు గా మెలిపాక నాగబాబు, కింతాడ సాంబశివరావు, సహాయ కార్యదర్శి గా మెలిపాక ఈశ్వరరావు, కోడమంచిలి రవి, కోశాధికారులు గా బయ్యవరపు నాగరాజు (పెద్దరాజు), కోడమంచిలి నూకరాజు ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. అలాగే కన్వీనర్ గా సూదికొండ మాణిక్యాలరావు, కో కన్వీనర్ గా ఎర్రవరపు నాగేశ్వరావు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులు గా బయ్యవరపు కన్న, కోడూరు శివ, ద్రాక్షారపు గణేష్, ద్రాక్షారపు జగన్,తణుకు తాతరావు, పైడివాడ గణేష్, సూదివరపు సత్తిబాబు, మల్లవరపు దేముళ్ళు ఎన్నికవడం జరిగింది. గౌరవ సలహాదారులు గా మల్లవరపు నానాజీ, ద్రాక్షారపు వెంకట వరహాలు (రమణ), ద్రాక్షారపు సోములు (చిన్న), ఎర్రవరపు అప్పారావు, గణపర్తి అంకుల్ మాష్టారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొణతాల జగన్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అందరూ ఐకమత్యంగా ఉండాలని హితవు పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి లబ్ధి పొంది ఆర్థికంగా బలపడాలన్నారు. జీవీఎంసీ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖపట్నం లో అగ్రి లీడర్స్ క్యాపాసిటీ సమిట్

### ముఖ్య అతిథిగా హాజరైన కర్షకదేవోభవ మిషన్ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ ఆడారి కిషోర్ కుమార్



**విశాఖపట్నం, డిసెంబర్ 23 (మనసులో మాట):** విశాఖపట్నం కెఆర్ సి ఆడిటోరియంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని "అగ్రి లీడర్స్ క్యాపాసిటీ సమిట్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగ నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు,విద్యావేత్తలు హాజరయ్యారు. ముఖ్య అతిథి కర్షకదేవోభవ మిషన్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ ఆడారి కిశోర్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం కర్షకదేవోభవ మిషన్ బ్రోచర్ ను ముఖ్యఅతిథి డాక్టర్ టీ. బాబూరావు నాయుడు (వెంకట్ పిండిపాలు %-% కో-ఫౌండర్, కార్బన్ మింట్), లఘు ఉద్యోగ్ భారతి సభ్యులు కృష్ణ బాలాజీ, ప్రొఫెసర్ రాజా పప్పు తదితరులు అవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ రైతుల విలువలు, సమస్యలు, ప్రాధాన్యత లను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డాక్టర్ ఆడారి కిశోర్ కుమార్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీ యమన్నారు. రైతును కేంద్రంగా చేసుకుని వ్యవసాయ అభివృద్ధి జరగాలనే ఆలోచన సమాజానికి అవసరమని పేర్కొన్నారు. అలాగే రైతు దినోత్సవానికి అర్థవంతమైన వేడుక ఈ తరహా కార్యక్రమం నిర్వహించడం ద్వారా రైతుల సామర్థ్య వృద్ధి, నాయకత్వ వికాసం దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోలుగుంట సర్వసభ్య సమావేశంలో గందరగోళం



**రోలుగుంట మనసులో మాట డిసెంబర్ 23.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అధ్యక్షుడు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగేశ్వరరావు పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్డబ్ల్యూఎస్‌తో మొదలై శిశుసంక్షేమ శాఖతో ముగిసిన ఈ సమావేశంలో 24 పంచాయతీల సమస్యలు చర్చకు వచ్చాయి. అయితే అనేక గ్రామాల సర్పంచులు, మరియు కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు కూడా హాజరు కాకపోవడంతో సమస్యల పరిష్కారం ఆలస్యమైంది. 24 పంచాయతీల సమస్యలు చర్చించగా సర్పంచులు రాకపోవడం ప్రధాన లోటుగా మారింది. గ్రామ స్థాయి అంశాలకు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేకపోయారు. పాల్గొన్న ప్రజాప్రతినిధులు నిరాశ చెందారు. ఉపాధి పనులు కంపల్సరీమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక పనులపై చర్చలో రైతులు పొలం పనులకు కొంతకాలం ఆలస్యం కోరగా, ఏపీవో, ఎంపీడీవోలు పై ఆదేశాల ప్రకారం పనులు తప్పనిసరిగా కొనసాగాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం కంపల్సరీగా పనులు నడుపాలని నిర్ణయించారు. బోరు పర్మిషన్లు పూర్తి ఆటంకం పై ఆర్డబ్ల్యూఎస్ జేఈ తెలిపినట్లు గ్రామాల్లో హ్యాండ్‌పంపులు పంట పొలాల్లోకి త్రవ్వబడుతున్నాయి. కలెక్టర్ సూచనల మేరకు కొత్త బోరు పర్మిషన్లు, ప్రతిపాదనలు పూర్తిగా ఆపేశామని చెప్పారు. మార్గదర్శకాలు రావడం వరకు ఈ నియంత్రణ కొనసాగుతుంది. నూతన పంచాయతీల వివాదం పై గుండుబాడు, గుర్రాల పాలెం, కె.నాయుడుపాలెం, అంట్లపాలెం, కిలపర్తి పాలెం ప్రాంతాల్లో నూతన పంచాయతీల ఏర్పాటు వివాదం కూడా చర్చకు వచ్చింది. సరైన పరిష్కారాలు లేకపోవడంతో ఈ అంశాలపై స్పష్టత రాలేదు. పరిధులు, గ్రామాల విభజనపై గ్రామ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.



## పెదబయలు లో జాతీయ వినియోగదారుల

# వారోత్సవాల ర్యాలీ

**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** జాతీయ వినియోగదారుల వారోత్సవాలలో బాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వారి ఉత్తర్వుల మేరకు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పూజ ఐ ఎ ఎస్ వారి ఆదేశాల మేరకు వినియోగదారుల పరిరక్షణ సమితి పెదబయలు మండల అధ్యక్షుడు కూడా కృష్ణబాబు డిస్ట్రిక్ట్ కాన్సుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ పాంగి శివప్రసాద్ ఎస్సీ ఎస్టీ కమిటీ జిల్లా నెంబరు చెండా లోహితాసుడు అధ్వర్యంలో కల్తీ రహిత నిత్యావసరాల మరియు మోసపూరిత తూనికల కొలతల అనివార్యాల నిర్మూలన లో బాగంగా కొనే ప్రతి వస్తువు పై బిల్లుని పొందడం వినియోగదారుడి హక్కు ప్రతి దుకాన దారుడు తాను అమ్మే నిత్యావసర వస్తువు పై ధరల పట్టిక తమ షాపు ముందు పెట్టి వినియోగదారుడికి అనుకూలమైన వ్యాపారానికి సహకారంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పెదబయలు మండల కేంద్రంలో ర్యాలీ అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డిప్యూటీ ఎం పి డీ ఓ మండల సివిల్ సప్లయ్ అధికారి పూర్ణయ్య సీత గుంట సెక్రటరీ మరియు కన్సుమర్ క్లబ్ ఉపాధ్యాయులు చెండా. బాలకృష్ణ, సాధురాం, మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బారి ర్యాలీ నిర్వహించి వినియోగదారుల రక్షణ చట్టాలను అవగాహన పరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కంబవలసలో పెసా మహోత్సవం



**డుంబ్రిగుడ, డిసెంబర్ 23, (మనసులో మాట):** మండలంలోని కించుమండ పంచాయతీ పరిధి కంబవలసలో పెసా మహోత్సవాన్ని నిర్వహించారు. ఆ పంచాయతీ సర్పంచి చెల్లమ్మ అధ్యక్షతన పెసా చట్టం అమలు, గ్రామసభలో తీసుకోవాల్సిన తీర్మాణాలపై విస్తత చర్చ జరిగింది. ఈ సందర్భంగా జార?ండ్, మహారాష్ట్ర చతీష్ఘడ్, రాజస్థాన్, హిమచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. గిరిజన ప్రాంతంలో పెసా చట్టం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారి నంద్, స్పెషల్ ప్రత్యేక అధికారి ఆనంద్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, సూరిబాబు, కార్యదర్శి విజయ్ కుమార్, పెసా కమిటీలు, గిరిజనులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**డుంబ్రిగుడ, డిసెంబర్ 23, (మనసులో మాట):** ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఉపాధిహామీ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఉద్యమంతో ఈ చట్టం వచ్చిందన్నారు. పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం భూస్వాములు, పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు ఉపాధి కూలీల బకాయి వేతనాలు చెల్లించి, అర్హులైన పేదలందరీకి 200 దినాలు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంక్రాంతికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టండి

### - అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి



**రావికమతం డిసెంబర్ 22 (మనసులో మాట):** రానున్న సంక్రాంతికి మండల పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా తగిన నిఘా ఏర్పాటు చేయాలని అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఆదేశించారు.. మంగళవారం ఆమె రావికమతం కొత్తకోట పోలీస్ స్టేషన్లు తనిఖీ చేశారు ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న సంక్రాంతికి జూదం, అశ్లీల నృత్యం, పందాలు కు చెక్ పెట్టేందుకు నిఘా ఉంచాలని సూచించారు. మహిళల రక్షణకు బస్టాండ్ పాఠశాలలు, నిర్మానుష ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు తరచూ వాహనదారులకు కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. వచ్చే ఏడాది పంచాయతీ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అవకాశం ఉన్నందున ఎప్పటినుండే సమస్యాత్మక గ్రామాలపై నిఘా పెంచాలన్నారు. పల్లె నిద్ర నిర్వహించి నేర చరిత కలవారిని బైండోవర్ చేయాలని వివరించారు గంజాయి అక్రమ రవాణా కు అవకాశం ఉన్న మార్గాలపై నిఘా పెంచాలన్నారు.. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, రావికమతం ఎస్ఐ రఘువర్మ, కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఏఏంఏఏ పాఠశాల

# విద్యార్థిని శరణ్య



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 23 (మనసులో మాట): రాష్ట్రస్థాయి ఖో ఖో ఏ ఏం ఏ ఏ పాఠశాల విద్యార్థిని కొణతాల శరణ్య వర్ణ ఎంపికయింది. ఖో ఖో ఫెడరేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ మైదానం లో అండర్ - 18 ఖో ఖో జిల్లా జట్ల ఎంపిక జరిగింది. కొణతాల హిరణ్య వర్ణ (8 తరగతి) చక్కని క్రీడా ప్రతిభ కనబరచడంతో జిల్లా ఖో ఖో బాలికల జట్టుకు ఎంపిక అయింది. ఈ నెల 24 నుండి 26 తారీకు వరకు గుడివాడ లో జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొంటుందని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు పి. శివ, కే. మణికుమారి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ గ్రంధి సత్య సురేష్, కరెస్పాండంట్ కొణతాల శివకుమార్, ప్రధాన ఉపాధ్యాయురాలు కే. లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు, పాఠశాల అధ్యాపక, బోధ నేతర సిబ్బంది హిరణ్య వర్ణ ను అభినందించారు.

## పిఠాపురంలో మున్సిపల్ అధికారులపై

# భవన యజమాని వీరంగం...

- మహిళా అధికారిణిపై దురుసు ప్రవర్తన..
- మూడంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకుని ఆరంతస్తులు నిర్మించిన వైనం





**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 24:** పిఠాపురం పట్టణంలోని స్థానిక మాధవస్వామి ఆలయం ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఒక భవన నిర్మాణం పట్టణంలో కలకలం రేపింది... అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారన్న సమాచారంతో మంగళవారం తనిఖీకి వెళ్లిన మున్సిపల్ అధికారులపై భవన యజమాని పి.వి.వి. రామాచార్యులు చిందులు తొక్కారు... నిర్దేశించిన ప్లాన్ ప్రకారం కాకుండా, నిబంధనలను అతిక్రమించి భవన నిర్మాణం జరుగుతోందని గుర్తించిన పట్టణ ప్రణాళిక విభాగం (టౌన్ ప్లానింగ్) అధికారులు సదరు యజమానికి నోటీసులు ఇచ్చేందుకు తక్షణమే నిర్మాణాలను ఆపివేయాలని కోరుతూ సదరు ప్రాంతానికి వెళ్లారు. 4అంతస్తులకు మాత్రమే అనుమతి తీసుకుని, ఏకంగా 6 అంతస్తులు నిర్మిస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, అనుమతి పొందిన చదరపు మీటర్ల కంటే ఎక్కువ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టినట్లు నిర్ధారించారు. సెట్ బ్యాక్ పరిమితులను కూడా ఉల్లంగించారంటూ మున్సిపల్ అధికారులు తెలియపరుస్తున్న సమయంలో అధికారులపై దూరాషేలు మొదలుపెట్టిన భవన యజమాని పీ వి వి రామాచార్యులు నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన మహిళా అధికారిణిని చూసి యజమాని రామాచార్యులు ఆగ్రహంతో ఊగిపోయారు... ఆమెతో అత్యంత దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, విధులకు ఆటంకం కలిగిస్తూ అధికారులను దురాషేలాడారు.. ఈ క్రమంలో అటు గా వెళ్తున్న మీడియా ప్రతినిధులు కొందరు గమనించి జరుగుతున్న తతంగాన్ని వీడియో తీసేందుకు ప్రయత్నించగా మీడియా ప్రతినిధులపై కూడా ఆయన అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డారు.చట్ట ప్రకారం పని చేస్తున్న తమను అడ్డుకోవడమే కాకుండా, ఒక మహిళా అధికారిణి అని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించడంపై టౌన్ ప్లానింగ్ అధికారులు విస్తుపోయారు. నిబంధనలను పూర్తిస్థాయిలో ఉల్లంఘించి భవనాన్ని నిర్మించడమే కాకుండా, ప్రశ్నించిన అధికారులపై సంఘటన ప్రాంతంలో గల మీడియా ప్రతినిధులపై దౌర్జన్యం చేయడంపై మున్సిపల్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో, అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## కోనసీమ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా

# వైభవంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 23:** కోనసీమ సంక్రాంతి సంబరాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాల ను జనవరి 11 నుండి 13వ తేదీ వరకు అంబరాన్ని అంటే విధంగా అత్యంత వైభవోపేతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్డీవో పర్యాటక జలవనరులు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి కోనసీమ సంక్రాంతి సంబరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్ట ర్ అధ్యక్షతన సమీక్షించారు. జనవరి 11వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఆత్రేయపురం కాలువ లాకులు నందు స్విమ్మింగ్ పోటీలు ప్రారంభిస్తారని ప్రథమ బహుమతిగా రూ 8 వేలు, ద్వితీయ బహుమతిగా రూ 6 వేలు, తృతీయ బహుమతిగా రూ 4 వేలు ప్రకటించినట్లు కలెక్టర్ తెలి పారు. అదే రోజు ఉదయం 9 గంట ల నుండి రంగోలి ముగ్గుల పోటీలు ఆత్రేయపురం ప్రధాన రహదారిపై నిర్వహించి ప్రథమ బహుమతిగా రూ 20 వేలు, ద్వితీయ బహు మతిగా రూ 10 వేలు, తృతీయ బహుమతిగా రూ. 5 వేలు ప్రకటించారన్నారు. జనవరి 13 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆత్రేయపురం కెనాల్ వద్ద గాలిపటాల పోటీలు ప్రారం భిస్తారని వీటిలో గెలుపొం దిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ 6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ 4 వేలు, తృతీయ బహుమ తిగా 3 వేలు ప్రకటించను న్నట్లు తెలిపారు. కోనసీమ సంక్రాంతి సంబరాలు గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టి వల్ జనవరి 12, 13 తేదీల లో ఆత్రేయపురం కాలువ లొల్ల లాకులు డౌన్ స్ట్రీమ్ నందు ఉచ్చిలి దేవాలయం నుండి బ్రిడ్జ్ వరకు నిర్వహించడం జరుగుతుం దని ఈ డ్రాగన్ బోట్ ఉత్సవ పోటీల లో కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారుగా 28 టీములు పాల్గొని అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో గెలుపొందిన బృందానికి రూ .2 లక్షలు , ద్వితీయ స్థానంలో గెలుపొందిన బృందానికి లక్ష రూపాయలు బహు కరించడం జరుగుతుంద న్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జనవరి 11 వ తేదీ రాత్రి 7 గంటలకు సినీ ఆర్కెస్ట్రా కార్యక్రమం ఆత్రేయపురం హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అదే విధంగా 12 వ తేదీ రాత్రి 7 గంటల నుండి బాండ్ సేహరి మ్యూజికల్ కార్య క్రమం ఉంటుందన్నారు. పర్యాటక శాఖ ద్వారా రెండు స్పీడ్ బోట్లు రెండు జెట్ స్పీడ్ బోట్లు రాకపోకలకు అనువుగా జెట్టిని ఏర్పాటు చేయాలన్నారు.అన్ని శాఖల సమన్వయంతో మూడు రోజులు కార్యక్ర మాలు పర్యవేక్షణకు ఇన్చార్జిలను నియమించాలన్నారు. ఈ సంబరాలలో పాల్గొనేందుకు రోజువారీగా వచ్చే పర్యా టకుల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్, మొబైల్ టాయిలెట్లు, పర్యాటకుల ఆరోగ్య భద్రత కై పీహెచ్ఈ వైద్యులతో కూడిన వైద్య శిబిరాలు లాకుల వద్ద హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ జాముకు అవకాశం లేకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది ద్వారా నిత్యం పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. ఈత పోటీలకు గాను జిల్లా స్పోర్ట్స్ డెవల ప్మెంట్ అథారిటీ వారి పర్యవేక్షణలో డ్రిల్ మాస్టర్లను నియమించి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు బలోపేతం చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేసారు. మత్స్యశాఖ అధికారులు మూడు పడవలను లైఫ్ జాకెట్లతో సహా సిద్ధం చేయాలన్నారు. స్పేస్ మీడియా వారు మొత్తం ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేసి సమర్పించాలని ఈ డాక్యుమెంట్ ఆధారంగా భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను నిర్దేశించుకోవడం జరుగుతుందన్నారు. ఆత్రేయపురం వాడపల్లి గ్రామాల విశిష్టత పై ఆడి యోసాంగ్ రూపొందించి సామాజిక మాధ్యమాలలో ప్రమోట్ చేయాలన్నారు. రంగోలి పోటీల లో పాల్గొనేం దుకు ఇప్పటివరకు 100 మంది మహిళలు నమోద యినట్లు తెలిపారు. వచ్చిన అతిథులకు రావులపాలెం సిఆర్ సి సిరి గార్డెన్స్ తదితర ప్రదేశాల్లో వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పేట ఆర్డిఓ పి శ్రీకర్, జిల్లా పర్యా టక అధికారి అన్వర్, డి.ఎస్.పి ఏ మురళీమోహ న్, ఎంపీడీవో వెంకట రామన్ మత్స్యశాఖ ఏడి వర్ధన్, జలవరుల శాఖ ఎస్ ఈ గోపి మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక వ్యవస్థకు

# వెన్నెముక రైతన్న

### అన్నదాతలకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 23..** రైతుల శ్రమే రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు దేశం రుణపడి ఉందని, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలైన రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాతలైన రైతుల కష్టం, కృషి వెలకట్టలేనివని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విత్తనం నుంచి పంట వరకు ప్రతి అడుగులో శ్రమించే రైతుల త్యాగం అమూల్యం. రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల శ్రమకు తగిన గౌరవం, పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే మా ప్రభుత్వం బాధ్యతని తెలిపారు.

## గుడ్ గవర్నెన్స్ అమలుపై క్షేత్ర స్థాయిలో

# సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలి

- మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్)తో ప్రజలకు సులభతరంగా పౌర సేవలు
- ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) కార్యక్రమాల అమలులో అధికారులు మరింత బాధ్యతతో, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా పనిచేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించాలని, భూ, రెవెన్యూ, హౌసింగ్, స్వామిత్వ తదితర అంశాల్లో పెండింగ్ లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లిష్ట సమస్యల విషయంలో సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి సహేతుకమైన పరిష్కార మార్గాలు చూపాలని డీఆర్వో టీ సీతారామ మూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లోని ద ృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి గుడ్ గవర్నెన్స్, పీజీఆర్ఎస్, రెవెన్యూ, స్వామిత్వ, యూరియా సరఫరా, హౌసింగ్ తదితర అంశాలపై వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ గత వారం రోజులుగా జిల్లాలో క్షేత్ర స్థాయిలో నిర్వహించిన గుడ్ గవర్నెన్స్ కార్యక్రమాల అమలు విధానం, ప్రజల భాగస్వామ్యం, సేవల ప్రభావం, ఎదురైన సమస్యలు మరియు సాధించిన ఫలితాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, మరింత సమర్థవంతమైన అమలుకు అవసరమైన దిశానిర్దేశాలు చేశారు. ప్రజలకు అందుతున్న పౌర సేవల నాణ్యత, ఫిర్యాదుల పరిష్కార వేగం, క్షేత్ర స్థాయి తనిఖీల ఫలితాలపై ప్రత్యేక ద ృష్టి సారించారు. నిర్ణీత లక్ష్యాలు చేరుకోని విభాగాలపై తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, ప్రజల విశ్వాసం పెరిగేలా పారదర్శకతతో పనిచేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పనితీరు చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయక సేవ మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా ప్రజల చేతిలో ప్రభుత్వం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యమని, అర్జీదారులకు సరైన సమయంలో స్పష్టమైన, నాణ్యతతో కూడిన సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భూ విస్తరణలు, సర్వేలు, హౌస్ సైట్ అసెస్మెంట్, భూ వివాదాలు, ల్యాండ్ గ్రాబింగ్ వంటి అంశాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. మన మిత్ర యాప్, వాట్సాప్ నంబర్ 955230009 ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, కెఆర్ఆర్సి-ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు ఎల్ అప్పల కొండ, ఎస్ మాధవరావు, ఎస్బీవీ రెడ్డి, పీ వీణాదేవి, కేవన్ జ్యోతి, వైఎస్ఎన్ మూర్తి, బీ గణేష్ కుమార్, డీ ఫణి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడను కలిసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**ప్రత్తిపాడు (మనసులోమాట), డిసెంబరు 23:** రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో ముద్రగడ పద్మనాభం వంటి నిజాయతీ పరుడు మరొకరు లేరని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం ఆయన కిర్లంపూడిలోని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాసంలో మర్యాదపూర్వకంగా ముద్రగడను కలిశారు. ప్రత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, పద్మనాభం అమర్నాథ్ ను ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్వానించారు. గుడివాడ తన ముఖ్య అనుచరులతో కలిసి వచ్చారు. అప్పటికే ముద్రగడ నివాసంలో ఉన్న పలువురు నాయకులను అమర్నాథ్ కు ముద్రగడ పరిచయం చేశారు. తన తాత అప్పలనాయుడు తండ్రి శాసనసభ్యుడు గుడివాడ గున్నాధరావు తనతో కలిపి ముద్రగడ కుటుంబంతో నాలుగు తరాల పరిచయం ఉందన్నారు. తాను సీనియర్ నాయకుడైన ముద్రగడ సలహాలు సూచనలు తీసుకుంటూనే రాజకీయ ప్రయాణం చేస్తున్నానన్నారు. తాను ముద్రగడ గిరి రాజకీయాల్లో కలిసి పనిచేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కుల పరంగాను రాజకీయంగాను ముద్రగడకు అశేష ప్రజలు అభిమానులు ఉన్నారని, అందరితో కలిసి రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి పనిచేసి ముఖ్యమంత్రి పీఠంపై జగన్మోహన్ రెడ్డిని కూర్చోబెట్టడం ఖాయమన్నారు. ఈ సందరరేగా తన పూర్వపు రాజకీయ ప్రస్థానం నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను, తాను ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన పరిస్థితులను ముద్రగడ అమర్నాథ్ తో ప్రస్తావించారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, అభిమానులను ముద్రగడ మాజీ మంత్రి గుడివాడకు పరిచయం చేశారు. విశాఖపట్నం జిల్లాలో లోని పలురు వైసీపీ నాయకులు. కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం జీఎంసీలో ఉద్యోగాల భర్తీ

- పది విభాగాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ శివప్రసాద్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పరిధిలో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కు చెందిన అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ శివ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక ప్రకటనకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్ సైట్ eastgodavari.ap.gov.in అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం వెబ్ సైట్ gmcrajamahendravaram.ap.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**భర్తీ చేయనున్న పోస్టులు వివరాలు..**

ఆఫీస్ సబార్డినేట్, అనస్థీషియా టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, జనరల్ డ్యూటీ అటెండెంట్, స్టోర్ అటెండెంట్, ల్యాబ్ అటెండెంట్, ఈసీజీ టెక్నీషియన్, లైబ్రరీ అసిస్టెంట్. ఈ పోస్టులలో నియామకం కోసం అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ ఉదయం 10 నుంచి జనవరి 9వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో వ్యక్తిగతంగా మాత్రమే సమర్పించాలని సూచించారు.

# అన్ని డివిజన్లూ పర్యటిస్తా.. సమస్యలు పరిష్కరిస్తా

### సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - 15వ డివిజన్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** నగరంలోని అన్ని డివిజన్లలోనూ పర్యటించి, అక్కడున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్టు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ప్రజలు విన్న వించిన.. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తామని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకులతో కలిసి నగరంలోని 15వ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలేమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఎమ్మెల్యే వాసు స్పందించారు. డివిజన్లో నిత్యం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట్ల డ్రెయినేజీలు, రహదారులు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అలాగే వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని, విద్యుత్తు సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే సరిచేయాలని సంబంధిత శాఖా అధికారులకు సూచించారు. ఏది ఏమైనా తమ కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచనలు చేస్తోందన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వాసు వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం

# పుడమికి ప్రాణం పోద్దాం

### సైకత శిల్పి దేవిన శ్రీను కుమార్తెలు సోహిత ధన్యత లను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 23:** అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం రంగంపేటలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు సైకత శిల్పి దేవిన శ్రీను, కుమార్తెలు సోహిత, ధన్యత రూపొందించిన సైకత శిల్పాన్ని సందర్శించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం, పుడమికి ప్రాణం పోద్దాం అనే నినాదంతో రెండు యూనిట్ల ఇసుకతో, 12 గంటలపాటు శ్రమించి దీనికి రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో కలిగే అనారోగ్యాలు, అనర్థాలపై అవగాహన కల్పించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి, అభినందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల, గ్రామ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గా నరేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రాజమహేంద్రవరం అర్బన్ కు చెందిన ఉపాధ్యాయుడు మొండ్రేటి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా నూతన కౌన్సిల్ ఎంపిక ఆదివారం రాత్రి తాళ్లపూడి మండలం బల్లిపాడులో జరిగింది. జిల్లా నూతన కార్యవర్గంలో భాగంగా నరేష్ ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నరేష్ రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో జైల్ వార్డర్ లేన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సౌమ్యుడు, సమర్థుడు అయిన నరేష్ జిల్లా కార్యవర్గంలో క్రియాశీలక పదవికి ఎన్నికవ్వడం ముదావహం అని ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు నరేష్ ను అభినందించారు.

## బొబ్బిలంక హైస్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం

### గణిత భావనలపై అవగాహనా కార్యక్రమాలు





**బొబ్బిలంక (రాజానగరం-, మనసులో మాట), డిసెంబరు 23:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సీతానగరం మండలం బొబ్బిల్లంక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చింతా శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు మంగళవారం ఈ వేడుకలు ముగిసాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు, గణిత ముగ్గుల పోటీలు, గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో బహుమతీ ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కోలా సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, గణిత భావనలు సులభంగా అర్థం అయ్యేందుకు ఇటువంటి ప్రక్రియలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వీ మేరీ, యూ రామకృష్ణ, జేవీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో 'వానర' సినిమా ప్రభంజనం సృష్టిస్తుంది

### - రాజమండ్రిలో 'వానర' సినిమా యూనిట్ సందడి







**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** ఆంగ్ల నూతన సంవత్సరంలో 'వానర' సినిమా ప్రభంజనం సృష్టిస్తుందని ఆ చిత్ర కథానాయకుడు, దర్శకుడు అవినాష్ తిరువీధుల ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా మంగళవారం చిత్ర కథానాయిక సిమ్రామ్ చౌదరి తో కలిసి నగరానికి విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కథానాయకుడు అవినాష్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా నటుడిని అవ్వాలనే ఆకాంక్షతో సినిమాలకు వచ్చానని, అయితే అనుకోకుండా దర్శకుడిని అయ్యానని తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబం నుంచి వచ్చిన తనకు సినిమా పరిశ్రమలో ఏ విధమైన బ్యాక్ గ్రౌండ్ లేదన్నారు. ఎంబీఏ వరకు చదివిన తనకు సినిమాలో కథానాయకుడు కావాలనే బలీయమైన కోరికతో పరిశ్రమలోకి వచ్చానని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతం బ్యాక్ డ్రాప్ తో వానర చిత్రం తీశామని అన్నారు. ఈ సినిమాలో కథానాయకుడికి కు మైకలాజికల్ టచ్ ఉంటుందని అన్నారు. హీరో ఏ పని చేసినా ముందుగా జై భజరంగభళి అంటుంటాడని వివరించారు. సినిమా బాగా వచ్చిందని, విడుదల అనంతరం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. హీరోగా డైరెక్టర్ గా తనకు అనుభవం లేనప్పటికీ కొన్ని నెలలు యూ ట్యూబ్ లో స్టడీ చేసి సినిమా తీసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. తన తండ్రి హీరో అవ్వాలని ఆశించారని, ఎప్పుడూ తనతో సినిమాల గురించే చర్చించే వారిని వివరించారు. తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తితోనే సినిమా రంగ ప్రవేశం చేసినట్లు తెలిపారు. 2026 జనవరి 1వ తేదీన 'వానర' సినిమా విడుదల చేయనున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో వానర ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. వానర సినిమా కథానాయిక సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ పల్లెటూరి అమ్మాయిగా ఈ చిత్రంలో నటించానని తెలిపారు. ఇప్పటి వరకూ 7 సినిమాల్లో కథానాయికగా నటించాను అన్నారు. ప్రస్తుతం మరో కొత్త చిత్రం చిత్రీకరణ జరుగుతోందని తెలిపారు. వానర సినిమా రష్ చూసి చాలా బాగుందని చెప్పారు. కథ, రొమాన్స్, సస్పెన్స్ మేళవింపుతో సినిమా తీశామన్నారు. తాను క్లాసికల్ డాన్సర్ నని, ఆ పాత్ర చేయాలనే కోరిక తనకు ఉందని అన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన ర్యాలీ

### నేడు ఎస్ కేవీటీ పాఠశాల ఆవరణలో జేసీ ఆధ్వర్యంలో ముగింపు సభ - జిల్లా పౌర సరఫరాల అధికారి వీ పార్వతి





**రాజమహేంద్రవరం(మనసులో మాట), డిసెంబరు 23:** వినియోగదారుల్లో హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి గంధం గనిరాజు సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి వీ పార్వతి ర్యాలీని ప్రారంభించి వినియోగదారులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం-2019 ద్వారా కల్పించిన హక్కులను ప్రతి వినియోగదారుడు తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్రమ వ్యాపార విధానాలు, మోసపూరిత ప్రకటనలకు లోనుకాకుండా నాణ్యమైన వస్తువులు, సేవలనే కొనుగోలు చేయాలన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో "వినియోగదారుడనైన నేను కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవడం, ఎంఆర్పీ కంటే అధిక ధర చెల్లించకపోవడం, లేబుల్‌పై పేర్కొన్న నాణ్యత, పరిమాణం, ధర, స్వచ్ఛత వంటి అంశాలను పరిశీలించడం, సురక్షితమైన- పర్యావరణహిత ఉత్పత్తులను ఎంచుకుంటాను" అని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. లోపభూయిష్ట వస్తువులు, పేలవమైన సేవలు, వినియోగదారుల దోపిడీపై అవసరమైతే వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 24న ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జాతీయ వినియోగ దారుల దినోత్సవ సందర్భంగా ముగింపు సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ముగింపు సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అధ్యక్షత వహించనున్నారని, వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ ర్యాలీలో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ కుమార్, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టుముక్కల అనంతరావు, ఏఎస్ఓ ఎం నాగాంజనేయులు, హెచ్ఎం ఎంవీఎం సుబ్రహ్మణ్యం, డీఎస్ఓ సిబ్బంది సుజాత, సురేష్, ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీవకారుణ్య సంఘం వృద్ధుల సౌకర్యార్థం రెండు గీజర్లు ఏర్పాటు

### -కీ.శే.చలసాని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం అందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం వృద్ధులు, రోగులకు వేడి నీటి సౌకర్యార్థం కీ.శే. చలసాని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన భార్య చలసాని విజయలక్ష్మి రెండు గీజర్లను చైర్మన్ వర్రే శ్రీనివాసరావు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవకారుణ్య సంఘం వృద్ధులు, రోగులు, అనాథల సౌకర్యం కోసం దాతలు పెద్ద మనసుతో ఈ గీజర్లను అందజేయటం అభినందనీయం అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే దృక్పథంతో వృద్ధులకు, రోగులకు సేవ చేయడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఈవో తారకేశ్వరరావు, డైరెక్టర్లు మిస్సా జోగినాయుడు, కందికొండ అనంతరావు, గూటాల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సరైన విద్యా వృత్తి రంగాలు ఎంపిక చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 23:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 8,9,10o12 విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సాయంతో అభిరుచులు సామర్థ్యాలు తెలుసుకొని, భవిష్యత్తులో సరైన విద్యా, వృత్తి రంగాలు ఎంపిక చేసేందుకు మార్గనిర్దేశం చేసుకునేలా మూడో దశ కార్యక్రమంలో జిల్లాస్థాయి లో వివిధ విద్యాసంస్థలను ఆన్లైన్ వెబ్సైట్లో పొందుపర చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు మామిడికుదురు ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి ఎం నవీన్ తో వర్చువల్ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వపు విద్యార్థుల సేవలను వినియోగించుకుని స్కూల్ వెబ్సైట్ రూపకల్పనకు పూర్వపు విద్యార్థి ఎం నవీన్ కోఆర్డినేటర్ గా నియమించామన్నారు. వెబ్ పోర్టల్ డిజైన్ కొరకు మూడు ఏజెన్సీల నుండి నమూనా డిజైన్లు తయారు చేయించాలని వీటిలో పిల్లలకు అన్ని విధాలుగా ఉపయోగపడే వెబ్ పోర్టల్ ను ఎంపిక చేయడం జరుగు తుందని దానిలో హై స్కూల్ ప్లస్ ఇంటర్ విద్యార్థులు స్థాయి వరకు వివరాలు నమోదు చేస్తూ కెరీర్ గైడెన్స్ కొరకు అన్ని విధాల సౌలభ్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క ప్రక్రియకు కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ సమన్వయ అధికారిగా నియమించామన్నారు. గైడెన్స్ కౌన్సిలింగ్ వెబ్ పోర్టల్ ద్వారా కెరీర్ కౌన్సి లింగ్ వంటి అంశాల ద్వారా భావితరాల ఉజ్వల భవి ష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన విషయాలు, బలమైన అభ్యాస క్షేత్రా లు, ఆసక్తి ఉన్న అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ రంగాల పరిజ్ఞానంపై మాస్టర్ ట్రైనీలు ముందుగా ఉన్నత పాఠశాల స్థాయి మాస్టర్ ట్రైనీలకు తర్ఫీదు ఇచ్చి తదుపరి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ప్రక్రియపై వెబ్ పోర్టల్ ఆధారంగా అవగా హన కల్పించాలన్నారు. ప్రతి నెల నిర్వహించే తల్లిదండ్రుల కమిటీలలో దీని యొక్క ప్రధాన అంశం గా చేర్చి తల్లిదండ్రులు పిల్లల సమన్వయంతో కెరీర్ గైడెన్స్ కు మార్గం సుగమం చేయాలన్నారు 10 తర్వాత సైన్స్, కామర్స్, ఆర్ట్స్ వంటి స్ట్రీమ్లు, వాటి భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు గురించి వివరించాలన్నారు. దృఢ సంకల్పంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను చిరు ప్రాయంలోనే చేరేందుకు ప్రణాళిక తయారు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలల్లో పెయింటింగ్ వేయించి ప్రదర్శించేలా బ్రోచర్లు కరపత్రాలు ముద్రించి అవగాహన పెంపొందిం చామన్నారు మూడో దశలో కెరీర్ గైడెన్స్ పోర్టల్ ఏర్పా టు చేసి సమగ్రమైన వివరాలు పొందుపరిచేందుకు ఈనెల 30వ తేదీ నాటికి వెబ్ పోర్టల్ ను తీర్చేదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో పి నాగేశ్వరరావు సమగ్ర శిక్ష ఏపీసీ జి మమ్మీ సిఎం ఓ బివివి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన చదరంగం పోటీలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** రాజమహేంద్రవరంలోని కాల్ ఫ్యూజన్ చెస్ అకాడమీలో ఆదివారం క్లాసికల్ చదరంగ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో షణ్ముఖ సాయిష్ ప్రథమ బహుమతి, రామిరెడ్డి ద్వితీయ, శ్రీ నికేష్ తృతీయ బహుమతులు సాధించారు. అండర్-7, 9, 11, 13, 15 ఓపెన్ విభాగాల్లో మొత్తం ఏడు రౌండ్లలో ఈ పోటీలు నిర్వహణ. రాపిడ్ పోటీలకు భిన్నంగా క్లాసికల్ ఫార్మేట్ లో పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారులకు సాధన చేయడం సులభం అవుతుందని అలాగే తమ ఆటను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడతాయని అకాడమీ డైరెక్టర్ కుమార్ విత్తనాల తెలిపారు.

**విజేతలు వివరాలు..**

ఓపెన్ లో: ప్రథమ స్థానాన్ని షణ్ముఖ సాయి, ద్వితీయ స్థానాన్ని రామిరెడ్డి, తృతీయ స్థానాన్ని జే శ్రీ నికేష్, నాల్గవ స్థానంలో అనూప్ శశాంక్, అయిదవ స్థానంలో జే కార్తీక్ నిలిచారు. అండర్ 7 విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను వరుసగా కేతన్ సాయి, శ్రేయాన్స్, ఎస్వీర్ గౌతమ్ పొందారు. అండర్ 9 విభాగంలో మోక్ష సత్య, ఆద్య దేవ, హర్ష సాయి వరుస మూడు స్థానాలను, అండర్ 11 విభాగంలో తీగల తన్మయి, సాత్విక్, వర్మ, అండర్ 13 విభాగంలో లక్ష్మీ సాయి త్రినాద్ , హేమచంద్, అండర్ 15 విభాగంలో నాగ, సాయి, ఆశ్లేష వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజయం సాధించారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం




**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 23..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ఆధ్వర్యంలో వాణిజ్య విభాగం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడలో ప్రతిష్టాత్మకమైన పీ.ఆర్. కళాశాల (ఏ) వాణిజ్య విభాగాధిపతి లెఫ్టినెంట్ డా. జె. పాండు రంగారావు హాజరయ్యారు.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వినియోగదారుల అవగాహన సమాజ అభివృద్ధికి మూలాధారం అని, యువత మోసాలపై అప్రమత్తంగా ఉండాలి అని, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారాలి అని తెలియజేశారు.తదుపరి ముఖ్య అతిథి లెఫ్టినెంట్ డా.జె. పాండు రంగారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిత్యజీవితంలో వినియోగదారుల హక్కుల ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. ప్రతి వ్యక్తి రోజూ వినియోగించే వస్తువులు, సేవల విషయంలో వినియోగదారుడికి ఉన్న హక్కులు, బాధ్యతలు నాణ్యత ప్రమాణాలు, బిల్లుల ప్రాముఖ్యత వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. అలాగే, మార్కెట్లో జరుగుతున్న మోసాలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, నాణ్యత లేని వస్తువుల నుంచి ఎలా జాగ్రత్తపడాలో విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. వినియోగదారుల చట్టాలు సమాజంలో న్యాయం, సమానత్వం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.తదుపరి కళాశాల వాణిజ్య విభాగం అధ్యాపకులు డా. జి. సురేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వినియోగదారులే. అందువల్ల వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం సమాజాన్ని బాధ్యతాయుతంగా ముందుకు నడిపించేందుకు అవసరం అని, విద్యార్థులు ఈ జ్ఞానాన్ని జీవితాంతం వినియోగించుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ .సి. హెచ్. బాలరాజు , ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ, తెలుగు ఆద్యాపకుడు, డా. డి.సత్యలత, ఫిజిక్స్ అధ్యాపకుడు వి.గోపాల కృష్ణ , కామర్స్ ఆద్యాపకుడు డా.జి. సురేష్ , పి.పద్మ శేఖర్, హిస్టరీ ఆద్యాపకుడు ఆర్. శ్రీను, కంప్యూటర్ ఆద్యాపకుడు వి. దేవి ప్రసన్న , జువాలజీ ఆధ్యాపకుడు పి. శ్రీనివాస రావు బొటాని అధ్యాపకుడు వై.నవీన ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పేరాబత్తుల ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 23..** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ మంగళవారం ఉమ్మడి గోదావరిజిల్లాలఎమ్మెల్సీపేరాబత్తుల రాజా శేఖరం ను కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా పేరాబత్తుల రాజా శేఖరం ను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం అందజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై వారి ఇరువురు చర్చించుకున్నారు.?ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించిన చంద్రబాబుకి, నారా లోకేష్ కి, పల్లా శ్రీనివాస్ కి,ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అదే విధంగా కాకినాడ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ ఇన్చార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు అందరూ నాకు సహకరించినందుకు వారిని కలిసి ధన్యవాదాలు తెలియజేసినందుకు రెండు రోజులుగా జిల్లా అంతా తిరుగుతున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము కుమార్, బస్వా చినబాబు, ప్రకాష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవం గా స్వామి వారి గ్రామోత్సవం



ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 23: ముమ్మిడివరం శ్రీ ఉమా సూరేశ్వర స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కొత్తలంక సూరిబాబు ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో, భాజా భజంత్రీలతో నంది వాహనంపై పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు పొందారు.



## ప్రభుత్వ బాలికల సదనాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్రీలక్ష్మి రాజమహేంద్రవరం లోని ప్రభుత్వ బాలికల సదనాన్ని మంగళవారం సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులతో ఆమె మాట్లాడి వారి బాగోగులు, విద్యా పరిస్థితులు, ఆరోగ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి సూచించారు. వసతి గృహంలో ఆహారం నిర్దేశిత మెనూ ప్రకారం అందిస్తున్నారా?, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా?..అనే విషయాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థినులకు మంచి-చెడుల స్పర్శలపై అవగాహన కల్పిస్తూ, క్రమశిక్షణ, సహనశీలత వంటి గుణాలు జీవితంలో అత్యంత ముఖ్యమైనవని, వాటిని అలవరుచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. వసతి గృహంలో ఏవైనా సమస్యలు ఉన్నా, లేదా న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, ఇందు కోసం హెల్ప్ లైన్ నెంబర్ 15100 ను ఉపయోగించుకోవచ్చని ఆమె తెలియజేశారు.

## షాపుల్లో నగలు చోరీ చేస్తున్న ముఠా అరెస్ట్




**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 23..** బంగారు ,వెండి,బట్టల షాపుల్లోనికి కస్టమర్లు లాగా వచ్చి చోరీలకు పాల్పడే ముఠాను జగ్గంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. 9.12.2025 తేదీన జగ్గంపేట నుండి గోకవరం పోవు రోడ్డులో తిరుమల కాంప్లెక్స్ షాప్ నెంబర్ 2 శ్రీ కార్తికేయ జ్యూయలరీ షాపులో 8 మంది మహిళలు కస్టమర్లు గా వచ్చి షాపులో వెండి పట్టీలు కొనుగోలు చేయు చున్నట్టుగా నటించి 8 జతల వెండి పట్టిలు సుమారు 350 గ్రాముల వెండి పట్టీలను దొంగలించుకొని పోవటం జరిగింది.దీనిపై షాపు యజమాని కర్రీ శ్రీనివాస్ రిపోర్టు ఇవ్వగా జగ్గంపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఈ కేసులో చోరీకి పాల్పడిన వారిని పట్టుకోవాలని జగ్గంపేట సీఐ ను ఆదేశించడం జరిగింది.దానిపై పెద్దాపురం ఎస్డీపీవో శ్రీ హరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వై అర్ కే ఎస్.ఐ రఘునందన్ రావు క ృపారావు ,క్రైమ్ పి.సి జయరామ్ చోరీ ముఠాలోని 5 మంది మహిళా దొంగలను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది అరెస్టు కాబడిన వారు వివరాలు.కావడి మహాలక్ష్మిఈమె కు తిరుపతి జిల్లా వెంకటగిరి పోలీస్ స్టేషన్లో 4 కేసులు మరియు కోట పిఎస్ లో 1 కేసు పాతవి కలవు.కావడి చిన్న ధనమ్మ ఈమెకు కాకినాడ సిసిఎస్ లో ఒక కేసు, నరసాపురం టౌన్ లో ఒక్క కేసు పాతవి కలవు. కావడి పార్వతి.ఈమె కాకినాడ సిసిఎస్ లో ఒక్క కేసు నరసాపురం టౌన్ లో ఒక్క కేసు పాతవి గలవు కావడి భవాని,ఈమెకు మొగల్తూరు పిఎస్లో ఒక కేసు తనుకు టౌన్ పిఎస్ లో ఒక కేసు పాతవి కలదు.చుక్క నర్సమ్మ,

పరారీలో ఉన్న వారి వివరాలు

శ్యామల,రత్నం,రమ్య.బంగారు, వెండి మరియు బట్టల షాపు యజమానులకు మహిళా మఠా సభ్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షాప్స్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

# సాక్ష్యం లేకుండా కోట్లు కొట్టేస్తున్నారు

**- లింక్ పంపుతూ కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్ళు - డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెడుతున్న స్కామర్లు**

**- విశ్రాంత ఉద్యోగులనే ఎక్కువ గా ఎందుకు టార్గెట్ చేస్తున్నారు!**

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 23:** ఇంటికొచ్చి తలుపులు బద్దలు కొట్టే రోజులు పోయాయి. దారి కాచి, కత్తులు చూపించి బెదిరించే రోజులకు కాలం చెల్లింది.

ఇప్పుడు దొంగతనానికి ఆయుధాలు అక్కర్లేదు.. ముఖం చూపించాల్సిన పనే లేదు. ఏడు సముద్రాల అవతల కూర్చుని.. అరచేతిలో ఉండే ఫోన్‌తోనే మన బతుకును అతలాకుతలం చేస్తున్నారు. కంటికి కనిపించకుండానే.. క్షణాల్లో కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారు. టెక్నాలజీ ముసుగులో జరుగుతున్న ఈ నిలువు దోపిడీ ఇప్పుడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను కుదిపేస్తోంది. అమాయకత్వంతో కొందరు, అత్యాశతో ఇంకొందరు, భయంతో మరికొందరు ఈ సైబర్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. గడిచిన మూడేళ్ల గణాంకాలే ఇందుకు సాక్ష్యం. అక్షరాలా రూ.20కోట్లకు పైగా సొమ్ము సైబర్ కేటుగాళ్ల పాలైందని సమాచారం. కొంతమంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు డబ్బులు పోగొట్టుకుని మానసికంగా క్రుంగి పోతున్నారు

**సైబర్ కేటుగాళ్ల గారడీ:**

సైబర్ నేరగాళ్ల తీరు అచ్చు గారడీ విద్యను తలపిస్తోంది. ఊరు, పేరు తెలియని ఈ అదృశ్య నేరగాళ్లు ఎక్కడో ఉండి రెక్కీలు నిర్వహించకుండానే జేబులకు చిల్లులు పెడుతున్నారు. కేవలం ఒకే ఒక్క లింక్‌తో జీవితాన్ని తలకిందులు చేస్తున్నారు. ఏదో ఒక బహుమతి వచ్చిందనో, కరెంట్ బిల్లు కట్టలేదనో, లోన్ ఇస్తామనో మెసేజ్‌లు పెట్టి, మాటల మాంత్రికుల్లా మాయచేసి ఆ లింకులు క్లిక్ చేయిస్తున్నారు. లేదా ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయించి ఫోన్‌ను వారి ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారు. కళ్లు మూసి తెరిచే లోపే, బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఊడ్చేస్తున్నారు.

**ఉద్యోగులు సైతం:**

చదువు రాని వారే మోసపోతారనుకుంటే పొరపాటే. సమాజానికి పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు, డబ్బు లెక్కలు చూసే బ్యాంకు ఉద్యోగులు సైతం ఈ వర్చువల్ వలలో చిక్కుకుంటున్నారు. ఇటీవల ముమ్మిడివరం కి చెందిన ఓ విశ్రాంత మండల విద్యా శాఖాధికారి ఏకంగా రూ.34లక్షలు పై బడి పోగొట్టుకున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఆదివారం ఉప్పలగుప్తం మండలం లో ఒక మహిళను వర్క్ ఫ్రమ్ హోమ్ పేరిట నమ్మించి రూ. 8 లక్షలకి పైగా కొట్టేసారు. ఏప్రిల్ నెలలో కొత్తపేట లో విశ్రాంత ఉద్యోగి నుండి 30 లక్షలు కాజేశారు. యువత, మహిళలు,ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులే వీరి ప్రధాన లక్ష్యం. ఒకపక్క సైబర్ నేరాలు రాకెట్ వేగంతో దూసుకెళ్తుంటే, వాటి విచారణ మాత్రం నత్తనడకన సాగుతోంది. 2023 నుంచి నమోదైన కేసుల్లో కేవలం కొన్ని మాత్రమే కోర్టు మెట్లెక్కాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే..కొన్ని కేసుల్లో సరైన ఆధారాలు దొరకలేదని పోలీసులు అంటున్నారని బాధితులు వాపోతున్నారు. మిగిలిన వాటిపై విచారణ సాగుతూనే ఉంది. ఈ గణాంకాలు బాధితుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

**డిజిటల్ అరెస్ట్ అనే భూతం:**

ఇప్పుడు కొత్తగా డిజిటల్ అరెస్ట్ అనే భూతాన్ని తెరపైకి తెచ్చారు. సీబీఐ, ఈడీ, పోలీసులమంటూ వీడియో కాల్ చేసి, నీ ఆధార్‌తో డ్రగ్స్ పార్శిల్ వెళ్తోంది.. మనీ లాండరింగ్ జరిగింది అని బెదిరించి, గదిలో బంధించినట్టు భ్రమింపజేసి రూ.లక్షలు లాగేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ అనేదే చట్టంలో లేదు. అది కేవలం భ్రమ మాత్రమే అని పోలీసులు నెత్తి నోరు బాదుకుంటున్నా, జనం మాత్రం భయంతో డబ్బులు సమర్పించుకుంటున్నారు.

**అప్రమత్తం అవసరం:**

ఈ మాయగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే అప్రమత్తతే ఆయుధం. వాట్సాప్, మెసేజ్‌లలో వచ్చే అనవసరపు లింకులు, అస్సలు క్లిక్ చేయకూడదు. ప్లే స్టోర్ కాకుండా బయటి నుంచి వచ్చే ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేశారో.. మీ ఫోన్ వారి చేతికి ఇచ్చినట్లే. ఎవరైనా వీడియో కాల్ చేసి అరెస్ట్ చేస్తామంటే ధైర్యంగా కట్ చేయాలి. ముఖ్యంగా మీ ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పిన్ నెంబర్లు ఎవరికీ చెప్పకూడదు. ఒకవేళ పొరపాటున డబ్బులు పోయిన వెంటనే తేరుకుంటేనే రికవరీకి అవకాశం ఉంటుంది.

**విశ్రాంత ఉద్యోగులనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు :**

సైబర్ నేరగాళ్ళు ఎక్కువ గా విశ్రాంత ఉద్యోగులనే టార్గెట్ చేసి డబ్బులు లాగేస్తున్నారు. వీళ్లనే టార్గెట్ చేయడం వెనుక రహస్యం ఏముందో పోలీసులు తెలుసుకునే ప్రయత్నం చేస్తే వారు విధుల్లో ఉన్నప్పుడు ఎటువంటి కుంభ కోణం, కేసుల్లో ఉన్నారా... ఆ విషయాలు నేరగాళ్ళు తెలుసుకుని బ్లాక్మెయిల్ చేస్తున్నారా అనే కోణం లో చూడాలి. లేకపోతే వాళ్ళు బెదిరింపులకు భయపడి మరీ డబ్బులు ఎందుకు చెల్లిస్తున్నారనేది మిలియన్ డాలర్ ప్రశ్న లా ఉంది. డబ్బులు పోగొట్టుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు

### బ్రౌస్ సంస్థ నిర్వహిస్తున్న పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో

# తుమ్మలబాబు తో తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 23..** పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బ్రౌస్ సంస్థ గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్ మెంట్ స్కిల్ కోసం 9000 పుస్తకాలు ఇవ్వడం మంచి పరిణామం అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో బ్రౌస్ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ వెంకట శ్రీధర్ మరియు బ్రౌస్ సంస్థ నిర్వాహకులు పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో బ్రౌస్ సంస్థ చదువుకునే పిల్లలకు ప్రతి ఏడాది పుస్తకాలు పంపిణీ చేస్తుంది అని ముందు సంవత్సరం 5000 పుస్తకాలు పంపిణీ చేసారు ఈ ఏడాది 9000 పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అని, ఈ మంచి కార్యక్రమం లో భాగస్వామ్యం చేసినందుకు బ్రౌస్ వారికీ ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి.అను బాబు, గొల్లప్రోలు జనసేన నాయకులు పట్టాభి,శ్రీనివాస్, కాకినాడ డీఈవో పి.రమేష్, డిప్యూటీ ఈ ఓ కే వి వి సత్యనారాయణ, ఎంఈఓ బి.వి శివప్రసాద్, ఎంఈఓ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.రాజ్యలక్ష్మి, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదులకు వృత్తి పన్ను మినహాయింపును

# తక్షణం అమలు చేయాలి

**- న్యాయవాదులకు ప్రత్యేక భద్రతా చట్టాన్ని అమలు చేయాలి**

**- 'అలా' అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** న్యాయవాదులకు నమ్మకమైన భరోసా, భద్రత లేకపోతోందని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల శ్రమ , కృషితో యావత్తు భారతీయ న్యాయ వ్యవస్థ నడుస్తోందన్నారు. కక్షిదారుల నుండి కోట్లాది రూపాయల ఆదాయాన్ని న్యాయ వ్యవస్థకు సమకూరుస్తూ మధ్య తరగతి జీవితాలతో గుంభనంగా బ్రతుకుతున్నది న్యాయవాదులు మాత్రమేనని అన్నారు. రాజ్యాంగానికి అతి ముఖ్య విభాగమైన న్యాయ శాఖ నేడు ముందుకు నడుస్తుందంటే అందుకు న్యాయవాదుల కృషేనన్నారు. అటువంటి న్యాయవాదులకు నేడు సరైన ఆదాయ భరోసా లేదని, న్యాయ శాఖ నడవటానికి కేంద్ర బిందువైన న్యాయవాది ఏ సొంత వ్యాపారం చేయకూడదని చట్ట నిబంధనలు సూచిస్తున్నాయన్నారు. న్యాయవాదులకు మాత్రం ప్రభుత్వం నుండి ఏ విధమైన ఆర్థిక, వ్యక్తిగత భద్రత లేకపోవటం బాధాకరమన్నారు. న్యాయవ్యవస్థ మనుగడకు మూల విరాట్టులైన న్యాయవాదులు ఏ జీతం లేని వృత్తిపరమైన నిరంతర నిరుద్యోగులుగా వున్నారని అన్నారు. న్యాయ విభాగంలో పనిచేసే వారు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా పాలన సాగించటం న్యాయవాదుల దురదృష్టం అన్నారు. ఉద్యోగులతో పాటుగా 10 ఏళ్లు పైబడిన న్యాయవాదులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంత ధీన స్థితిలో కొట్టు మిట్టాడుతున్న న్యాయవాదుల జీవితాలకు ప్రభుత్వాలు వృత్తి పన్ను విధించటం గుదిబండ వంటి చర్య కాదా అని వారు ప్రశ్నిస్తున్నారు. న్యాయవాదులు జీవితాలు దీపావళి మతాబులు వలే వెలగటానికి మాత్రమే పనికొస్తున్నాయని, మతాబులు వలే న్యాయవాదుల జీవితాలు సైతం కాలి బుగ్గి పోతున్నాయి అన్నారు. న్యాయవాదులకు సరైన సంక్షేమం లేకపోయి, భద్రత లేకపోయి, మెరుగైన జీవితాలు లేకపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ మంది న్యాయవాదుల జీవితాలు మాత్రమే ఆర్థికంగా బాగున్నాయని, ఎందరో న్యాయవాదుల జీవితాలు ఆర్థిక ఇబ్బందులతో నిత్యం సతమత మవుతున్నాయి అన్నారు. జూనియర్ న్యాయవాదుల ఆర్థిక ఇబ్బందులు మరీ వర్ణనాతీతం అన్నారు. కార్యాలయం అద్దె, లైబ్రరీ ఖర్చులు, కేసులు కొరత తదితర కారణాలు కారణంగా న్యాయవాదుల జీవితాలను వెక్కిరిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవాదుల జీవితాలకు వృత్తి పన్ను వేయటం ఎంత వరకూ న్యాయమని 'అలా' ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం న్యాయవాద వృత్తిని కాపాడుకోవటంతో పాటుగా తన క్లైయింట్ కోసం సొంత సమస్య వలే పోరాడుతూ వ్యతిరేక వర్గం వారికి విరోధిగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో న్యాయవాదు లులకు వ్యక్తిగత భద్రత, వృత్తి భద్రత లేకపోతోందన్నారు. జాతీయ స్థాయిలో ఏర్పడే అనేక ప్రజా సమస్యలు, సామాజిక సమస్యల రక్షణకు న్యాయవాదులు ప్రత్యక్షంగా ముందుంటు వారి సామాజిక బాధ్యతను సమాజ శ్రేయస్సుకు అంకితం చేస్తున్నారన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు మాత్రం ఎవరి ఆదరణ లేకపోతోందన్నారు. న్యాయవాదుల జీవితాలు రాజ్యాంగానికి కట్టు బానిసలుగా సేవలు అందిస్తున్నారన్నారు. న్యాయవాదులకు ప్రభుత్వం ఆదరణ మాత్రం లేకపోతోందని వారు తీవ్ర మనస్థాపనికి గురయ్యారు. నాయవాదులకు వృత్తి పన్ను మినహాయింపును తక్షణమే అమలు చేయాలని, ప్రత్యేక భద్రతా చట్టం యుద్ధ ప్రతిప్రా ప్రదికన అమలు చేయాలని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి రూ.500 కోట్లతో న్యాయవాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ను అమలు చేయాలని, 10 ఏళ్లు పైబడిన అనుభవం గల న్యాయవాదులు అందరికీ సముచితమైన వేతనం, పెన్షన్ భృతి అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను 'అలా' అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ కోరారు.



### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై

# సిపిఐ ఏం.ఎల్ లిబరేషన్ ఆందోళన

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 23..** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.దీనిలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో మంగళవారం ఉదయం వ్యవసాయ కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలతో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేసి ఆర్ఎస్ఎస్ కు చెందిన రాంజీ పేరును పెట్టడంపై తీవ్రంగా వ్యతిరేకించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ తుంగలో తొక్కి ఆర్ఎస్ఎస్ శక్తులతో మతతత్వ హిందూ రాజ్యంగా తయారు చేయడం జరుగుతుందన్నారు.సమాజంలో అన్ని వర్గాలు కులాలను గౌరవించాలని కేవలం హిందూతత్వం పార్టీగా కేంద్రంలో మోడీ వ్యవహరిస్తున్నారని అర్జునరావు దుయ్యబట్టారు.తక్షణం దీనిపై ప్రతి ఒక్కరూ స్పందించి ఉపాధి హామీ పథకం సంబంధించి పేరు మార్పును రద్దుచేసి,యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించి ఆ యొక్క స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీనీ గౌరవించాలని సూచించారు.

అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు ప్రతి ఒక్కరికి పని కల్పించాలని,రోజుకి 600 రూపాయలు కూలిని చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపూడి రాజు, నాగులపల్లి రమణ, నాగులపల్లి అచ్చారావు, కోరుకొండ మరిడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 23..** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరయ్యి పేదలకు అన్నదానం నిర్వహించారు వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.

# తెదేపా బలోపేతానికి కృషి చేయాలి

**- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు**



**కాజులూరు (మనసులో మాట డిసెంబరు 23..** ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు సమాజ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలక పాత్ర పోషిస్తాయనీ అటువంటి పార్టీల్లో తెలుగుదేశం పార్టీ (తెదేపా) ఒకటి అని ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, స్వాభిమానం అనే లక్ష్యాలతో ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు అన్నారు. మంగళవారం కాజులూరు మండలం కోలంకలో బొండా కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలు నూతనంగా ఎంపికైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీన జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం రాజును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పల్లంరాజు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందనీ ఈరోజు మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో తెదేపాను మరింత బలోపేతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతనీ తెలిపారు. తెదేపా స్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించి, రాజకీయాల్లో నూతన సంస్కరణలకు నాంది పలికారన్నారు. ఆ తరువాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, సంక్షేమం అనే మార్గంలో ముందుకు సాగిందనీ పేదల కోసం గృహనిర్మాణం, రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టులు, యువత కోసం ఉపాధి అవకాశాలు వంటి అనేక కార్యక్రమాలు తెదేపా పాలనలో అమలయ్యాయని తెలిపారు.

నేటి పరిస్థితుల్లో పార్టీని బలోపేతం చేయాలంటే ముందుగా గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను చైతన్యవంతులను చేయాలనీ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వానికి చేరవేయాలన్నారు యువత, మహిళలు, రైతులు, దళితులు, వెనుకబడిన వర్గాల నమ్మకాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు.

అలాగే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, అవకాశాల కల్పన అనే విలువలను తెదేపా విధానాల్లో మరింత బలంగా ప్రతిబింబింప చేయాలనీ విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించినప్పుడే సమాజం ముందుకు సాగుతుందన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఐక్యతతో పనిచేస్తూ తెదేపాను మరింత ప్రజలకు దగ్గర చేయాలనీ. క్రమశిక్షణ, నిబద్ధత, సేవా భావం అనే మూల సూత్రాలతో ముందుకు సాగితే, తెదేపా మళ్లీ రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసే శక్తిగా అవతరిస్తుందనీ అదే మన అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ నరసింహమూర్తి ,బొండా వెంకటేశ్వరరావు ,బొండా ప్రభాకర్ రావు ,గణపతి రెడ్డి, శ్రీను ,బూరెల పల్లపరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ జన్మదిన వేడుక

## - పండ్ల వర్తకులకు తోపుడు బళ్ళు అందజేసిన డాక్టర్ గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జన్మదినోత్సవాన్ని రూరల్ టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ ను డాక్టర్ గోరంట్ల కట్ చేశారు. రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్ అభ్యర్థన మేరకు బొమ్మూరు గ్రామానికి చెందిన ఇద్దరు పండ్ల వర్తకులకు తోపుడు బళ్లను అందజేశారు. ఆబోతుల అప్పారావుకి, బీశెట్టి బాబ్జీకి చెరొక తోపుడు బండిని డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యామన నారాయణ గౌడ, ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు, కామిని భాస్కర్, బీమరశెట్టి రమేష్, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, పలివెల సత్యనారాయణ, శీలం గోవింద్, పల్లి సాయి, పుక్కల రాజు, కోటిపల్లి అమ్ములు, మరడాపు రాంబాబు, ఎడాకుల వెంకటేశ్వరరావు, పొరోజు మాణిక్యాలరావు, దాసరి సాగర్, శీలం నాగరాజు, అడపా శ్రీనివాస్, మంత్రి సురేష్, సాంబారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# జార్జీపేటలో పాముకాటుకు గుర్రై పాడిగేదె మృతి

**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 23:** మండల పరిధిలోని జార్జీపేట గ్రామంలో పాముకాటుకు గుర్రై పాడిగేదె మ ృతిచెందింది. గ్రామానికి చెందిన రెడ్డి మహేశ్వరరావుకు చెందిన మూడు నెలల గరరేతో ఉన్న గేదెను రక్తపింజర పాము కాటువేసింది. స్థానిక తోటలో పామును గుర్తించిన స్థానికులు కర్రలతో కొట్టి హతమార్చారు. అప్పటికే గేదె మ ృతి చెందిందని బాధితులు తెలిపారు. గేదె పాముకాటుతోనే మ ృతి చెందినట్లు వెటర్నరీ సిబ్బంది ధ ృవీకరించినట్లు వారు తెలిపారు. సుమారు రూ.లక్షకు పైగా విలువ చేసే గేదె మ ృతిచెందడంతో మహేశ్వరరావు కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.

# వర్రే శ్రీనివాసరావుకి బర్రే కొండబాబు అభినందనలు..

## - ఈఓల అక్రమాలపై విచారణ చేయాలని విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** స్థానిక లాలా చెరువు రోడ్డులో ఉన్న శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘానికి నూతనంగా చైర్మన్ గా నియమితులైన వర్రే శ్రీనివాసరావును కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, జీవకారుణ్య సంఘం మాజీ చైర్మన్ బర్రే కొండబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వర్రే శ్రీనివాసరావుకి బర్రే కొండబాబు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ గౌతమీ జీవకారుణ్య సంఘం స్థాపించిన దాత కారుణ్యానంద స్వామిజీ ఆశయ సాధనకు క ృషిచేయాలని కోరారు. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న కుష‘రోగులు, అనాధలు, చిన్నారుల సంక్షేమానికి క ృషిచేయాలని ఆకాంక్షించారు. వర్రేతో చాలా ఏళ్ల నుంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. ఇక్కడ గతంలో పనిచేసిన ఈఓలు చాలా వరకు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని వాటిని తాను చైర్మన్ గా ఉన్న సమయంలో కొంత మేరకు బయటపెట్టానని వివరించారు. కొత్త పాలక వర్గం గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తుల పరిరక్షణతో పాటు గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికి తీసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. దాత ఎంతో కష్టపడి సంపాదించిన ఆస్తిని జీవకారుణ్య సంఘాన్ని స్థాపించి దానికి దానం చేశారని, ఆయన ఆశయాలను కాపాడటానికి నూతన పాలకవర్గం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఈఓలు లేని ఉద్యోగులను ఉన్నట్టుగా బిల్లులు పెట్టి దోచుకుని తినేశారని, భూములు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమాలపై నూతన పాలకవర్గం చర్యలు చేపట్టకపోతే ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ల ద ృష్టికి తీసుకుని వెళతానన్నారు. సరైన విధంగా స్పందించకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపట్టడానికి తాను సిద్ధమని వెల్లడించారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవాడానికి విచారణ జరిపిస్తానంటే తనవంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధమని ప్రకటించారు.

# 34 కోట్ల రూపాయలతో పిఠాపురం గ్రామీణ రోడ్ల నిర్మాణానికి అంచనాలు



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 24:** పిఠాపురం మండలానికి 34 కోట్ల రూపాయలు గ్రామీణ రోడ్ల నిర్మాణానికి మంజూరు కావడం సంతోషించదగ్గ విషయమని పార్టీలకతీతంగా నాయకులందరూ కలిసి అభివ ృద్ధిలో పాలుపంచుకోవాలని కాకినాడ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్ర అను బాబు తెలియజేశారు. పిఠాపురం మండల పరిషత్ సాధారణ సమావేశం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కన్నా బత్తుల కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. శాఖల వారిగా సమీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో స్వప్న బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. అభివ ృద్ధి పనులు శిలాఫలకంపై స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటం లేదన్నారు. శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు ఎంపీటీసీలను సర్పంచ్లను పిలవడం లేదని అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం సంబంధించిన కార్యక్రమం ఒకే చోట ప్రారంభోత్సవం చేయడంతో స్థానిక నాయకులు పేర్లు వేయడం లేదంటు ఎంపీడీవో బదులిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సమస్యల పరిష్కారానికి సమైక్య కృషి

## -డీఈఓ ని కలిసిన జిల్లా యూటీఎఫ్ నూతన కమిటీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** జిల్లాలో ఉన్న విద్యా సంస్థలలో సమస్యలు పరిష్కారానికి సమైక్యంగా క ృషి చేద్దామని డీఈఓ కె వాసుదేవరావు అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన తూర్పు గోదావరి జిల్లా యూటీఎఫ్ కార్యవర్గం డీఈఓ ను జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా డీఈఓ వాసుదేవరావు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి విద్యలో జిల్లాను అగ్రస్థానంలో నిలబడ్డానికి క ృషి చేద్దామన్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈవీఎస్ఆర్ ప్రసాద్, ఎస్ షరీఫ్, గౌరవాధ్యక్షుడు వీవీ రమణారావు, రాష్ట్ర కౌన్సిలర్ పీ జయకర్ ఈ సందర్భంగా కొన్ని సమస్యలను డీఈఓ ద ృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే పరిష్కరించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆప్షనల్ హాలిడేలు, స్థానిక సెలవులు విషయంలో ఇబ్బంది పెట్ట వద్దని వారు డీఈఓను కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. కోశాధికారి శ్రీనివాసమూర్తి, జిల్లా కార్యదర్శులు ఈ శ్రీమణి, భవాని, సీహెచ్ దయానిధి, కే రమేష్, చిలుకూరి శ్రీనివాసరావు, కే నాగభూషణం, నరేష్ ఎం శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు డీఈవో ని కలిసిన వారిలో ఉన్నారు.

# ఆదిత్య లో తొలి అంతర్జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ సదస్సు




**గండేపల్లి. (మనసులో మాట) డిసెంబర్ 23..** ఆదిత్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ అంశాలపై 1వ అంతర్జాతీయ సదస్సు ను 2026 మార్చి 13 మరియు 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ప్రో-చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు. సదస్సుకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను నేడు ఆవిష్కరించడంతో పాటూ రిజిస్ట్రేషన్లు డిసెంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి, ఈ సదస్సు ద్వారా దేశ-విదేశాల నుంచి అకడమిషియన్లు, పరిశోధకులు, నిపుణులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి తాజా పరిశోధనలు, సవాళ్లు మరియు సాంకేతిక అభివ ృద్ధిపై చర్చించనున్నారు అని కానారేన్స్ చైర్, విలాస్ అనిల్ చవాన్ (అసోసియేట్ డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్) , తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ ప్రో-చాన్సలర్) రామ శ్రీ (ప్రో వైస్ చాన్సలర్ - అకడమిక్స్ ఎ. రమేష్ (ప్రో వైస్ చాన్సలర్ - ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్) జి. సురేష్ (రిజిస్ట్రార్) పీ.వి. నాగేశ్వరరావు (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు బి.వి.ఎస్.ఎస్. ఉదయనాథ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్)లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 23:** కోనసీమ జిల్లా వ్యాప్తంగా పోలీస్లు సామాజిక మాధ్యమాల ద్వారా, అన్ని స్కూళ్ళు, కాలేజీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ద్వారా డ్రగ్స్ వినియోగం వల్ల దుష్ప్రభావాలు, స్త్రీలు, మైనర్ బాలికలపై నమోదవుతున్న కేసులు, సైబర్ నేరాలు, ప్రత్యేకముగా డిజిటల్ అరెస్ట్, హెల్మెట్ ధారణ, రోడ్డు ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రత్యేకముగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా జిల్లా పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్ స్థాయినుండి అడిషనల్ SP వరకూ అందరినీ అభినందిస్తున్నట్లు ఎంఎల్సీ బొమ్మి ఇజ్రాయేలు తెలిపారు. మంగ్లవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నెల రోజుల కాలంలో కేవలం మన జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన సంఘటనలను పరిశీలిస్తే సైబర్ నేరాలు ఎంత తీవ్రముగా పెరుగుతున్నాయో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ముమ్మిడివరం పరిధిలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మాజీ %వీజూా% ను మోసం చేసి రూ.34.60 లక్షలు దోచుకున్న ఘటన సంచలనం స ృష్టించిందన్నారు. ఉప్పలగుప్తం పరిధిలో వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో రూ.8.50 లక్షలు, మండపేట టౌన్‌లో హోటల్ బుకింగ్ సమయంలో ఓటీపీలు చెప్పడంతో రూ.80 వేల నష్టం జరిగింది. అదేవిధంగా దక్షిణాఫ్రికా ప్రయాణ లగేజీ పేరుతో రూ.1.50 లక్షలు, అమలాపురంలో క్రెడిట్ స్కోర్ పెంపు పేరుతో మరో రూ.1.50 లక్షలు పోగొట్టుకున్న ఘటనలు నమోదయ్యాయి. ఈ ఘటనలన్నింటిని గమనిస్తే, సైబర్ నేరాలు ఎంత ప్రమాదకరంగా మారాయో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ తరహా సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ విజ్ఞప్తి చేసారు. పోలీస్ లు ఇంత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజలలో సోషల్ మీడియా వినియోగంలో సరైన అవగాహన లేకపోవడంతో సైబర్ నేరగాళ్ళు, చదువుకోలేనివారితో పాటు, చదువుకున్నవారికి కూడా, లేనిపోని ఆశలు చూపించడంవల్ల, డబ్బులు తక్కువ సమయంలో సంపాదించాలనే ఆశలతో ప్రతీ చిన్న అవసరాన్ని కూడా సైబర్ నేరగాళ్లు అదునుగా చూపి ఉద్యోగం, షేర్ల బిజినెస్, యాడ్లు, క్రెడిట్ కార్డు, సోషల్ మీడియా ఎక్కౌంట్ లలో తెలియని వ్యక్తులతో స్నేహాలువంటి రూపములలో మన ఫోన్ లలో మాల్వేర్ ను డౌన్ లోడ్ చేయిస్తున్నారన్నారు. మన ఫోన్ లను వాళ్ళ ఆధీనంలోకి తీసుకొని మనతాలుకా బ్యాంక్ ఖాతా వివరాలు తెలుసుకుని, మనకు తెలియకుండానే మైండ్ డైవర్ట్ చేసి ఓటీపీ లు చెప్పించుకుని, అమౌంట్ ట్రాన్స్ఫర్ ను బ్యాంక్ ఖాతాలు, యూపీఐ ఐడీల ద్వారా మ్యూల్ ఖాతాలకు బదిలీ చేసుకోవడమే కాకుండా ఈ మధ్య డిజిటల్ అరెస్ట్ పేరుతో అత్యధికముగా సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని., టెలిగ్రామ్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వచ్చే "వర్క్ ఫ్రమ్ హోమ్", "త్వరిత ఆదాయం" లాంటి ఆఫర్లను నమ్మొద్దన్నారు. తెలియని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంక్ వివరాలు పంచుకోకుండా అప్రమత్తంగా ఉండి, యూపీఐ ఐడీలకు డబ్బులు పంపకండని బొమ్మి ఇజ్రాయిల్ తెలిపారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు సమాచారం ఇవ్వాలి లేదా %ఏఎవతీఏతీఅఎ.స్త్రశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలి అని, సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కోరారు.





# తాగునీటి కోసం మహిళల ధర్నా

**యానాం (మనసులో మాట), డిసెంబరు 23:** యానాం శివారు సావిత్రి నగర్‌లో త్రాగునీటి సమస్యపై మహిళలు బిందెలతో ఆందోళన చేపట్టారు. సావిత్రి నగర్ రహదారిలో బైఠాయించి ధర్నా చేశారు. త్రాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, నీటిలో మురుగునీరు కలిసివస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని, స్థానిక ఎమ్మెల్యే సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృషారావు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి సక్రమంగా త్రాగునీరు సరఫరా చేయించేందుకు క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# డాక్టర్ గోరంట్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీఎంపీలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 23:** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా 'ది పిఎంపి అసోసియేషన్' రాజమండ్రి శాఖ సభ్యులు మంగళవారం అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీ దేవానందం, రాజమండ్రి శాఖ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి ప్రసాద్ బాబు, సుంకర శ్రీనివాస్, అడబాల సురేష్ బాబు, బాపూజీ, రెహమాన్ సాహెబ్, సుధా ప్రసాద్, శైలజ, రాజ్యలక్ష్మి, హీరా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# 33 మంది దివ్యాంగులకు స్క్రీనింగ్ పరీక్షలు



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 23:** ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో 33 మంది దివ్యాంగులకు మంగళవారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంపీడీఓ బి.లక్ష్మణరావు ప్రారంభించారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది 33 మంది దివ్యాంగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో లిమ్స్ ఆరుగురికి, హియరింగ్ ఎయిడ్స్ 11 మందికి, క్రచస్ 1, ఎల్బో స్టిక్ 1, ట్రైసైకిల్స్ 12, వీల్ చైర్స్ 5, మొబిలిటీ స్టిక్స్ ఇద్దరికి, అప్పర్ లింమ్స్ హ్యాండ్ ఒకరికి ఎంపిక ఏసినట్లు రిలయన్స్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఇంఛార్జ్ ఎంజె గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్వీ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓలు విజెవి రమణ, ఏఓ కె.సత్యన్నారాయణ. కాకినాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యానాం లో ఘనంగా రైతు దినోత్సవం



**యానాం (మనసులో మాట), డిసెంబరు 23:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ అడ్మినిస్ట్రేటర్ అంకిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దేశానికే వెన్నుముక అన్నారు. రైతుల సంక్షేమానికి క ృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీనియర్ రైతులను ఘనంగా సత్కరించారు. వీరికి వెజిటేబుల్ మినీ కిట్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజేటి సత్యభాస్కర్ వెంకటేశ్వర, అద్దాల గోపాలకృష్ణ, ఏరువాక ఫౌండేషన్ సైంటిస్ట్ శర్మ, వ్యవసాయ శాఖ అధికారులు కోనకొండ బాబు, మొలగజ్జల ఆనందరావు, కొండమూరు భాస్కరరావు, మల్లాడి శామ్యూల్, కోన వెంకట్రావు, ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు, పొన్నాడ వెంకటేశ్వరరావు, కోన సత్తియ్య, దాసరి మంగాదేవి, చింతా రామచంద్ర రావు పాల్గొన్నారు.

# ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్ లావణ్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నాగార్జున




**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 23:** క్రిస్మస్ పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లావణ్య పబ్లిక్ స్కూల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెంతెకొస్తు క్రీస్తు సంఘం చర్చ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక క్రీస్తు ఆరాధకులు శాంతా క్లాస్ వేషధారణలతో చిన్నారులను అలరించారు. విద్యార్థులకు చాక్లెట్లను పంచారు. అనంతరం క్రీస్తు చరిత్రను లావణ్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నాగార్జున వివరించారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- బాల్య వివాహం చేస్తే పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు
- బాలికల చదువుకు స్వేఛకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ అవగాహన కార్యక్రమాలు

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 24:** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా పిఠాపురం మండలం కుమారపురం పాఠశాలలో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్, పోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, పిఠాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణశ్రీ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహ్ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కాకుండా మరియు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు.బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అని తెలియజేసారు.బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ బాలలును స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం,అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన, సహకరించిన లేదా వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య, భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు .అందులో బాగంగానే ఈరోజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ విద్యార్థులచే విద్యార్థులచే చేయించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఉమెన్ హెల్ప్ లైన్ 181, లేదా పోలీస్ డయల్ 113 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. తదుపరి పిఠాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణశ్రీ మాట్లాడుతూ పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షించడానికి భారత ప్రభుత్వం రూపొందించిన చట్టం అని తెలిపారు. ఈ చట్టం 18 సంవత్సరాలు లోపు పిల్లలందరిని లైంగిక వేధింపులు, లైంగిక దాడి మరియు లైంగిక దోపిడీ నుండి రక్షిస్తుందన్నారు. బాలలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడి, అశ్లీలత వంటి తీవ్రమైన నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. లైంగిక నేరాలను బట్టి ఈ చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయన్నారు. తీవ్ర మైన లైంగిక దాడి కేసులో దోషికి కనీసం 10 సంవత్సరాలు నుండి 20 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు మరియు జీవిత ఖైదు వరకు శిక్ష విధించవచ్చునని విద్యార్థులకు తెలియజేసారు. అంతేకాకుండా విద్యార్థులు ఆకతాయిల మాటలకు, ప్రలోభాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా ప్రేమ పేరుతో వేధించిన లేదా అసభ్యకరంగా ప్రవర్తించిన అందరికి వినిపడేలా గట్టిగ కేకలు వేయాలని అన్నారు. బహుమతులు ఇచ్చిన తీసుకోరాదని ముఖ్యంగా ఆడపిల్లలు భద్రత వారు చేతుల్లోనే ఉందని తమను తాము రక్షించుకోవలసిన బాధ్యత కూడా వారిపై ఉందని అన్నారు.సురక్షిత మైన స్పర్శ మరియు అసురక్షిత మైన స్పర్శ గురుంచి తెలియజేసారు.

అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ విద్యార్థినీ విద్యార్థులతో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వై.విజయ డేనియల్, ఏ. ఉమారాణి, స్కూల్ ఉపాధ్యాయులు ప్రసాదరావు, టి సూర్య కుమారి, బి లిల్లీ, వెలేరే అసిస్టెంట్ శ్రీను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ,మంగదేవి. ఉపాధ్యాయులు పుష్పలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా గొల్లలమామిడాడ

# హిందూ సమ్మేళనం

- కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో
- అంబరాన్నంటిన హిందూ సమ్మేళన సంభరం
- కాషాయ వర్ణంతో మెరిసి పోయిన మామిడాడ



**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 23:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ 100 సంవత్సరములు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో భారతదేశమంతటా హిందువులందరినీ ఏకం చేసి, సనాతన ధర్మ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమాల్లో భాగంగా, గొల్లల మామిడాడ వేదికగా పెద్దాడ, గంగ్రేడు, పుట్టకొండ, రాజుపాలెం, పైన గ్రామాల హిందూ బంధువులందరినీ ఏకం చేసి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లిడి శ్రీనివాసరెడ్డి అఖండ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అఖండ జ్యోతి ముందుగా బ్రాహ్మణులు వేద స్వస్తి మహిళల కోలాట న ృత్యములు భజన కీర్తనలు మంగళ వాయిద్యాలు నడుమ, ప్రతి ఒక్కరు కాషాయ కండువా ధరించి జెండాలు చేతపట్టి, జై శ్రీరామ్ అంటూ శోభాయాత్ర ఆద్యంతం భక్తులను రంజింప చేసింది. ఊరేగింపు గొల్లలమామిడాడ పురవీధుల గుండా శ్రీ కోదండ రామచంద్రమూర్తి వారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన భారీ సభ ప్రాంగణమునకు చేరుకుంది. వేలాదిమంది పురుషులు మహిళలు పిల్లలు కాషాయ ధ్వజాలు చేత పెట్టి జైశ్రీరామ్ నినాదాలతో గ్రామ వీధులు మారుమ్రోగాయి, అనంతరం గొల్లలమామిడాడ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లిడి శ్రీనివాసరెడ్డి సభాధ్యక్షుని గా, ద్వారంపూడి యువరాజా రెడ్డి వ్యాఖ్యాతగా ప్రారంభమైన సభలో ముఖ్య అతిథి పరమ పూజ శ్రీ బైలూరి యోగేష్ ప్రభు జి ముఖ్య వక్తగా శ్రీ రాజేంద్ర జి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి భరతమాత చిత్రపటానికి అంజలి ఘటించారు. ముఖ వక్త శ్రీ రాజేంద్ర జి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు రక్షించుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా హిందువులను ఐక్యం చేసి, మన ఆలయాలను మన సంస్కృతి సంప్రదాయాలను సంరక్షించుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథి శివాజీ చత్రపతి యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభుజి మాట్లాడుతూ, నేను అనేకన్నా మనము అన్న విధముగా ఐక్యంతో మీ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని నేటి యుగంలో అనవసర విషయములను గుర్తుంచు కోవడమే తప్ప కావలసిన విషయములను పట్టించుకోవటం లేదని, ప్రతి ఒక్కరూ ఆలయాలను దర్శించి మన హైందవ సంప్రదాయాన్ని అందరికీ గుర్తు చేయాలని ప్రతి ఒక్కరు వారి కుటుంబంతో పాటు, ప్రతి ఒక్కరిని కలుపుకుని సంఘటితమై హిందూ జాతిని మేల్కొలపాలని తెలియజేశారు. యోగేంద్ర ప్రభూజి ప్రసంగం ఆద్యంతం హిందూ బంధువులను ఉత్తేజితులను చేసింది వివిధ కళావ ృత్తు ల వారిని ఈ వేదికపై మల్లి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో సత్కరించారు. శ్రీమతి పి జాహ్నవి కూచిపూడి న ృత్య కళ ధామం విద్యార్థుల వివిధ న ృత్య రూపకాలు మంత్రముగ్ధులను చేశాయి, కాకినాడ గణేష్ మాస్టర్ సారథ్యంలో మ్యూజికల్ యోగ అత్యదుతేము, వైభవంగా హిందూ సమ్మేళన ప్రాంగణం జైశ్రీరామ్ నినాదాలతో మారు మరోగింది. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మరియు ముఖ్య అతిథి యోగేష్ ప్రభు జి చేతులమీదుగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లిడి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు, హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి గొల్లలమామిడాడ ఆధ్వర్యంలో త్రాగునీరు భోజనాలను ఏర్పాటు చేశారు, వేలాదిమంది హిందూ బంధువుల రాకతో గ్రామమంతా కాషాయ వర్ణంతో మెరిసిపోయింది కార్యక్రమంలో మాననియ గోదావరి సంగ్ సంచాలకులు శ్రీరామచంద్ర జి. రాజు మాననీయ కాకినాడ సంఘ చాలకులు శ్రీ విజయ ప్రకాశం జి. ఆర్ఎస్ఎస్ మహిళా విభాగ్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి భారతక్క, రాజమండ్రి ప్రముఖ న్యాయవాది శ్రీమతి పద్మావతి, ఆధ్యాత్మికవేత్త శ్రీ వేదరాజు నాన్న సాయి, వివిధ దేవస్థానముల అర్చకులు గొల్లలమామిడాడ ఉప మండలాల హిందూ బంధువులు మల్లిడి శ్రీనివాసరెడ్డి మిత్రబ ృందం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు.

# జీరాంజీతో బలహీనవర్గాలకే తీవ్రనష్టం జరుగుతుంది

- సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు




**పల్నాడు,డిసెంబర్ 23, (మనసులో మాట):** ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయవలసి ఉందన్నాని సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. నర్సరావుపేట లోని సిపిఎం కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందన్నారు. పార్లమెంట్లో చట్టం ఆమోదం కాకముందే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం నుంచి 16 లక్షల మందిని తొలగించారని, అందులో ఏపీ రాష్ట్రం నుంచి సుమారు 11 లక్షల మందిని తొలగించారన్నారు. సంఘటితంగా కలిసి ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఎం సి పి ఐ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్ బాష, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, సిఐటియు నాయకులు షిలారు, శివకుమారి, రైతు సంఘం నాయకులు రామారావు, ఏఐవైఎఫ్ నాయకులు బి రాంబాబు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కమిషన్ సభ్యులు లేవనెత్తిన సమస్యలను

# వెంటనే పరిష్కరించండి





**ఏలూరు, డిసెంబరు 23(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జాతీయ షెడ్యూల్డ్ తెగలు కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అక్టోబరు మాసం జిల్లా పర్యటనలో లేవనెత్తిన అంశాలుపై సాధించిన ప్రగతి, గిరిజన ప్రాంతాలు అభివ ృద్ధి, సంక్షేమం, ఇతర సమస్యలుపై 17 శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కె.వెట్రిసెల్వి సుదీరంగా సమీక్షించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అక్టోబరు మాసంలో జిల్లా పర్యటనలో లేవనెత్తిన అంశాలుపై నూటికి నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు. మోదెల గ్రామ గిరిజనులు మనోభావాలు అనుగుణంగా, వారి చిరకాల కోరిక ప్రకారం బుట్టాయిగూడెం మండలంలోకి మోదెల గ్రామాన్ని కలుపుటకు తీర్మాన ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. రెడ్డిగూడెం, రాజానగరం, కోటరామచంద్రపురం సెల్ ఫోన్లు సిగ్నల్స్ లేవని ఎక్కువమంది ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సెల్ టవర్స్ రిపేర్లు ఉంటే చేయించి, కొత్తగా అవసరమైన చోట సెల్ టవర్స్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. గిరిజనులు సమస్యలు పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే స్పందించాలని అన్నారు. ఐటిడిఏ పరిధిలో గిరిజనులు, గిరిజన సంఘాలు ప్రతినిధులు నుండి వచ్చిన అర్జీలను ఎ వ్ప టి క వ్ప్ప డ ం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని పరిష్కారం చూపాలన్నారు. జఠిలం అయిన సమస్యలను జిల్లా యంత్రాంగం ద ృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతామని అన్నారు. కాలయాపన, అలసత్వం వహిస్తే సమస్యలు పరిష్కారం కావని ఈ విషయంలో అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. అర్హత కలిగి, నిబంధనలు మేరకు పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాకాక గిరిజన సమస్యలు పట్ల అలసత్వం వహించే అధికారులపై తగువిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. గిరిజన ప్రాంతాలు అభివ ృద్ధి కార్యక్రమాలకు భూసేకరణలో భూమికి భూమి ఇవ్వాలని, అర్హత ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జాబు మేళాలు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని అన్నారు. అంతేగాని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పవద్దని ఉద్యోగాలు ఇచ్చే అధికారం మనకు లేదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదార్లు, డ్రైనేజీ, ప్రభుత్వభవన నిర్మాణాలు, భవనాలు రిపేర్లు, తదితర సమస్యలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి పనులను వేగవంతం చేసి పూర్తి చెయ్యాలని అన్నారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు రహదారులు మరమ్మతులు ఉంటే రిపేర్లు చెయ్యాలని, దూరంగా వెళ్ళే విద్యార్థులకు ఆటో వాహనాలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. హెల్త్ సబ్ సెంటర్లకు 108 వాహనం వెళ్ళేలా రహదారులు ఏర్పాటుపై ద ృష్టి పెట్టాలన్నారు. గిరిజన అన్ని ప్రాంతాలకు రక్షిత మంచినీటి సరఫరా పుష్కలంగా రెండు పూటలు అందేలా చూడాలని, ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత శాఖల అధికారులను బాధ్యులను చేస్తామన్నారు. సెల్ టవర్స్, సోలార్ ఏర్పాట్లకు, రిపేర్లకు, ఇతర అభివ ృద్ధి పనులకు గిరిజనులు జీవన ప్రమాణాలు మెరుగుదలకు అటవీ శాఖ అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని, విరివిగా అనుమతులు మంజూరు చెయ్యాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. గ ృహ నిర్మాణాలు, రహదారులు, తదితర నిర్మాణాలు కోసం పర్వేష్ (%ూూ=ఎజూూ%) కోటాలో ధరఖాస్తులు చేయించాలని సూచించారు. గిరిజన యువతీ, యువకులకు స్కిల్ డెవలప్మెంటు ద్వారా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, ఉద్యోగమేళాలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. గిరిజన మహిళలు అటవీ సంపద, చేతివ ృత్తులు ద్వారా చేసుకునే వస్తువులకు మంచి రవాణా సౌకర్యం, మార్కెటు సౌకర్యాలు కల్పించి గిరిజన ప్రాంతాల్లో వెలుగులు నింపటమే ఐటీడీఏ అధికారులు ప్రథమకర్తవ్యం అని, సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నా




## శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలోని

# సమస్యలకు పరిష్కారం

-ఎమ్మెల్సీ బీ గోపిమూర్తి

**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 23:** శాస్త్రీయ ద ృక్పథంతో ఆలోచిస్తేనే సమాజంలోని సమస్యలకు సరియైన పరిష్కారం లభిస్తుందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీ గోపి మూర్తి అన్నారు. జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో స్థానిక జేఎన్టీయూకే యూనివర్సిటీలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు కార్యక్రమం మంగళవారం జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బీ గోపి మూర్తి మాట్లాడుతూ శాస్త్ర-సాంకేతిక రంగాలలో సాగించిన ప్రగతి ఫలాలు సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని అన్నారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ ఏర్పాట్లు లక్ష్యంగా గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక క ృషి చేస్తున్నట్లు తెలిపారు. మూఢ విశ్వాసాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, అందరికీ విద్య, నాణ్యమైన వైద్యం కోసం జేవీవీ బహుళ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో భావితరాలకు ఉన్నతమైన, అభివ ృద్ధికర సమాజాన్ని అందించేందుకు సమాజంలో శాస్త్రీయ ద ృక్పథం పెంపొందింపజేసేందుకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు క ృషి చేస్తామని లక్ష్మణరావు వివరించారు. జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేసేందుకు, సైన్స్ పట్ల- ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు, విద్యార్థులలో దాగివున్న స ృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి ఏటా పాఠశాల, మండల,జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో ఈ ఏడాది నాలుగు లక్షల అరవై వేల మంది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని, సైన్స్ పట్ల రోజు రోజుకూ విద్యార్థులకు పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనమని సురేష్ అన్నారు. విద్యార్థులలో ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు యురేకా సైన్స్ ప్రయోగాల పోటీలు వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పీ రమేష్ మాట్లాడుతూ పెద్దలు మూఢనమ్మకాలను దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు హేతుబద్ధమైన ఆలోచన కలిగి ఉంటేనే భావితరాలకు మంచి సమాజాన్ని అందించగలుగుతామని అన్నారు. సత్యా స్కాన్ డైరెక్టర్ డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ పెద్దలు ఆల్కహాల్ తాగే అలవాటున్న కుటుంబాల్లో పిల్లలు ఆల్కహాల్ కు బానిసలుగా మారతారని, పిల్లల భవిష్యత్తు ద ృష్ట్యా మత్తు పదార్థాలకు పెద్దలు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్-కాకినాడ సీ పోర్ట్ ఎం మురళీధర్, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వంశీక ృష?, రాష్ట్ర చెకుముకి కన్వీనర్ కేఎంఎంఆర్ ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, జేవీవీ రాష్ట్ర నాయకులు జీఎస్ హెచ్ పీ వర్మ, జీ మురళీధర్, కే త్రిమూర్తులు రెడ్డి, కే శ్రీనివాస్, జీ నిర్మల, జెవివి జిల్లా నాయకులు వీ శ్రీ రామారావు, వీ సత్యనారాయణ రెడ్డి, మేకా సుబ్బారావు, దాడి పద్మనాభం, పద్మావతి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి చెకుముకిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు వీరే!..**

కాకినాడలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు హాజరయ్యారని, విద్యార్థులకు ప్రయోగాల రౌండ్, క్విజ్,విజువల్ రౌండ్,రాత పరీక్ష నిర్వహించినట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ ప్రకటించారు. ఈ సంబరాలలో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలువగా, శ్రీ నరసింహ గవర్నమెంట్ హై స్కూల్ (గుంటూరు) ద్వితీయ, జెడ్ పీ హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ బుదిరెడ్డిపల్లి (శ్రీ సత్య సాయి జిల్లా) త ృతీయ స్థానంలో నిలిచాయి. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ది ఎతేనా స్కూల్ (కర్నూలు) ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (వైయస్సార్ కడప) ద్వితీయ, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (గంగరాజు నగర్, కాకినాడ) త ృతీయ స్థానాలు సాధించాయి. రాష్ట్ర స్థాయిలో ప్రథమ , ద్వితీయ త ృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు,అభినందన సర్టిఫికెట్లను అందజేశారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి చెకుముకి లో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులందరికీ, పాఠశాలలకు సర్టిఫికెట్లు, మెమొంటోలను ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీ గోపిమూర్తి, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, డిఇఓ పీ రమేశ్ తదితరుల చేతుల మీదుగా అందజేశారు.

## వినియోగదారుల హక్కులు పై

# అవగాహన కలిగి ఉండాలి



**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 24:** వినియోగదారులు తమకు గల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సుభాషిని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి ఏ కె ఈశ్వర్ బాబు, గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు పాల్గొని విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఎందుకంటే ఇదే రోజున 1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని, ఇది వినియోగదారుల హక్కుల పరిరక్షణకు చారిత్రాత్మక మైలురాయి అని, ఈ సందరరేగా వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కాసం ఫ్యాషన్ షో రూమ్ ను ప్రారంభించిన అనసూయ

**పలమనేరు డిసెంబర్ 23 (మనసులో మాట):** పలమనేరు పట్టణం మదనపల్లె రోడ్డులో మొట్టమొదటిసారిగా నూతనంగా కాసం ఫ్యాషన్ షో రూమ్ ను మంగళవారం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం సినిమా యాంకర్ అనసూయ కాసం ఫ్యాషన్ షో రూమ్ ను సందర్శించారు. ఆమెను చూడడానికి పట్టణంలోని ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు చాలామంది కాసం ఫ్యాషన్ షో రూమ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. షో రూమ్ లో అతి తక్కువ ధరకు అన్ని రకాల దుస్తులు లభించడం జరుగుతుంది. అదేవిధంగా కాసం ఫ్యాషన్ షో రూమ్ వద్ద ఆమె అభిమానులు సందడి చేయడం జరిగింది. కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో అందరిని ఆకట్టుకోవడం జరిగిందన్నారు. గత వారం రోజులుగా పలమనేరు పట్టణంలో అత్యంత విశాలమైన షోరూం ఇది ఒక్కటే కానీ వాళ్ల ఫ్రాన్సిస్ షోరూమ్ లు ఇంకనూ పట్టణాల్లో కూడా ఉన్నాయి.ఈ షో రూమ్ నందు మహిళలకు, పురుషులకు, చిన్నపిల్లలకు బట్టలు సరసమైన ధరలకు లభించును.



## క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తా

### ఎమ్మెల్యేలచే శభాష్ అనిపించుకుంటా

ఎమ్మెల్యేను కలసిన జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి

పలమనేరు డిసెంబర్ 23 ( మనసులో మాట):క్రమశిక్షణ అంకితభావంతో పార్టీ కోసం పని చేస్తానని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మొట్ట మొదటి సారి స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్య కార్యకర్తకు తగిన గుర్తింపును ఇచ్చే పార్టీ తెలుగుదేశమని అందుకు తనకు జిల్లా పదవి దక్కడమే నిదర్శనమన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్టబెట్టిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనకు సహకరించిన జిల్లాలోని ఎమ్మెల్యేలందరి చేత శభాష్ అనిపించుకొనేలా పని చేసి పార్టీ పటిష్టతకు పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గణేష్, ఏలూమలై, బాల్ రెడ్డి, లక్ష్మిపతి, మహేష్, గోపాల్, పీ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూరులో కరెంటోళ్ల జనాబాట



**పెనుమూరు, డిసెంబర్ 23 (మనసులో మాట):** ఏపీఎస్పిడిసిఎల్ నూతనం గా ప్రవేశపెట్టిన కరెంటోళ్ల జనాభాటా కార్యక్రమం మంగళవారం పెనుమూరు మండలం లో ప్రారంభం అయింది. మండలం లోని సామిరెడ్డిపల్లి పంచాయతి ప్రతి గ్రామం లోని విద్యుత్ సమస్యల మీద గ్రామస్తులతో జీడీ నెల్లూరు ఏ డి ఈ శేషాద్రి రెడ్డి, పెనుమూరు ఏ ఈ తులసీ ప్రసాద్ మాట్లాడారు. మండలం లోని సిబ్బందితో పంచాయతీ పరిధిలోని ప్రతి పోలు, ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ లైన్లు పరిశీలించి సమస్య లు గుర్తించారు. స్థానికం గా పరిష్కారం ఐయ్యే వాటిని పరిష్కారం చేస్తున్నామని, వీలు కాని వాటిని ఉన్నతధికారులకు ప్రతిపాదనలు నివేదిస్తున్నట్లు ఏ ఈ తులసీ ప్రసాద్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మండలం పూజలు..

### – గురు స్వామి విజయకుమార్

**ధర్మవరం డిసెంబర్ 23 (మనసులో మాట)** పట్టణంలోని కేశవ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 27వ తేదీ శనివారం మండలం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గురుస్వామి విజయకుమార్ ,ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి జయప్రకాష్ తెలిపారు. వారు మాట్లాడుతూ 27వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు గురుస్వామి ఆధ్వర్యంలో ఈ మండల పూజ నిర్వహించబడునని తెలిపారు. పదు నెట్టెం పడిపూజ అనంతరం స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున అయ్యప్ప స్వామి భక్తాదులు, ప్రజలు, కుటుంబ సమేతంగా విచ్చేసి పూజలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

### ఎస్కేయు అంతర్ కళాశాలల హాకీ విజేతగా

# కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### - ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



**ధర్మవరం డిసెంబర్ 23 (మనసులో మాట)..** ఎస్కే యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల గ్రూప్-సి ఈ నెల 21 తేదీ న ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన క్రీడపోటీలలో కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమీఫైనల్స్ లో మంగళకర డిగ్రీ కళాశాల జట్టుతో తలపడి 5–0 ఓడించి ఫైనల్ లో ఆర్ట్స్ కళాశాలతో జరిగిన మ్యాచ్ లో అర్ట్స్ ఏకపక్షంగా కళాశాలను ఓడించి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులను కెప్టెన్ డి.లోకేశ్, ఏ. బాల ఓబిలేసు, వై. పవన్ కే.ధనుష్ యస్. ఓంశేఖర్, టి. పోతిరెడ్డి, బి. విశ్వనాథ్., జి. ఆనంద్ జి.శ్రవణ్ కుమార్ బి. హరి ప్రకాష్ నారాయణ , జి.మణిదీప్, కే. మహేష్, బి. లక్ష్మన్న, యం. రవీంద్ర, యస్. రఘు,యస్. యశ్వంత్ ప్రథమస్థానంలో నిలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డా. కే ప్రభాకర్ రెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ బి. ఆనంద్, డా. బి గోపాల్ నాయక్, డా. యస్ చిట్టెమ్మ,ఏ. కిరణ్ కుమార్, యస్ పావని యం. భువనేశ్వరి,యం. పుష్పవతి ,జి. మీనా, టి. సరస్వతి, జి ధనుంజయ తదితర ఆధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది జట్టును అభినందించారు.

# స్థిరమైన ప్రభుత్వ ఏర్పాటుతోనే సమస్యలన్నీ పరిష్కారం

### మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి - అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు డిసెంబర్ 23 ( మనసులో మాట) :**చంద్రబాబు హయాంలోనే అంగన్వాడి వ్యవస్థ అభివృద్ధి చెందడమే గాక వర్కర్లు, హెల్పర్లకు న్యాయం జరిగిందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అంగన్వాడి వ్యవస్థకు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ పలువురు సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....పిల్లల పట్ల అంగన్వాడి టీచర్లపై తల్లిదండ్రులకు మించిన బాధ్యత ఉంటుందన్నారు. చిన్నారుల పట్ల మంచి క్రమశిక్షణతో పాటు అలవాట్లను నేర్పించి మంచి సమాజ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఇక గ్రామాలలో తలెత్తే సమస్యలను ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ తెలియజేయడం కూడా మీదే బాధ్యత అన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. ఇక అంగన్వాడీల సమస్యల పూర్తి పరిష్కారానికి సీఎం చంద్రబాబు కృషి చేయాలనుకున్నాగత ప్రభుత్వ విధ్వంసకర పాలనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్నారు.కాబట్టి మరో 15 ఏళ్లు స్థిరమైన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే తప్పకుండా ఇతర రాష్ట్రాలకు మించి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి అన్ని రంగాలకు మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని అప్పుడే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలను అడ్డుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని సుమారు 483 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ట్యాబ్ ఫోన్లో ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, పలమనేరు, బైరెడ్డిపల్లి సిడిపిఓలు ఉమారాణి, అరుణ శ్రీ, సూపర్వైజర్లు మాధవి లత, నజ్మా లతా కల్పన,సునీత, గీతమ్మ,రమాదేవి, మాధవి,స్వర్ణ శ్రీ, తెలుగుదేశం పార్టీ నాయకులు రంగనాథ్, కిషోర్ గౌడ్, రాంబాబు, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, ఆనంద్, ఆర్ బి సి కుట్టి, గిరి, కాజా, నాగరాజ్, రూపేష్, కిరణ్, బి ఆర్ సి కుమార్, భాస్కర్ యాదవ్, సుధాకర్, మురళి, మురళీకృష్ణ, శ్రీధర్, శ్రీనివాసులు, మెప్మా సీఎం ఎం బాబా, లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైకిల్ పోలో గేముకు ఎంపికైన యశోద పాఠశాల విద్యార్థులు




**ధర్మవరం డిసెంబర్ 23 (మనసులో మాట)** ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు బీహార్లో జరుగుతున్న జాతీయ సైకిల్ పోలో గేమ్ కు శ్రీ సత్య సాయి జిల్లా యశోద పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ టీమ్ కు ఎంపిక కావడం జరిగిందని యశోద స్కూల్ డైరెక్టర్ ఎం పృథ్వి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ సైకిల్ పోలో గేమ్ కు ఎంపికైన విద్యార్థులు లలో అశోక్ ,శ్రీనివాస్, శివ, సురేష్ ,అభిలాష్ ఉన్నారని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి రేవంత్ యశోద పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ఈ విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు దేశానికి వెన్నెముక - పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి



**ధర్మవరం డిసెంబర్ 23 (మనసులో మాట)** రైతు దేశానికి వెన్నెముక అని రీషి పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పొలానికి వెళ్లి సాగు పనుల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నేల దున్నడం, విత్తనాలు నాటడం వంటి వ్యవసాయ పనులు చేసి రైతుల కష్టాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. రైతుల శ్రమ వల్లే సమాజం నిలబడుతోందని, రైతులను గౌరవించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సిపిఓ రవీంద్ర మాట్లాడుతూ రైతులు దేశానికి ఆధారస్తంభాలని, విద్యార్థులు చిన్ననాటి నుంచే వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. రైతుల శ్రమను గుర్తించి, వారి సేవలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏ ఓ రంగా రెడ్డి , విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేటి నుండి పట్టణమునకు నీటి సరఫరా - మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ



**ధర్మవరం డిసెంబర్ 23 (మనసులో మాట)** ఈనెల 24వ తేదీ బుధవారం నుండి పట్టణంలో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణానికి అవసరమైన త్రాగునీటిని పార్లపల్లి డ్యాం నుండి తంబాపురం వరకు, తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద ఉన్న ఫిల్ట రేషన్ ప్లాంట్ కు పెద్ద మోటర్ల ద్వారా గతంలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తంబాపురం వాటర్ వెస్ట్ వద్ద ఉన్న ఎంఎస్ మ్యానిఫోల్డ్ చాలా సంవత్సరాలు కావడం వల్ల అవి బాగా దెబ్బతిని నీరు వృధాగా పోతుండేవని తెలిపారు. అందుకే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యానుఫూల్డ్ తయారు చేసి మంగళవారం పూర్తి చేయడమైనది తెలిపారు. అందుకే ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు అనగా మూడు రోజులపాటు పట్టణములో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మరమ్మత్తులు, బిగింపులు పూర్తి అయినందున బుధవారము నుండి పట్టణములో నీటి సరఫరాను సరఫరా చేస్తామని వారు స్పష్టం చేశారు.

# బుల్లసముద్రంలో ఘనంగా మారెమ్మ జాతర మహోత్సవం

### ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప



**మడకశిర, డిసెంబర్ 23 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో మారెమ్మ జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా దాసగానపల్లి కుల్లాయప్ప తన మిత్ర బృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జాతర కార్యక్రమాల్లో పాల్గొని భక్తుల ఆదరణ పొందారు. జాతరలో పాల్గొన్న దాసగానపల్లి కుల్లాయప్పను దళిత నాయకులు నరసింహులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన బుల్లసముద్రం ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మారెమ్మ జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో గ్రామం మొత్తం భక్తి మయ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప, ఎస్సీ జన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుల్లాయప్ప, దళిత నాయకులు హనుమంత్, నరసింహులు, మహిళా నాయకురాలు అంజలి, తదితరులు పాల్గొన్నారు



### ద్విచక్ర వాహనదారులకు

# హెల్మెట్ ధారణ తప్పనిసరి

### - ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు డిసెంబర్ 23( మనసులో మాట) :వాహనాలను నడిపే సమయంలో యువత కుటుంబ పరిస్థితులను ఆలోచించి డ్రైవింగ్ చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు అర్బన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ తప్పనిసరి అనే కార్యక్రమంపై మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. పోలీస్, రవాణా శాఖలు ప్రమాదాల నివారణకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రజలలో అవగాహన లేకపోతే ప్రమాదాలను నివారించలేమన్నారు. ముఖ్యంగా యువత వాహనాలను నడిపే సమయంలో రహదారి నియమాలను పాటించడంతో పాటు సురక్షితమైన ప్రయాణానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించి గమ్యస్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు యువతకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీని పచ్చ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్, పలమనేరు,గంగవరం సిఐలు మోహన్ రెడ్డి, ప్రసాద్, ఎస్సైలు లోకేష్ రెడ్డి, స్వర్ణ తేజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్టి, కాజా, గిరి, నాగరాజ్, శ్రీధర్, పిఆర్సి కుమార్, మురళి, సుధాకర్, భాస్కర్ యాదవ్, తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యేచే బట్టల పంపిణి



**పలమనేరు డిసెంబర్ 23( మనసులో మాట):** పలమనేరులో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ పండుగ ప్రాసస్త్యాన్ని పాస్టర్ జైపాల్ వివరించగా చిన్నారులు పాటలు పాడి అలరించారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మానవసేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని అందరూ పాటించాలని, ఏసుప్రభువు చూపిన మార్గంలో అందరూ నడిచి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. చివరగా మున్సిపల్ కార్మికులు సిబ్బందికి ఎమ్మెల్యే పండుగ సందర్భంగా బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి, టిడిపి నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరిబాబు, నాగరాజ్,ఖాజాపీర్,మదన్, బిఆర్సి కుమార్, రూపేష్, సుధాకర్, శ్రీనివాసులు, చిన్నీ, నదీమ్, భాస్కర్ యాదవ్, మురళి, విజయ్, జగ్గా, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు ఉపాధ్యాయ నూతన కార్యవర్గం



**పలమనేరు డిసెంబర్ 23( మనసులో మాట):** గంగవరం మండల ఎం ఆర్ సి నందు గంగవరం ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ1 వేణుగోపాల రెడ్డిని, ఎంఈఓ2 శ్రీనివాసులుని కలవడం జరిగింది. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడంజరిగింది. 2025 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ ను తెరవడం గురించి, అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలలోని సమస్యలను తెలియజేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు అధికారులు 1 మరియు 2 సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్షులు జి.ఎస్ రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కే.సుదర్శన చారి, ఆర్థికకార్యదర్శిఏసురత్నం ,గౌరవాధ్యక్షులు విజయ్ కుమార్ ,రాష్ట్ర కౌన్సిలర్ బాలకృష్ణ, జిల్లా కౌన్సిలర్లు కుబేర నాయుడు, రాజాచారి, ప్రధానోపాధ్యాయులు ఎస్ టి యు సీనియర్ నాయకులు నాగరాజు, వెంకటరామయ్య,దాము ,రమేష్ నాయక్, అరుణేశ్వరయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# 22మంది మావోల లొంగుబాటు



**భద్రాచలం, డిసెంబర్23:** ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతం (ఏఓబీ)లో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు ఒడిశా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వరుస ఆపరేషన్లు, భద్రతా బలగాల ఒత్తిడి నేపథ్యంలో ఈ లొంగుబాటుకు ప్రాధాన్యత సంతరించుకుంది. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు సహా మొత్తం 15 మంది కీలక మావోయిస్టు సభ్యులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు ఆయుధాలు, పేలుడు సామగ్రిని కూడా పోలీసులకు అప్పగించారు. ఇందులో ఒక ఏకే-47 రైఫిల్, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల సమాచారం ప్రకారం.. లొంగిపోయిన ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2 కోట్ల 18 లక్షల 25 వేల రివార్డు ఉంది. ఈ లొంగుబాటుతో ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీగా దెబ్బ తగిలిందని అధికారులు పేర్కొన్నారు.

# 5 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

- యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి
- రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు
- త్వరలో అన్ని జిల్లాల్లో అమలుకు సన్నాహాలు



**హైదరాబాద్, డిసెంబర్ 23(మనసులో మాట):** వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిం దని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియా ను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# ముందుకెళ్తున్నాం

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్, డిసెంబర్ 23 (మనసులో మాట):** ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

## సర్పంచ్ కారు కిందపడి బాలిక మృతి

## ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

**వికారాబాద్, డిసెంబర్ 23:** వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళ్తే.. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం పూర్తి కావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పర్మిషన్ లేకున్నా డీజేతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. బాలిక మృతితో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ర్యాలీలో సర్పంచ్ కారు కింద పడటంతోనే తన కూతురు మరణించిందని బాలిక తండ్రి, గ్రామస్తులు ఆరోపించారు. కానీ బాలిక కారు కింద పడలేదని సర్పంచ్ భర్త పెంటయ్య వాదించారు. దీంతో ఆస్పత్రి ముందు బాధిత కుటుంబసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.



పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడకు వచ్చిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

## వరదలు, పారిశ్రామిక ప్రమాదాల నివారణపై దృష్టి

## సమన్వయంతో ముందుకు సాగిన వివిధ శాఖలు



**హైదరాబాద్, డిసెంబర్ 23 :** ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సహకారంతో, వరదలు, పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన అంశాలపై 22 డిసెంబర్ న తొలిసారిగా రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించింది. ఇటీవలి సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ,వివరణలేని వాతావరణ మార్పులు చోటుచేసుకుంటూ, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అకస్మా త్తుగా భారీ వర్షాలు ,ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. అదేవిధంగా, ఇటీవల కాలంలో రాష్ట్రం కొన్ని ప్రధాన పారిశ్రామిక ప్రమాదాలకు కూడా సాక్ష్యంగా నిలిచింది. వరదలకు గురయ్యే ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 12 జిల్లాల్లో ఖమ్మం, వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి మరియు హనుమకొండలో నిర్వహించారు. ప్రధాన పారిశ్రామిక ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 5 జిల్లాల్లో సంగారెడ్డి, మెడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ అలాగే హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌ల ప్రధాన లక్ష్యాలు రాష్ట్రం, జిల్లాలు మరియు వివిధ శాఖల సన్నద్ధతను పరీక్షించి మరింత బలోపేతం చేయడం, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్స్‌ను కార్యరూపంలోకి తేవడం, శాఖల మధ్య సమన్వయం మరియు అత్యవసర మద్దతు విధుల ప్రభావాన్ని అంచనా వేయడం, అలాగే జిల్లా కలెక్టర్లు, ఇతర ఏజెన్సీల పాత్రలపై స్పష్టత కల్పించడం జరిగింది. మాక్ ఎక్సర్‌సైజ్‌లు వరద ప్రమాద హెచ్చరిక సంకేతాలు అత్యవసర విధానాలపై మెరుగైన అవగాహనను కల్పించాయి. ముందస్తు హెచ్చరిక,సమాచార వ్యవస్థల ప్రభావాన్ని పరీక్షించి లోపాలను గుర్తించారు. శాఖలు,స్పందన బృందాల పాత్రలు, బాధ్యతలు మరింత స్పష్టంగా అవగాహనకు వచ్చి సమన్వయం మెరుగుపడింది. సకాలంలో ప్రజలను తరలించడం, సురక్షిత తరలింపు మార్గాలు, ఆశ్రయాలను గుర్తించడం ఎంత ముఖ్యమో ఈ వ్యాయామాలు హైలైట్ చేశాయి. అత్యవసర స్పందన బృందాలు, పరికరాలు, రక్షణ వనరుల సన్నద్ధతను అంచనా వేశారు. శాఖల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని, వరదల సమయంలో ప్రజల అవగాహన మరియు సహకారం ఎంత ముఖ్యమో స్పష్టం అయింది. మానవ వనరులు, పరికరాలు మరియు లాజిస్టిక్స్‌లో ఉన్న లోపాలను గుర్తించి, మెరుగుదల ప్రణాళికలకు దోహదపడింది. సన్నద్ధత కొనసాగించడానికి క్రమం తప్పని శిక్షణలు మరియు మాక్ డ్రిల్లుల అవసరాన్ని పునరుద్ఘాటించింది. వాస్తవ వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్పందన బృందాలు మరియు సంబంధిత వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పారిశ్రామిక ప్రమాదాల మాక్ ఎక్సర్‌సైజ్‌ల నుంచి కూడా అనేక పాఠాలు నేర్చుకున్నారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాలు మరియు రసాయన ఘటనల సమయంలో సమీప పరిశ్రమల మధ్య పరస్పర సహాయం అవసరం, మానవ వనరులు, పరికరాలు మరియు నైపుణ్యాలను పంచుకోవడం ద్వారా స్పందన సమయాన్ని, నష్టాలను తగ్గించవచ్చని గుర్తించారు. అగ్నిమాపక శాఖ, పోలీస్ మరియు వైద్య సేవల వంటి బాహ్య ఏజెన్సీలతో మెరుగైన సమన్వయం అవసరమని హైలైట్ చేశారు. శిక్షణ, మానవ వనరులు మరియు అత్యవసర వనరుల్లో ఉన్న లోపాలను గుర్తించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లు తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మన్ పర్యవేక్షణలో, లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మార్గదర్శకత్వంలో, వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, వాలంటీర్లు ,ఇతర ఏజెన్సీలు పాల్గొన్నాయి.

# కేసీఆర్ ధోరణి మార్చుకో

- తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు
- అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఘాటుగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం, డిసెంబర్ 23:** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు




# రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్ అరెస్ట్

**రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు**

**హైదరాబాద్, డిసెంబర్ 23:** రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# మాట తూలిన నటుడు శివాజీ

**విమర్శలు రావడంతో క్షమాపణలు**



**హైదరాబాద్, డిసెంబర్ 23:** స్త్రీల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం చెలరేగడంతో క్షమాపణలు చెప్పారు. మంచి మాటలు చెప్పే ఉద్దేశంలో రెండు అసభ్య పదాలు దొర్లాయని, వాటి వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లోనే ఉంటుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదిక వీడియో విడుదల చేశారు. ఇటీవల పలువురు హీరోయిన్స్ ఇబ్బంది పడిన సందర్భాన్ని ఉద్దేశిస్తూ 'దండోరా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడాను. నాలుగు మంచి మాటలు చెబుతూనే రెండు అసభ్య పదాలను ఉపయోగించా. వాటి వల్ల ఎవరికైనా మనోభావాలు దెబ్బ తింటాయి. నేను మాట్లాడింది అమ్మాయిలందరినీ ఉద్దేశించి కాదు. 'బయటకు వెళ్లినప్పుడు మంచి దుస్తులు వేసుకుని ఉంటే మీకు ఈ ఇబ్బంది ఉండేది కాదేమోనమ్మా' అనే ఉద్దేశం తప్ప, ఎవరినీ అవమాన పరచాలని కాదు. ఏదైనా రెండు అసభ్య పదాలు దొర్లాయి. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. స్త్రీ అంటే శక్తి. నేను అమ్మవారిగా భావిస్తా. ప్రస్తుత సమాజంలో మహిళను తక్కువగా చూస్తున్నారు. అటువంటి అవకాశం ఇవ్వవద్దని చెప్పే ఉద్దేశంతో ఊరి భాష మాట్లాడా. ఆ పదాలు దొర్లకుండా ఉంటే బాగుండేది. ఒకటి మాత్రం చెబుతున్నా, మంచి చెప్పాలనే ఉద్దేశం తప్ప, ఇందులో ఎవరినీ అవమానపరచాలని, కించపరచాలని ఉద్దేశం నాకు లేదు. ఇండస్ట్రీలో మహిళల మనోభావాలు దెబ్బతిని ఉంటే మీ అందరికీ మరోసారి క్షమాపణలు అంటూ ఎక్స్‌వేదికగా నటుడు శివాజీ తెలిపారు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

- నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం
- ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం
- కృష్ణా నదీ జలాలపై మంత్రులకు జీరో నాలెడ్జ్
- నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో కేటీఆర్



**నల్లగొండ, డిసెంబర్ 23:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని కేటీఆర్ మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామిలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

**కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన**

తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మెుత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.

# కేసీఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

- అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు.. సమీక్షలు
- సీఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్ 23:** కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# గడువులోనే మేడారం పనులు

- 200 ఏండ్లు నిలిచే శాశ్వత నిర్మాణాలు
- జనవరి 5లోపు కీలక పనుల పూర్తి లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం



**తద్వాయి, డిసెంబర్ 23 :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మేడారం మహాజాతరను పురస్కరించుకొని చేపట్టిన అభివృద్ధి పనులన్నీ అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని, తాత్కాలిక పనులు కాకుండా రెండు వందల సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఉండే శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మేడారం జాతర సందర్భంగా మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు సమ్మక్కఉసారలమ్మలను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. మంగళవారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా, అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సమ్మక్కఉసారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు, శిలా శిల్పాల తయారీ, క్యూలైన్ నిర్మాణం, గోవిందరాజుఉపగిడిద్దరాజుల గద్దెల పనులు, ఆలయ నేల పనులు, ప్రహరీ స్తంభాల నిర్మాణం, చిలుకలగుట్ట రహదారి, జంపన్నవాగు, కన్నెపల్లి, బస్సు నిలయం పరిసరాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, గుత్తేదారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమ్మక్కఉసారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు, సివిల్ పనులు, గద్దెల చుట్టూ రక్షణ ఏర్పాట్లు, బయటి వైపు రహదారుల నిర్మాణాన్ని డిసెంబర్ 31లోపు, మిగిలిన పనులను జనవరి 5లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన ద్వారం పనులు కూడా అదే గడువులోపు పూర్తిచేయాలని సూచించారు. మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ పనులు చేపట్టామని, సంప్రదాయాలకు విరుద్ధంగా ఏ పని చేయడం లేదని స్పష్టం చేశారు. రాబోయే తరాలకు అమ్మవార్ల చరిత్ర తెలియాలనే ఉద్దేశంతో శిల్పాలను రూపొందిస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్ మాట్లాడుతూ, మేడారం మహాజాతరపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. మేడారం మహాజాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అధికారులు తెలిపారు.



# సైబరాబాద్‌లో గణనీయంగా తగ్గిన సైబర్ నేరాలు

- సీపీ అవినాష్ మహంతి
- 2025 వార్షిక నేర నివేదిక విడుదల
- డ్రగ్స్, ట్రాఫిక్‌పై ఉక్కుపాదం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది సైబర్ నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. మంగళవారం ఆయన కమిషనరేట్ కార్యాలయంలో '2025 వార్షిక నేర నివేదిక'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజల్లో సైబర్ నేరాలపై పెరిగిన అవగాహన వల్లే నేరాల రేటు తగ్గిందని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఓవరాల్ క్రైమ్ రేట్‌లో పెద్దగా మార్పు లేదని, మొత్తం 37,243 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. అయితే సైబర్ క్రైమ్ మాత్రం 35 నుంచి 40 శాతం మేర తగ్గిందని, బాధితులు కోల్పోయిన డబ్బు విలువ గతంలో రూ.793 కోట్లు ఉండగా, ఈ ఏడాది అది రూ.440 కోట్లకు తగ్గిందని వివరించారు. ముఖ్యంగా 117 డిజిటల్ అరెస్ట్ కేసుల్లో బాధితులకు రూ.96.76 లక్షలను తిరిగి ఇప్పించగలిగామని చెప్పారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై పోలీసులు ఉక్కుపాదం మోపారని సీపీ తెలిపారు. ఈ ఏడాది 575 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి, 1,228 మందిని అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుంచి రూ.16.85 కోట్ల విలువైన 1,524 కిలోల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ విభాగంలోనూ కఠిన చర్యలు తీసుకున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు (15,706) తగ్గాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.239 కోట్ల విలువైన చలాన్లు విధించామని చెప్పారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లపై దృష్టి సారించామని, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్' విధానాన్ని, ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ముమ్మరంగా పనిచేశాయని, 3,315 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 2,298 మంది పిల్లలను రెస్క్యూ చేశామని సీపీ వివరించారు. అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిస్తూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడి ల్యాండ్ వివాదం కేసులో గానీ, గాచ్చిబౌలి సీఐ బదిలీలో గానీ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. సీఐపై ఆరోపణలు వచ్చినందున విచారణ జరిపి చర్యలు తీసుకున్నామన్నారు. సైబరాబాద్ పరిధిలో భూముల విలువ అధికంగా ఉండటంతో సివిల్ వివాదాలు సహజమని, శాంతిభద్రతల సమస్య తలెత్తితే తప్ప పోలీసులు 99 శాతం సివిల్ మ్యాటర్లలో జోక్యం చేసుకోరని అవినాష్ మహంతి తేల్చిచెప్పారు.





## మీరు ఆరోగ్యంగా ఉంటేనే.. ఊరు ఆరోగ్యంగా ఉంటుంది

5వ వార్డు సభ్యుడు సాంగెం కళ్యాణ్ - గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం



**గొల్లపెల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5వ వార్డు సభ్యుడిగా విజయం సాధించిన సాంగెం కళ్యాణ్ తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన తన నివాసంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా పిలిపించుకుని శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంగెం కళ్యాణ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే, ఊరు మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, వాడవాడలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఎండనక, వాననక నిత్యం గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో మీరు చేస్తున్న సేవ ఎంతో గొప్పదని, వెలకట్టలేనిదని ప్రశంసించారు. పదవి చేపట్టిన శుభతరుణంలో కష్టజీవులైన కార్మికులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

జనవరి 21 వరకు దరఖాస్తుల స్వీకరణ

ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష - జిల్లా సమన్వయాధికారి జి. కల్పన

**సంగారెడ్డి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సాంఘిక, బీసీ, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సీట్ల భర్తీకి సామూహిక ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి జి. కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు జనవరి 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురుకులాల్లో ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫామ్స్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని కల్పన తెలిపారు. అంతేకాకుండా, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో బాలుర కోసం హత్నూర, సింగూర్, న్యాల్కల్, నల్లవాగు, నారాయణఖేడ్ గురుకులాలు ఉండగా.. బాలికల కోసం చిట్కుల్, ఇస్నాపూర్, రంజోల్, రాయికోడ్, ఆందోల్ గురుకుల పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అర్హులైన విద్యార్థులు దగ్గరలోని మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి, వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమన్వయాధికారి కల్పన విజ్ఞప్తి చేశారు.







# ఉడకని అన్నం.. నీళ్ల సాంబార్

- విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు
- సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఏఐఎస్ఎఫ్ ధ్వజం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉడకని అన్నం, నీళ్ల సాంబారు వడ్డిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్‌బాల్ ఆడుతోందని ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు టీ. నితీష్, కార్యదర్శి జె. ధర్మతేజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ పరిధిలోని చందానాయక్ తండాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత అత్యంత అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పౌష్టికాహారం అందించాల్సింది పోయి.. ఉడకని అన్నం, నీళ్లలాంటి సాంబారు వడ్డిస్తోందని మండిపడ్డారు. భోజనం బాగాలేకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచే బాక్సులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని, ఇదంతా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు కూడా దారుణంగా ఉన్నాయని, వాష్‌రూమ్స్ కంపు కొడుతున్నాయని, కనీసం నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవిద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారని, దీనివల్ల విద్యాబోధన కుంటుపడుతోందని వారు తెలిపారు.



## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

ఆదర్శ రైతులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు



**రాయికల్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

రాయికల్ పట్టణంలోని శివాజీ చౌరస్తా వద్ద శివాజీ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి హాజరై మాట్లాడారు. రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. మురికి బట్టలు, మట్టి చేతులు వాటిని చూసి రైతును తక్కువగా అంచనా వేయొద్దని, ఆ మట్టి చేతులే నీ పొట్ట నింపే అమృత హస్తాలని కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, కుర్మ రాము, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంజిత్ కుమార్, శేఖర్, భూమయ్య, మహిపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

మత్స్యశాఖ అధికారి గౌతమి



**జగదేవపూర్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుందని మత్స్యశాఖ అధికారి గౌతమి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తిగుల్ గ్రామంలో మహాసముద్రం, రాచకొండ జలశయాల్లో 1.51 లక్షల వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులు కు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జగదేవపూర్ మండ లంలోని వివిధ గ్రామాలలో పెద్ద చెరువులలో 4లక్షల పైగా చేప పిల్లలను పంపిణీ వదిలినట్లు వివరించారు. అనంతరం తిగుల్ గ్రామ సర్పంచ్ రజిత, రామ్ నగర్ సర్పంచ్ రజిత మల్లేశం మాట్లాడుతూ మత్స్యకారులకు చేపల పంపిణీతో చేతినిండా ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, మధు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, వార్డు సభ్యులు అశోక్, నరేష్, రాజు, వెంకట్, గంగపుత్ర సంఘటనలు నాయకులు రాజు, ఆశయ్య, బాస్కర్, నిఖిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత

నూతన సర్పంచ్ నీరటి శ్రీనివాస్



**రాయికల్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యతని రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం నూతన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భగవద్గీత ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ యూపీపీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్, ప్రధానోపాధ్యాయుడు సదాశివ, నాయకులు గాజెంగి రాజేశం, ఎద్దండీ రమేష్, జియావుద్ధిన్ పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**గొల్లపెల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ-సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించగా, సుమారు 2500లకు పైగా జీవాలకు మందులను తాగించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, మందుల పంపిణీ తీరును పరిశీలించారు. ఈ నట్టల నివారణ కార్యక్రమం ఈ నెల 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వెటరినరీ డాక్టర్ రవీందర్, సిబ్బంది గంగాధర్, రాజశ్రీ, రవి, రమేష్, నిశాంత్, శ్రీనివాస్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నష్టాల్లో ఉన్న సొసైటీని లాభాల బాట పట్టించా

**గందే వెంకట మాధవరావు**

**చందోలి పీఏసీఎస్ చైర్మన్‌గా ఐదేళ్ల పదవీకాలం పూర్తి**

**రైతులు, నాయకులకు కృతజ్ఞతలు**



**గొల్లపెల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా తన ఐదేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గందే వెంకట మాధవరావు మంగళవారం మాట్లాడారు. ఈ ఐదేళ్ల ప్రయాణంలో తన బాధ్యతల నిర్వహణకు సహకరించిన పాలకవర్గ సభ్యులకు, సంఘం ఉద్యోగులకు, అధికారులకు, నాయకులకు, ముఖ్యంగా రైతు సోదరులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, తన స్వగ్రామమైన చిల్వాకోడూరు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన హయాంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని మాధవరావు పేర్కొన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలనే ఉద్దేశంతో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించామన్నారు. అలాగే, వడ్ల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకత పాటించామని, కొనుగోలు కేంద్రాల సంఖ్యను రెండు నుంచి ఐదుకు పెంచి సొసైటీ ఆదాయాన్ని గణనీయంగా పెంచామని వివరించారు. నష్టాల్లో ఉన్న సొసైటీని తన పాలనలో లాభాల బాట పట్టించి, సంస్థకు నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించడంతో పాటు, ఆస్తులు, డిపాజిట్ నిల్వలను సమకూర్చగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. పదవిలో ఉన్నా లేకున్నా తాను ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగానే ఉంటానని మాధవరావు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు, రైతులకు తన సేవలు ఇలాగే నిరంతరం కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# గజ్వేల్‌కు అరుదైన గౌరవం

**ఊడెం కృష్ణారెడ్డికి 'పుడమిపుత్ర' అవార్డు**

**తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు**

**కోదండ రెడ్డి చేతుల మీదుగా పురస్కార ప్రదానం**



**గజ్వేల్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

గజ్వేల్ ప్రాంతానికి చెందిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డికి ప్రతిష్టాత్మక 'పుడమిపుత్ర-2024' పురస్కారం వరించింది. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నక్రేకల్‌లో మంగళవారం 'మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కృష్ణారెడ్డికి ఈ అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ, తక్కువ పెట్టుబడితో కరివేపాకు వంటి పంటలను సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించినందుకు గాను కృష్ణారెడ్డిని ఈ ఏడాది ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగులో కొత్తరకమైన ఒరవడి సృష్టిస్తూ, తోటి రైతుల్లో స్ఫూర్తిని నింపే వారికి ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడంపై కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రైతులను ప్రోత్సహించే ఇటువంటి అవార్డులు తనపై బాధ్యతను మరింత పెంచాయని, భవిష్యత్తులో ఇతర రైతులు కూడా వ్యవసాయంలో రాణించి ఇలాంటి పురస్కారాలు సాధించేలా తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# యేసు బోధనలతోనే శాంతి

**పొడేటి వెంకాగౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్**

**ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ**



**లక్షెట్టిపేట, డిసెంబర్ 23 (మనసులో మాట):**

మానవాళికి శాంతి, ప్రేమను పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని, ఆయన బోధనల ద్వారానే సమాజంలో శాంతి నెలకొంటుందని పొడేటి వెంకాగౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని లక్షెట్టిపేట మండల, మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 20 మంది పాస్టర్లకు పొడేటి వెంకాగౌడ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని, శాంతిని పాటించాలని కోరారు. పండుగ పూట క్రైస్తవ సోదరులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తమ ట్రస్ట్ ద్వారా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మెట్టు రాజు, కళ్యాణి, మాజీ వార్డ్ మెంబర్ ముత్తె తిరుపతి, వివిధ చర్చిల పాస్టర్లు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





- **పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**
- **మాదాపూర్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభం**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

పేదలు ఎవరూ ఆకలితో అలమటించకూడదనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, శాసనసభ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌ను ఆయన అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. నగరంలో నివసించే పేదలు, కూలీలు ఆకలితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. ఈ క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన భోజనం అందుతుందని, పేద ప్రజలు, స్థానికులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ డీసీ శశిరేఖ, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, వైద్యాధికారి రవికుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలి

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్**

**18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు**



**గజ్వేల్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ పట్టణ పరిధిలోని రాణే మద్రాస్ లిమిటెడ్ యూనియన్ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంటులో కనీస చర్చ జరపకుండా, స్థాయి సంఘాలను ఏర్పాటు చేయకుండానే మూజువాణి ఓటుతో చట్టాలను ఏకపక్షంగా రూపొందిస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్మికులకు రక్షణ లేని, కనీస వేతనాలు అమలు కాని నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ పేదలకు అండగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. వామపక్షాల ఒత్తిడితో వచ్చిన ఈ చట్టానికి నిధులు తగ్గించి, కొత్త నిబంధనల పేరుతో కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. 90 శాతంగా ఉన్న కేంద్ర నిధులను 60 శాతానికి తగ్గించడమే కాకుండా, ఏ పనులు చేయాలో కూడా కేంద్రమే నిర్ణయిస్తూ రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజారుస్తోందని విమర్శించారు. అలాగే నూతన విద్యుత్ చట్టం ద్వారా రైతాంగానికి, సామాన్య ప్రజలకు అందుతున్న సబ్సిడీలను ఎత్తివేసే కుట్ర జరుగుతోందని, ఈ విధానాలపై రాబోయే కాలంలో జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. విశాఖ మహాసభల్లో ఈ సమస్యలపైనే ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ దువ్వల బిక్షపతి, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, నాయకులు పి.చంద్రశేఖర్ రెడ్డి, ఎ.శ్రీనివాస్, ఎస్.రంగారెడ్డి, ఎ.స్వామి, వి.వెంకట్ రావు, కె.రాజగోపాల్, ఎ.విమల, ఎస్.రవికుమార్, జి.మల్లయ్య, ఎస్.కె.సాజిద్, అల్వాల్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# సూరారం పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్, పరీక్ష ప్యాడ్లు విరాళం

**దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు..**

**ఆదర్శంగా నిలిచిన లక్ష్మీ రాంచందర్, సిద్ధిరాములు**

**చిన్న శంకరంపేట, డిసెంబర్ 23 (మనసులో మాట):**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. గ్రామ వాస్తవ్యులు కే. లక్ష్మీ రాంచందర్ తమ తల్లిదండ్రులు కీ.శే. కే. శామమ్మ - నరహరి జ్ఞాపకార్థం సుమారు రూ. 20 వేల విలువైన ఆర్వో (=ూ) డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు బహుకరించారు. అంతేకాకుండా, రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలోని 155 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను కూడా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాత లక్ష్మీ రాంచందర్‌ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. అలాగే, పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతి మాత, శాంతి ప్రదాత గౌతమ బుద్ధుని విగ్రహాలతో పాటు పాఠశాల వేదిక (డయాస్) ఏర్పాటు పనులను చేపడుతున్న గ్రామ యువ నాయకుడు బీపేట సిద్ధిరాములు మరియు అతని బృందాన్ని కూడా పాఠశాల యాజమాన్యం శాలువాలతో సన్మానించి అభినందించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉప సర్పంచ్ రావణ బోయిన మల్లేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రెడిటేషన్ల కొత్త జీవోను వెంటనే సవరించాలి

- **టీయూడబ్ల్యూజే డిమాండ్**
- **రెండు కార్డుల విధానం వద్దు**
- **27న రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు**

**హైదరాబాద్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్ల తర్వాత జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని, దానిని తక్షణం సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ నాయకులు యోగానంద్, రమణ కుమార్, అవ్వారి భాస్కర్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కును, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, వారి మధ్య విభేదాలు సృష్టించేలా ఈ కొత్త జీవో ఉందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇస్తామని గతంలో కేసీఆర్ ప్రకటించారని, ఆ మేరకు అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఎక్కడా లేనివిధంగా 23 వేల మందికి కార్డులు జారీ చేశారని గుర్తుచేశారు. డెస్క్ జర్నలిస్టులను కూడా ఒకే గొడుగు కిందకు తెచ్చి గౌరవించారని, కానీ నేడు మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్న ఒక సంఘం నాయకుడు డెస్క్ జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 'మీడియా అక్రిడిటేషన్ కార్డు', 'మీడియా కార్డు' అంటూ రెండు రకాల కార్డులను తెరపైకి తెచ్చి గందరగోళం సృష్టిస్తున్నారని, అసలు ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత లేదని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఒకే రకమైన కార్డు, సమాన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. కొత్త నిబంధనల వల్ల సుమారు 10 వేల మందికి పైగా జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేబుల్ టీవీ ఛానల్స్ విషయంలో ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వివక్ష చూపుతున్నారని, గతంలో రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఉండగా, ఇప్పుడు ఒక్కటి కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ఇండిపెండెంట్ జర్నలిస్టుల అర్హత అనుభవాన్ని 10 ఏళ్ల నుంచి 15 ఏళ్లకు పెంచడం, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్యులే లేని సమయంలో ఆ కమిటీ సభ్యులను చేర్చడం వంటి నిబంధనలు అసంబద్ధంగా ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, సమాచార శాఖ మంత్రికి తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈ జీవోను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శనలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే పిలుపునిచ్చింది. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, ఐజేయు నాయకులు భాస్కర్, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ బీజేపీ

**బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డ్ మెంబర్ పుల్లూరి నవీన్**

**బస్వాపూర్‌లో గెలుపొందిన బీజేపీ వార్డు సభ్యులకు ఘన సన్మానం**




**కోహెడ, డిసెంబర్ 23 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ వార్డు సభ్యులను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ సురేష్ నాయక్, గెలుపొందిన వార్డు సభ్యులు తాటిపాముల పద్మ శంకర్ గౌడ్, పుల్లూరి నవీన్, దండమైన రాజులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డ్ మెంబర్ పుల్లూరి నవీన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేవలం అధికారం కోసం కాకుండా, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ అనేది ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ప్రతి భారతీయుడికి ఉపయోగపడే సామాజిక ఉద్యమమని అభివర్ణించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పిస్తూ.. ఆ పార్టీలు ప్రతి పథకానికి, ప్రతి సంస్థకు ఒకే కుటుంబం పేర్లు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాల హయాంలో కేంద్రం పంపిన నిధులు పూర్తిస్థాయిలో గ్రామాలకు చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మోసపూరిత రాజకీయాలు చేయదని, సేవా మార్గంలోనే ప్రజల మన్ననలు పొందుతుందని నవీన్ పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల కల్పనలో బీజేపీ ముందంజలో ఉందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుపాకుల రవి, భాస్కర్, గిరిధర్, నరేందర్, సురేష్ గౌడ్, కొత్త వెంకటేష్, బాలసాని సీను, శ్రీపాల్, శివాజీ, బాబు, తాడేం మధు, రాకేష్ గౌడ్ తదితర పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో వైభవంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

**ఆకట్టుకున్న శోభాయాత్ర..**

**హాజరైన సద్గురు సోమలింగ శివాచార్య స్వామీజీ**



**జుక్కల్, డిసెంబర్ 23 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మండల మహా పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి మాలధారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని రకరకాల పుష్పాలతో, ఆభరణాలతో విశేషంగా అలంకరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన అయ్యప్ప మహా శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. మాలధారులు స్వామివారి ఆభరణాలను భక్తిపూర్వకంతో తలపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. శోభాయాత్ర పొడవునా భక్తులు చేసిన అయ్యప్ప నామస్మరణతో బిచ్కుంద పురవీధులన్నీ మారుమోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఠాధిపతి శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం తీర్థ ప్రసాదాల వితరణతో పాటు భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో అయ్యప్ప మాలధారులు, భక్తులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# బంగ్లాదేశ్‌లో హిందువుల హత్యపై సిద్దిపేటలో భగ్గుమన్న నిరసన




**సిద్దిపేట, డిసెంబర్ 23 (మనసులో మాట):**

బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్‌ను మూక దాడుల్లో దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేటలో సోమవారం ఆందోళన జరిగింది. జై బజరంగ హిందూ సమాజం, బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సర్కిల్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హింసకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు పెరగడం, మైనారిటీలకు రక్షణ కరువవ్వడం ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దీపు చంద్ర దాస్ హత్య ఘటనను ఇప్పటికే అమెరికా చట్టసభ సభ్యులు రాజా కృష్ణమూర్తి, జెనిఫర్ రాజ్‌కుమార్ తీవ్రంగా ఖండించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతర్జాతీయ సమాజం ఈ దాడులను సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, అక్కడి హిందూ సమాజానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అమానుషం

**విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్**






- సంగారెడ్డిలో వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ భారీ నిరసన
- జిహాదీ మూకల దిష్టిబొమ్మ దహనం

**సంగారెడ్డి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. వీహెచ్‌పీ-బజరంగ్ దళ్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం న్యూ బస్టాండ్ కూడలిలో జిహాదీ మూకల దిష్టిబొమ్మను దహనం చేసి తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇటీవల జరిగిన దీపు చంద్ర దాస్ హత్యోదంతం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం “అన్ని మతాలు సమానమే“ అని అన్నందుకే అతడిని రోడ్డుపై దారుణంగా కొట్టి, బట్టలు విప్పి ఉరితీసి కాల్చడం రాక్షస చర్య అని, ఇది మానవత్వానికే మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులపై ఇటువంటి దాడులు జరిగితే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వీహెచ్‌పీ ఉపాధ్యక్షులు రవి, కార్యదర్శి జైరాం రెడ్డి, విశేష సంపర్క్ ప్రముఖ్ శ్రీధర్ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ప్రభు కుమార్ గౌడ్, జిల్లా సురక్ష ప్రముఖ్ లక్ష్మణ్, సంగారెడ్డి పఠన సంయోజక్ సృజన్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు ద్వారక రవి, నాగరాజు, పవన్, వాసు, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ముత్తిరెడ్డి గురునాథ్, శివసాయి, శ్రీకాంత్, అనుజ్ తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

**సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్**

**పీవీ ఘాట్ వద్ద ఘనంగా 21వ వర్ధంతి.. నివాళులు**

**వంగరలో మ్యూజియం ఏర్పాటుకు డిమాండ్**



**కోహెడ, డిసెంబర్ 23 (మనసులో మాట):**

భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఉన్న పీవీ జ్ఞానభూమి వద్ద ప్రముఖ సంఘ సేవకులు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం పీవీ ఘాట్ వద్దకు చేరుకున్న ఆయన, సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి భక్తిశ్రద్ధలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. మన ప్రాంతానికి చెందిన వ్యక్తి దేశ ప్రధానిగా అత్యున్నత సేవలు అందించడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని కొనియాడారు. పి.వి. నరసింహారావును దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన అభివర్ణించారు. పి.వి.కి అత్యున్నత పౌర పురస్కారం ‘భారతరత్న‘ దక్కడం వెనుక తమ సంకల్ప సంస్థ ద్వారా గతంలో రాష్ట్రపతికి ప్రత్యేకంగా లేఖ రాసి విన్నవించిన కృషి కూడా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. పి.వి. నరసింహారావు చరిత్రను, ఆయన మేధస్సును భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందని సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. ఇందుకోసం ఆయన స్వగ్రామమైన వంగరలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, అధిక నిధులు కేటాయించి ఒక మ్యూజియాన్ని మరియు బృహత్తర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు పి.వి. మదన్ మోహన్ రావు, పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నాగుల శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వరరావు, పి.వి. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# దేశ ప్రగతికి బాటలు వేసిన దార్శనికుడు పీవీ

**ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

**ఘనంగా మాజీ ప్రధాని 21వ వర్ధంతి**

**బాధిత కుటుంబానికి బియ్యం వితరణ**

**కోహెడ, డిసెంబర్ 23 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు 21వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థి పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పిడిశెట్టి రాజు తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గౌరబోయిన శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం పిడిశెట్టి రాజు మాట్లాడుతూ.. పి.వి. నరసింహారావు దేశ ప్రగతికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడని, ఆర్థిక సంస్కరణల పితామహుడని కొనియాడారు. తెలంగాణ ముద్దుబిడ్డ అయిన పీవీ, గొప్ప రాజనీతిజ్ఞుడిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పీవీకి ‘భారతరత్న‘ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాను గతంలో వంగర నుంచి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టి నేటికి ఆరేళ్లు పూర్తయ్యిందని గుర్తుచేశారు. తన పోరాటం, ప్రజల ఆకాంక్ష ఫలించి ఏడాదిన్నర క్రితం పీవీకి భారతరత్న దక్కడం పట్ల ఆయన గర్వం, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మంద మల్లేశం, సిద్దప్ప శిష్యుడు నాంపల్లి రామయ్య, బుమయ్య, సంపత్, శంకర్ తదితరులు పాల్గొని పీవీకి నివాళులర్పించారు.

# అన్న గెలుపు కోసం తమ్ముడి కఠోర దీక్ష

- 130 కి.మీ పాదయాత్ర
- రక్త సంబంధానికి నిలువెత్తు నిదర్శనం
- కొమురవెల్లి మల్లన్నకు మొక్కు చెల్లించుకున్న వెంకటేష్



**సంగారెడ్డి, డిసెంబర్ 23 (మనసులో మాట):**

రక్త సంబంధాలు బలహీనపడుతున్నాయని, ఆస్తుల కోసం అన్నదమ్ములు గొడవ పడుతున్నారని మనం తరచూ వింటూ ఉంటాం. కానీ, అందుకు భిన్నంగా అన్న గెలుపే తన గెలుపుగా భావించిన ఓ తమ్ముడు, ఆ అన్న విజయం కోసం ఏకంగా 130 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సోదరభావానికి సరికొత్త అర్థం చెప్పాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో ఈ అరుదైన, ఆదర్శనీయమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీనివాస్, ఒగ్గు వెంకటేష్ స్వయానా అన్నదమ్ములు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్న ఒగ్గు శ్రీనివాస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. అయితే, తన అన్న గెలవాలని తమ్ముడు వెంకటేష్ ఎన్నికలకు ముందే కొమురవెల్లి మల్లన్న స్వామిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. అన్న ఎన్నికల్లో గెలిస్తే పాదయాత్రగా వచ్చి దర్శించుకుంటానని మొక్కుకున్నారు. కోరుకున్నట్లుగానే అన్న విజయం సాధించడంతో ఆనందంతో ఉప్పొంగిపోయిన వెంకటేష్, తన మొక్కు తీర్చుకునేందుకు వెంకటాపూర్ నుండి కొమురవెల్లి వరకు సుమారు 130 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. అన్న గెలుపు తన జీవితంలో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, మల్లన్న దయవల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అందుకే ఎంత దూరమైనా లెక్కచేయకుండా భక్తిభావంతో పాదయాత్రగా వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నట్లు చెప్పారు. తోడబుట్టిన వాడి కోసం తమ్ముడు పడుతున్న ఈ తపన, చూపిస్తున్న ప్రేమాభిమానాలను చూసి స్థానికులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. నేటి సమాజంలో అన్నదమ్ముల అనుబంధానికి ఇది నిజమైన ఉదాహరణగా నిలుస్తుందని ప్రశంసిస్తున్నారు.

# ఎయిర్‌పోర్టులపై అదానీ గ్రూప్.. గుత్తాధిపత్యం!





ఇటీవల ఎయిర్ ఇండిగో సంక్షోభం కారణంగా దేశంలోని లక్షలాది మంది విమాన ప్రయాణికులు ఎదుర్కొన్న ప్రయాణ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. దీనంతటికీ దేశీయ విమానయాన రంగంలో ఇండిగో సంస్థకు ఉన్న గుత్తాధిపత్యమే కారణమని, ఆ సంస్థ తప్పు చేసిందని తెలిసినా ప్రభుత్వం తక్షణం ఏ చర్యలూ తీసుకోలేని నిస్సహాయ స్థితిలో పడిందని అటు ప్రభుత్వ పెద్దలు, ఇటు మేధావులు, నిపుణులు కూడా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల నిర్వహణలో గుత్తాధిపత్యం సాధించి అతిపెద్ద ఎయిర్‌పోర్టు ఆపరేటర్‌గా అవతరించిన అదానీ గ్రూప్‌పై ఇప్పుడు అందరూ దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలు విమానాశ్రయాలను చేజిక్కించుకున్న అదానీ గ్రూప్ గుత్తాధిపత్యాన్ని పలువురు వేలెత్తి చూపుతున్నారు.

వైమానిక రంగంలో మరో పెను సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. విమానాశ్రయాల నిర్వహణలో ఎలాంటి అనుభవం లేని అదానీ గ్రూప్.. మోదీ పాలనలో దేశంలోనే రెండో అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా అవతరించింది. రెండేండ్ల స్వల్ప వ్యవధిలోనే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 ఎయిర్‌పోర్టులను చేజిక్కించుకొంది. అంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 12 విమానాశ్రయాలను కూడా తమ ఖాతాలో వేసుకొని, దేశంలోనే నంబర్ వన్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌గా మారేందుకు అడుగులు వేస్తున్నది. అదానీ గ్రూప్ కోసం ఇప్పటికే వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను కారుచౌకగా కట్టబెట్టిన కేంద్రంలోని బీజేపీ సర్కారు.. మరో డజను ఎయిర్‌పోర్టులను కూడా కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామంపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వచ్చే ఐదేండ్లలో 12 ఎయిర్‌పోర్టులు లీజుకు**

రానున్న ఐదేండ్లలో దేశంలోని 12 ఎయిర్‌పోర్టులను లీజుకు తీసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు అదానీ గ్రూప్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు. ఈ మేరకు రూ. లక్ష కోట్లను కేటాయించబోతున్నట్టు పేర్కొన్నారు. కాగా, దేశంలో రద్దీగా ఉండే ఎనిమిది ఎయిర్‌పోర్టులను కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇదివరకే అదానీ గ్రూప్‌నకు కట్టబెట్టింది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణలో ఎలాంటి అనుభవంలేని కంపెనీలకు డీల్ అప్పగించవద్దంటూ ఆర్థిక వ్యవహారాల శాఖ (డీఈఏ), నీతి ఆయోగ్ చేసిన సూచనలను కూడా పక్కనబెట్టిమరీ ఈ ప్రక్రియకు ఆమోదముద్ర వేసింది. దీనికోసం నిబంధనలు కూడా మార్చేసింది.

ఈ డీల్‌లో అవకతవకలు జరిగాయంటూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఏఈయూ), ఆయా విమానాశ్రయాల్లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులు నిరసనోద్యమాలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదు. వెరసి గత 8 ఎయిర్‌పోర్టులకు అదనంగా ఇప్పుడు ఇంకో 12 ఎయిర్‌పోర్టులు కూడా అదానీ కంపెనీపరమైతే గుత్తాధిపత్యం తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విమానాశ్రయాల్లో చార్జీల మోత మోగవచ్చని చెప్తున్నారు. ఇండిగో తరహా సంక్షోభాలు నిత్యకృత్యంగా మారే ప్రమాదం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.

**'జీవీకే'ను దక్కించుకునేందుకు అడ్డదారులు**

ఎయిర్‌పోర్టులను చేజిక్కించుకొనేందుకు ఇతర సంస్థలపై అదానీ గ్రూప్ ఒత్తిళ్లకు కూడా పాల్పడుతుందని విమర్శలు ఉన్నాయి. జీవీకే గ్రూప్ నిర్వహణలో ఉన్న ముంబై ఎయిర్‌పోర్ట్‌ను కైవసం చేసుకోవడంలో అదానీ కంపెనీ అడ్డదారులు తొక్కినట్టు ఆరోపణలున్నాయి. ఈ విషయంలో అదానీ కంపెనీకి కేంద్రం కూడా వంత పాడినట్టు విమర్శలు ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ముంబై ఎయిర్‌పోర్టులో జీవీకేకు 50.5 శాతం, దక్షిణాఫ్రికాకు చెందిన బిడ్‌వెస్ట్‌హడ్ కంపెనీకి 13.5 శాతం వాటా ఉండేది. ఒకవేళ బిడ్‌వెస్ట్‌హడ్ తన వాటాలను విక్రయించాలనుకొంటే తొలుత జీవీకేకు ఆ ఆఫర్‌ను ఇవ్వాలి. ఈ మేరకు ఆర్‌వోఎఫ్‌ఆర్ (రైట్ ఆఫ్ ఫస్ట్ రిఫ్యూజల్) క్లాజ్‌ను నిబంధనల్లో చేర్చారు. అయితే, అదానీ గ్రూప్ ఈ నిబంధనను తుంగలో తొక్కి, 2019లో బిడ్‌వెస్ట్‌హడ్ వాటాను చేజిక్కించుకొన్నది. దీంతో జీవీకే గ్రూప్ కోర్టులో కేసు వేసింది. ఈ క్రమంలోనే అనూహ్య పరిణామం చోటుచేసుకొన్నది.

ముంబై ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిలో రూ.705 కోట్ల అవకతవకలకు పాల్పడినట్టు 2020 జూన్‌లో సీబీఐ.. జీవీకే గ్రూప్‌పై కేసు నమోదు చేసింది. అయితే, ఎప్పుడైతే ఈ ఎయిర్‌పోర్ట్ నిర్వహణలో ఉన్న తన 50.5 శాతం వాటాను అదానీ గ్రూప్‌నకు జీవీకే గ్రూప్ అప్పగించిందో.. సీబీఐ యూ-టర్న్ తీసుకొన్నది. ఈ కేసులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదంటూ కోర్టుకు తెలిపింది. జీవీకే గ్రూప్‌నకు ఒకవిధంగా క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ ఉదంతం వెనుక కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఉన్నదని, అదానీ గ్రూప్‌నకు ముంబై ఎయిర్‌పోర్టును అప్పగించడానికే జీవీకే గ్రూప్‌పై వేధింపుల పర్వం కొనసాగించిందంటూ విపక్షాలు ధ్వజమెత్తాయి. ఇప్పుడు ఈ 12 ఎయిర్‌పోర్టుల విషయం లోనూ ఇదే తరహా ఒత్తిళ్లు, వేధింపులు కొనసాగుతాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## నెమ్మదించిన కీలక రంగాలు.. నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు

కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి. క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.8 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి. కానీ, అక్టోబర్ నెలలో నమోదైన వృద్ధితో పోలిస్తే మాత్రం మెరుగైన వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో మైనస్ 0.1 శాతానికి పడిపోయాయి. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి సగానికి సగం 2.4 శాతానికి పడిపోయాయి. అంతక్రితం ఏడాది ఇది 4.4 శాతంగా నమోదైంది.

## భారత్ బయోటెక్‌తో బయోఫ్యాబ్రీ జట్టు

BHARAT BIOTECH

భారత్ బయోటెక్‌తో వ్యాక్సిన్ తయారీదారు బయోఫ్యాబ్రీ జట్టు కట్టింది. టీబీ ఔషధం కోసం సాంకేతిక బదిలీ ఒప్పందం చేసుకున్నది. ఇక ఈ ఒడంబడికతో ఆఫ్రికా, ఆగ్నేయాసియాలోని 70కిపైగా దేశాల్లో ఎంటీబీవీఏసీ ఉత్పత్తి, సరఫరాకు భారత్ బయోటెక్ బాధ్యత వహిస్తుంది. 'మా ఈ భాగస్వామ్యం అవసరమున్నవారికి ఈ వ్యాక్సిన్‌ను మరింత చేరువ చేస్తుంది' అని బయోఫ్యాబ్రీ ఆశాభావం వ్యక్తం చేసింది. ట్యూబర్క్యులోసిస్, దాని ప్రభావాలను అరికట్టడానికి కృషి చేస్తున్నామని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష ఎల్లా అన్నారు.

## ఆదాయపు పన్ను శాఖ మీ సోషల్ మీడియా, ఈమెయిల్స్ చెక్ చేస్తుందా?




ఆదాయపు పన్ను శాఖ మన సోషల్ మీడియా, ఈమెయిల్స్‌ను చెక్ చేస్తుందా?.. ఏప్రిల్ 1, 2026 నుంచి మన సోషల్ మీడియా హ్యాండిల్స్, ఈమెయిల్స్‌ను యాక్సెస్ చేయగలదా? అనే అనుమానాలు ఇప్పుడు చాలా మందికి కలుగుతున్నాయి. దీనికి కారణం ఇలాంటి ప్రకటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటమే.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సదరు పోస్ట్ ప్రకారం, ఏప్రిల్ 1, 2026 నుంచి పన్ను ఎగవేతను అరికట్టడానికి ప్రజల ఈమెయిల్స్, సోషల్ మీడియా ఖాతాలు, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే అధికారం ఆదాయపు పన్ను (ఐటీ) శాఖకు లభిస్తుందని పేర్కొంది.

ఈ వార్త చాలా మంది పన్ను చెల్లింపుదారుల్లో ఆందోళన కలిగించింది. అయితే, ఈ క్లెయిమ్ తప్పుడు, మిస్‌లీడింగ్ అని ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో (%భ×దీ%) ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247 ప్రకారం, ఐటీ శాఖకు డిజిటల్ స్పేస్‌లను యాక్సెస్ చేసే అధికారం కేవలం సెర్చ్ ఇంకా సర్వే ఆపరేషన్స్ సమయంలో మాత్రమే ఉంటుంది.

అంటే, పెద్దఎత్తున పన్ను ఎగవేత ఆధారాలు ఉన్న సీరియస్ కేసుల్లో మాత్రమే ఇది వర్తిస్తుంది. సాధారణ పన్ను చెల్లింపుదారుల రోజువారీ డేటాను లేదా ప్రైవసీని దీని ద్వారా ఉల్లంఘించరు. ఈ అధికారాలు 1961 చట్టం నుంచే ఉన్నవి, కొత్తగా ఏమీ జోడించలేదు. మాస్ సర్వైలెన్స్ లేదా అందరి ఖాతాలను చెక్ చేయడం జరగదు.

## జనవరి 1 నుంచే ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు పెంపు.. !



వచ్చే ఏడాది నుంచి వివిధ కార్ల ధరలు పెంచుతున్నట్లు ఆయా కంపెనీలు ప్రకటనలు చేస్తున్నాయి. ఇతర టూ-వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, వాహనాల తయారీ కంపెనీలు ధరల పెంపును ప్రకటించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రిక్ టూ-వీలర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ తమ కస్టమర్లకు షాకిచ్చింది. తమ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు పెంచుతన్నట్లు ప్రకటన చేసింది.

కొత్త ఏడాది అంటే జనవరి 1, 2026 నుంచే పెంచిన ధరలు అమలులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. అన్ని మోడళ్లపై గరిష‘ంగా రూ.3 వేల వరకు పెంపు ఉంటుందని వెల్లడించింది. ముడి సరకు ధరలు పెరగడం, అంతర్జాతీయంగా కీలక ఎలక్ట్రానిక్ ఉపకరణాల ధరలు పెరగడం, ఫారెక్స్ ప్రభావం కారణంగా ధరల పెంపు నిరయం తీసుకోవాల్సి వచ్చినట్లు ఏథర్ ఎనర్జీ కంపెనీ వెల్లడించింది. ధరల పెంపు ఒక్కో మోడల్ పై ఒక్కోలా ఉంటుందని కంపెనీ తెలిపింది.

అదే సమయంలో డిసెంబర్ స్కీమ్ ద్వారా ఎంపిక చేసిన పట్టణాలు, నగరాల్లో ఏథర్ స్కూటర్ కొనుగోళ్లపై రూ.20 వేల వరకు ప్రయోజనాలను అందిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఏథర్ కంపెనీ 450 సిరీస్‌లో పెరార్మేన్స్ స్కూటర్లు, రిజ్తా పేరిట్ ఫ్యామిలీ స్కూటర్లు మార్కెట్లో ఉన్నాయి. ఆయా స్కూటర్ల ధరలు రూ. 1,14,546 నుంచి ప్రారంభమవుతున్నాయి. గరిష‘ంగా ఈ స్కూటర్ల ధరలు రూ. 1,82,946 వరకు ఉన్నాయి.

# ఫిబ్రవరి 13 నుంచి టాలీవుడ్ ప్రో లీగ్



తెలుగు సినీ, క్రీడాభిమానులకు ఇదో డబుల్ బొనాంజా న్యూస్. ఒకేసారి ఇటు సినీ అభిమానులను అటు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించే టీపీఎల్ టాలీవుడ్ ప్రో లీగ్‌కు సర్వం సిద్ధమైంది. ప్రముఖులు పాల్గొనే ఈ టోర్నీ ఫిబ్రవరి 13 నుంచి హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం ఈ లీగ్ ట్రోఫీని, జెర్సీని సినీ, క్రికెట్ ప్రముఖులు ఆవిష్కరించారు. దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనాలతో పాటు సినీ నిర్మాత దిల్ రాజు, నటుడు సోనూ సూద్, సంగీత దర్శకుడు తమన్, నటి రాశీ ఖన్నా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, దిల్ రాజు, సోనూ సూద్ కలిసి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆడారు. టాలీవుడ్.. క్రికెట్ పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు కపిల్‌దేవ్. హైదరాబాద్ అందమైన నగరమే కాదు, రుచికరమైన వంటకాలకు కేంద్రమని కొనియాడారు. సినీ నటులు, టెక్నీషియన్లు కలిసి క్రికెట్ లీగ్ ఆడటం మంచి పరిణామమన్నారు వీరేంద్ర సెహ్వాగ్. తెర మీద కనిపించే నటులతో పాటు తెర వెనుక ఉండి పని చేసేవారితో కలిసి టీపీఎల్ టోర్నీ జరుగుతుందన్నారు దిల్‌రాజు. ఆరు జట్లతో కూడిన ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌లో ప్రముఖ నిర్మాతలు జట్లకు యజమానులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు

దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది. సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది. యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో



కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది. మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ప్రపంచకప్ విజయం తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు, ఇటీవల ముగిసిన అండర్-19 ఆసియా కప్‌లో ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు వరుసగా అన్ని మ్యాచ్‌లు గెలిచి కీలకమైన టైటిల్ పోరులో తడబడింది. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 191 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ విషయాన్ని బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంది. ఇటీవల అండర్-19 జట్టు ప్రదర్శనపై సోమవారం ఆన్‌లైన్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో బోర్డు సభ్యులు చర్చించారు. టీమ్ పెర్ఫామెన్స్‌పై సమీక్ష అవసరమని నిర్ణయించారు.

# టీ20ల్లో వరల్డ్ రికార్డు సృష్టించిన ఇండోనేషియా బౌలర్



అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఇండోనేషియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ గెడె ప్రియాందన ఒకే ఓవర్‌లో ఐదు వికెట్లు పడగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని ఈ అద్భుత ఫీట్‌ను సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. బాలి వేదికగా కంబోడియాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో మంగళవారం ఈ సంచలనం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా, ధర్మ కేసుమా అజేయ శతకం (110) సాయంతో 167 పరుగులు చేసింది. అనంతరం 168 పరుగుల లక్ష్య ఛేదనలో కంబోడియా 15 ఓవర్లు ముగిసేసరికి 5 వికెట్లకు 106 పరుగులతో ఫర్వాలేదనిపించింది. కానీ, 16వ ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన ప్రియాందన మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ప్రియాందన తన ఓవర్‌లోని తొలి మూడు బంతులకు 3 వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. నాలుగో బంతి డాట్ కాగా, చివరి రెండు బంతులకు మరో రెండు వికెట్లు పడగొట్టాడు. చివరి రెండు బంతుల మధ్య ఒక వైడ్ ఉండడంతో ఈ ఓవర్లో ఒక అదనపు పరుగు మాత్రమే వచ్చింది. దీంతో కంబోడియా 107 పరుగులకే ఆలౌట్ కాగా, ఇండోనేషియా 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంతకుముందు టీ20ల్లో లసిత్ మలింగ, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ వంటి దిగ్గజాలు ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఐదు వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ప్రియాందన అసాధారణ ప్రదర్శన ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

# చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ..




మంగళవారం విడుదలైన ఐసీసీ మహిళల టీ20ఐ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, బ్యాట్స్‌మెన్ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది. దీప్తి శర్మ తొలిసారిగా టీ20ఐ అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ తీసిన దీప్తి, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించి టాప్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా లభించింది. ఈ ప్రదర్శనతో, వోల్వార్ట్ తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి మంధానను అధిగమించి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది. నిజానికి, లారా వోల్వార్ట్ ఇంతకు ముందు కూడా ఈ స్థానాన్ని ఆక్రమించింది. అంతేకాకుండా, శ్రీలంకపై అజేయ అర్ధ సెంచరీ సాధించిన జెమిమా రోడ్రిగ్స్, టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 10కి చేరుకుంది, తొమ్మిదవ స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు స్మృతి మంధాన మూడవ స్థానంలో, షఫాలి వర్మ పదవ స్థానంలో ఉన్నారు. అదే సమయంలో, బౌలింగ్‌లో, అరుంధతి రెడ్డి కూడా ఐదు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకుంది.




# విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ, రోహిత్..

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి రంగం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈ టోర్నీకి తెరలేవనుంది. 15 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ టోర్నీ బరిలోకి దిగుతున్నారు. న్యూఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ, ముంబై తరఫున రోహిత్ ఆడనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆయా జట్లతో కలిసి సన్నాహకాలు మొదలుపెట్టారు. ఈ ఇద్దరూ తమ జట్ల తరఫున తొలి రెండు మ్యాచ్‌లు ఆడనున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ (ఢిల్లీ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ (పంజాబ్), మహమ్మద్ షమీ (బెంగాల్), హార్దిక్ పాండ్యా (బరోడా) వంటి స్టార్ ఆటగాళ్లు కూడా తమ రాష్ట్ర జట్ల తరఫున బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధన కారణంగా భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. దాంతో ఈ టోర్నీకి క్రేజ్ నెలకొంది. డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు ఈ టోర్నీ జరగనుంది. జనవరి 12 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు జరగనుండగా.. జనవరి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 38 జట్లు బరిలోకి దిగుతున్నాయి. బెంగళూరు వేదికగా ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆంధ్ర జట్టుకు ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల అనుమతి లేదు. ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కనీసం 2000 నుంచి 3000 మంది అభిమానులను అయినా లోపలికి అనుమతించాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా అనుమతి నిరాకరించారు. ఈ మ్యాచ్ వేదికను కూడా చిన్నస్వామి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు తరలించారు. విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్ స్టార్ వేదికగా ప్రసారం కానున్నాయి. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లకు ప్రత్యక్ష ప్రసారం లేదు. కేవలం అహ్మదాబాద్, రాజ్‌కోట్ వేదికగా జరిగే మ్యాచ్‌లు మాత్రమే ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దాంతో కోహ్లీ, రోహిత్ మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లేకుండా పోయింది. 38 జట్లు ఉండటం.. ఒకే రోజు 19 మ్యాచ్‌లు ఒకే సమయంలో ప్రారంభం కానుండటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నాకౌట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.




# భారత ఆటగాళ్లపై ఐసీసీకి ఫిర్యాదు!

అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత కుర్రాళ్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని, వారిపై ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మెన్ మోహ్‌సిన్ నక్వీ తెలిపారు. ఐసీసీ రూల్స్ ప్రకారం రాజకీయాలకు క్రికెటర్లు దూరంగా ఉండాలని, కానీ భారత ఆటగాళ్లు తమ పట్ల అనుచితంగా ప్రవర్తించారని నక్వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైదానంలో కూడా తమ ఆటగాళ్లను తరుచూ రెచ్చగొట్టారని తెలిపారు. భారత ఆటగాళ్లపై అధికారికంగా ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆదివారం జరిగిన అండర్ 19 ఆసియాకప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో సోమవారం ఇస్లామాబాద్‌లో ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్‌ను పాకిస్థాన్ అండర్ 19 టీమ్ కలిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోహ్‌సిన్ నక్వీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత ఆటగాళ్ల తీరును తప్పుబట్టాడు. ఫైనల్ అనంతరం మోహ్‌సిన్ నక్వీ చేతుల మీదుగా రన్నరప్ మెడల్స్ స్వీకరించేందుకు భారత అండర్ 19 టీమ్ ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో ఐసీసీ అసోసియేట్ డైరెక్టర్ ముబష్శిర్ ఉస్మానీ చేతుల మీదుగా భారత ఆటగాళ్లు మెడల్స్ అందుకున్నారు. ఈ ఘటనపై నక్వీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రధానితో సమావేశం అనంతరం నక్వీ భారత ఆటగాళ్లపై మండిపడ్డాడు. సీనియర్ ఆటగాళ్ల ఆసియా కప్ సందర్భంగా కూడా నక్వీ చేతుల మీదుగా టైటిల్ అందుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో నక్వీ ట్రోఫీని తన వెంట తీసుకెళ్లాడు. ఇప్పటి వరకు భారత్‌కు అందజేయలేదు. ఈ ఘటనపై ఇరు జట్లు ఐసీసీకి ఫిర్యాదు చేశాయి. భారత ఆటగాళ్ల వ్యవహార శైలిని పాకిస్థాన్ అండర్ 19 టీమ్ మెంటార్ సర్ఫరాజ్ అహ్మద్ కూడా తప్పుబట్టాడు. భారత కుర్రాళ్లు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని మండిపడ్డాడు. 'గతంలో మేం క్రికెట్‌ను గౌరవించే భారత జట్టుతో ఆడాం. కానీ ఈ కుర్రాళ్లు ప్రవర్తించిన తీరు అగౌరవంగా ఉంది. గెలుపు సంబరాలు గౌరవప్రదంగా ఉండాలని నేను మా ఆటగాళ్లకు చెప్పాను. మా కుర్రాళ్లు ఈ ఫార్మాట్‌లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని నేను ఆశించాను. మా ఆటగాళ్లకు నేను చెప్పింది ఒక్కటే.. మీ మీద మీరు నమ్మకం ఉంచండి, ప్రత్యర్థులు ఏం చేసినా పట్టించుకోవద్దని చెప్పాను. క్రీడల పట్ల భారత్ తీరు సరిగ్గా లేదు. ఈ టోర్నీలో భారత జట్టు ప్రవర్తించిన తీరు అనైతికం. మేం అయితే క్రీడాస్ఫూర్తితోనే విజయ సంబరాలు జరుపుకున్నాం. భారత్ ఏం చేసింది అనేది వారి స్వయంకృతం.'అని సర్ఫరాజ్ అహ్మద్ అన్నాడు.





# శివాజీ వ్యాఖ్యల రచ్చ

## దులిపేసిన సింగర్ చిన్మయి... మా బాడీ..మా ఇష్టం అన్న అనసూయ

## శివాజీ తరఫునే నేను క్షమాపణలు చెబుతున్నా: మనోజ్



నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి. నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.

# సీఐడీ విచారణకు మంచు లక్ష్మి

## బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం



నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమీషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.





# రష్మికకు మెంటలెక్కి పోయిందా?



రౌడీ హీరో విజయ్‌దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ క్రేజీ మూవీ -రౌడీ జనార్ధన-. రవి కిరణ్ కోలా దర్శకుడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ ఈమూవీని నిర్మిస్తున్నారు. కెరీర్‌లో తొలిసారి గోదావరి యాసని ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ ట్రై చేస్తున్నాడు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని రీసెంట్‌గా మేకర్స్ విడుదల చేయడం తెలిసిందే. 80వ దశకం నేపథ్యంలో సాగే రస్టిక్, అండ్ రూత్‌లెస్ మూవీగా తెలుస్తోంది. రీసెంట్‌గా విడుదల చేసిన గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండని చూపించిన తీరు, తను గోదావరి యాసలో డైలాగ్స్ చెప్పిన విధానం ఫ్యాన్స్, సినీ లవర్స్‌తో పాటు ఇండస్ట్రీ వర్గాలని కూడా విశేషంగా ఆకట్టుకుంటూ హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ పక్కా మాసీవ్ అవతార్‌లో ఇంటెన్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపిస్తున్న తీరు సినిమాపైఅంచనాల్ని పెంచేస్తోంది. చాలా రోజుల తరువాత మళ్లీ రౌడీ స్ట్రైక్స్ అగైన్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాము ఏదైతే రౌడీ నుంచి ఆశిస్తున్నామో అది మళ్లీ ఇన్నాళ్లకు ఈ సినిమాతో నెరవేరబోతోందని హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ నేపథ్యంలో నేషనల్ క్రష్.. విజయ్ లవ్ ఇంట్రెస్ట్ రష్మిక మందన్న -రౌడీ జనార్ధన- గ్లింప్స్‌పై ఎలా స్పందిస్తుందా అని అంతా ఎదురు చూస్తున్నారు. విజయ్ మాసీవ్ లుక్, డైలాగ్స్‌పై రష్మిక ఎలాంటి పోస్ట్ పెడుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే రష్మిక అంతా ఎదురు చూస్తున్నట్టుగానే %-%రౌడీ జనార్ధన%-% గ్లింప్స్‌పై సోషల్ మీడియా వేదికగా స్పందించింది. విజయ్‌ని, ఇందులోని స్టఫ్‌ని చూసి తనకు మెంటలెక్కిపోయిందట. యూ రౌడీ ఫెల్లో..ఇదొక మెంటల్ స్టఫ్. ఏం విజువల్స్.. ఏం మ్యూజిక్..ఏం వైబ్.. ఏం యాక్టింగ్.. విజయ్‌దేవరకొండ, రవికిరణ్ కోలా మీ ఇద్దరు యమ క్రేజీ.. నేను దీన్ని చాలా ప్రేమిస్తున్నాను.. ఇష్టపడుతున్నాను. కీర్తిసురేష్ క్యూటీ నీకు అల్ ద బెస్ట్- అంటూ రష్మిక స్పందించింది. తను రౌడీ జనార్ధన పిక్‌ని జత చేసి రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇదిలా ఉంటే త్వరలో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ జంట కాబోతున్న విషయం తెలిసిందే.

# పింక్ డ్రెస్ లో మెరిసిపోతున్న భాగ్యశ్రీ..

టాలీవుడ్ లో ఇప్పుడు యూత్ క్రష్ ఎవరు అంటే ఠక్కున వినిపించే పేరు భాగ్యశ్రీ బోర్సే. తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ను క్రియేట్ చేసుకుంది ఈ భామ. కేవలం సినిమాలతోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోషూట్స్ తో నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది. సాధారణంగా హీరోయిన్లు గ్లామర్ షోతో ఆకట్టుకోవాలని చూస్తుంటారు. కానీ భాగ్యశ్రీ మాత్రం సంప్రదాయ బద్ధంగా కనిపిస్తూనే మోడర్న్ టచ్ ఇవ్వడంలో దిట్ట. లేటెస్ట్ గా ఆమె తన ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో ఆమె అందం చూసి కుర్రకారు ఫిదా అవుతున్నారు. ఈ లేటెస్ట్ ఫొటోల్లో భాగ్యశ్రీ పింక్ కలర్ డిజైనర్ వేర్ లో మెరిసిపోతోంది. "ఒక అమ్మాయి పింక్ తో ప్రేమలో పడితే, ఆమె గుండె నవ్వుతుంది" అనే క్యాప్షన్ తో ఆమె ఈ ఫొటోలను షేర్ చేసింది. ఆ డ్రెస్ కు తగ్గట్టుగా సింపుల్ జ్యువెలరీ, చెవికి చిన్న కమ్మలు పెట్టుకుని చాలా క్లాసీగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె తల నిమురుకుంటూ నవ్వుతున్న స్టిల్ అయితే చాలా క్యూట్ గా ఉంది. మరో ఫొటోలో దుపట్టాతో ఆడుకుంటూ, వెనక్కి తిరిగి చూస్తున్న చూపులు ఎవరినైనా కట్టిపడేసేలా ఉన్నాయి. బ్యాక్ గ్రౌండ్ లో బ్లూ లైటింగ్, ఆమె వేసుకున్న పింక్ డ్రెస్ కాంబినేషన్ ఫొటోలకు కొత్త కళను తీసుకొచ్చింది. గ్లామర్ అంటే కేవలం ఎక్స్ పోజింగ్ కాదని, ఇలా నిండుగా ఉంటూనే కిల్లింగ్ లుక్స్ ఇవ్వొచ్చని ఆమె నిరూపిస్తోంది. ఆ నవ్వులోనే ఏదో మ్యాజిక్ ఉందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముంబై నుంచి వచ్చినా కూడా అచ్చమైన తెలుగు అమ్మాయిలా కనిపించడం భాగ్యశ్రీ స్పెషాలిటీ. ఈ పింక్ డ్రెస్ లో ఆమెను చూస్తుంటే ఏదో బాపు బొమ్మలా అనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ పిక్స్ కు లైకుల వర్షం కురుస్తోంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861